RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com
LGTV

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,248 | పేజీలు -12 | శనివారం - 03 - అక్టోంబర్ - 2026 | వెల రూ.2/-

## కీలక నిర్ణయాలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఢిల్లీలో స్మార్ట్ ట్రాఫిక్‌కు కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.
- ఢిల్లీలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చేందుకు కీలక నిర్ణయం తీసుకుంది.



ఢిల్లీ: కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఢిల్లీలో స్మార్ట్ ట్రాఫిక్‌కు కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఢిల్లీలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. రూ.1,789.52 కోట్ల అంచనా వ్యయంతో మిగతా 2లో

## సీఈసీని తక్షణమే తొలగించాలి

- సీఈసీపై ఒత్తిడి తెస్తున్నందుకు బాధ్యత వహిస్తూ ప్రధాని రాజీనామా చేయాలి
- ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి
- తొలగించిన ఓటర్ల పేర్లను మళ్లీ జాబితాలో చేర్చాలి
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తీర్మానం




ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) అంశంలో పారదర్శకతకు తూట్లు పొడిచి, ఓటర్ల ప్రాథమిక హక్కును హరించేలా వ్యవహరిస్తున్న ప్రధాన ఎన్నికల మిగతా 2లో

## ఏపీలో కమ్మ, క్రైస్తవ సామాజికవర్గాలదే అధికారం




- టీడీపీ, వైసీపీలకు ప్రత్యామ్నాయం అవసరమన్న విజయసాయి
- విశాఖ రాజధాని విషయంలో జగన్ యూటర్న్ తీసుకున్నారని విమర్శ
- అమరావతే ఏపీకి రాజధాని అని వ్యాఖ్య
- అమరావతిని కుల, మతాలకు అతీతంగా అభివృద్ధి చేయాలని సూచన
- లిక్కర్ కుంభకోణంతో తనకు సంబంధం లేదని స్పష్టీకరణ

ఆంధ్రప్రదేశ్‌లో అధికారం కేవలం కమ్మ, క్రైస్తవ సామాజిక వర్గాలకే పరిమితమైందని, ఈ రెండు కుటుంబ పార్టీలకు ప్రత్యామ్నాయం అవసరమని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. విశాఖ పట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టీడీపీ, వైసీపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర విభజన హామీలు నెరవేరకపోయినా మిగతా 2లో

### మంచిపేరొచ్చినా.. చెడ్డ పేరొచ్చినా

## ఉద్యోగుల వల్లే

- ఆసియా క్రీడల్లో స్వర్ణం.. చికిత, సాహిల్‌కు సీఎం రేవంత్ అభినందనలు
- పేదలకు సంక్షేమ పథకాలు అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
- బుధవారం జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి.. కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభించారు.
- ఆపై కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.
- ఉద్యోగులే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతినిధులని చెప్పుకొచ్చారు.
- ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేది అధికారులే అని చెప్పుకొచ్చారు.
- ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, మిగతా సమస్యలను కూడా పరిష్కరిస్తామని వెల్లడించారు.
- ప్రభుత్వానికి మంచిపేరు వచ్చినా.. చెడ్డపేరు వచ్చినా అది ప్రభుత్వ ఉద్యోగుల వల్లే అని సీఎం అన్నారు.

**సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా ఉద్యోగులు పనిచేయాలి**



పేదలకు సంక్షేమ పథకాలు అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి.. కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభించారు. ఆపై కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఉద్యోగులే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతినిధులని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేది అధికారులే అని చెప్పుకొచ్చారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, మిగతా సమస్యలను కూడా పరిష్కరిస్తామని వెల్లడించారు. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చినా.. చెడ్డపేరు వచ్చినా అది ప్రభుత్వ ఉద్యోగుల వల్లే అని సీఎం అన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం రూ.944 కోట్లతో పనులను ప్రారంభించుకున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. మిగతా 2లో

### రాహుల్ జేజమ్మ దిగివచ్చినా

## మోదీని ఓడించలేరు



- విద్యుత్ సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- 'ఏ సర్వేలో చూసినా ప్రధాని మోదీని ఢీకొట్టే వారే లేరు. ఇంకా పుట్టలేదు. రాహుల్‌గాంధీ కాదు కదా.. ఆయన జేజమ్మ దిగి వచ్చినా మోదీని ఓడించలేరు' అని ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.
- ప్రతిపక్షంగా విఫలమైన కాంగ్రెస్ అసహనంతో కేంద్ర ఎన్నికల సంఘంపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని విమర్శించారు.

'ఏ సర్వేలో చూసినా ప్రధాని మోదీని ఢీకొట్టే వారే లేరు. ఇంకా పుట్టలేదు. రాహుల్‌గాంధీ కాదు కదా.. ఆయన జేజమ్మ దిగి వచ్చినా మోదీని ఓడించలేరు' అని ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ప్రతిపక్షంగా విఫలమైన కాంగ్రెస్ అసహనంతో కేంద్ర ఎన్నికల సంఘంపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. మిగతా 2లో

### రైతు బజార్లలో కిలో ఉల్లి రూ.35..

## ఒక్కో కార్డుదారుడికి 2 కిలోల పంపిణీ

**బియ్యం, ఉల్లి, పప్పులు సబ్సిడీపై అందించేలా ఏర్పాట్లు..**

- ఏపీలోని రైతు బజార్లలో ఉల్లిపాయలను కిలో రూ.35లకు అందించే కార్యక్రమాన్ని బుధవారం తమ ప్రభుత్వం చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.
- కూటమి ప్రభుత్వంలో ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల ఉద్ఘాటించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిణామాలతో ధరలు పెరుగుతున్నాయని వివరించారు.

ఏపీలోని రైతు బజార్లలో ఉల్లిపాయలను కిలో రూ.35లకు అందించే కార్యక్రమాన్ని బుధవారం తమ ప్రభుత్వం చేపట్టిందని



ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఇవాళ విజయవాడలోని ఏఐసీసీ కాలనీ రైతు బజార్‌లో ఉల్లిపాయల పంపిణీని మిగతా 2లో

### స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా చాటిచెప్పిన పోరాటం 'సాగరహారం'



- సింగరేణి కార్మికుల హక్కులను కాలరాయొద్దు
- తెలంగాణ స్వరాష్ట్రం కోసం నగరంలోని హుస్సేన్‌సాగర్ తీరాన చేసిన చరిత్రాత్మక సాగహారానికి నేటితో 14 ఏళ్లు పూర్తైంది.
- స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా చాటిచెప్పిన పోరాట రూపం సాగరహారమని అన్నారు.

తెలంగాణ స్వరాష్ట్రం కోసం నగరంలోని హుస్సేన్‌సాగర్ తీరాన చేసిన చరిత్రాత్మక సాగహారానికి నేటితో 14 ఏళ్లు పూర్తైంది. ఈ సందర్భంగా

### అవసరమైన న్యాయ సహాయం

## పార్టీ నుంచి అందిస్తాం

**వైఎస్ జగన్‌ను కలిసిన లంకపల్లి రైతులు**

- వైయస్ జగన్‌ను కలిసిన లంకపల్లి రైతులు
- 600 ఎకరాల లంక భూముల వ్యవహారంపై ఫిర్యాదు
- తమకు న్యాయం జరిగేలా అండగా నిలవాలని విజ్ఞప్తి
- కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం, పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామానికి చెందిన రైతులు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు.



తాడేపల్లి : కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం, పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామానికి చెందిన రైతులు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. తమ గ్రామ పరిధిలోని సుమారు 600 ఎకరాల లంక భూములకు సంబంధించి తీవ్ర అవకతవకలు చోటు చేసుకున్నాయని మిగతా 2లో

## అప్పుడు అన్ని వేళ్లు బాబు వైపు చూపించలేదా?



- చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్‌సీపీ నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు.
- మంగళవారం రాచమల్లు ప్రొద్దుటూరులో మీడియాతో మాట లాడారు.
- "దస్తగిరి మాటలు ఎల్లో మీడియాలో బ్యానర్ ఐటమ్‌లు. మల్లెల బాబ్జీని చంపించింది ఎవరు? పింగళి దశరథరామ్‌ను చంపించింది ఎవరు? శవాల మీద రాజకీయాలు, వెన్నుపోటు రాజకీయాలు, కుట్ర రాజకీయాలు చేసేది బాబే.

ప్రొద్దుటూరు: చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్‌సీపీ నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

### ఉద్యోగులకు నిరంతర

## నైపుణ్య శిక్షణ ఇవ్వాలి

- పేదల సంతోషమే నిజమైన అభివృద్ధి.. 60 వేల మందికి పట్టాలు ఇచ్చాం: సీఎం చంద్రబాబు
- ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు
- వర్చువల్ కోర్సులతో స్కిల్స్ పెంచుకోవాలని సూచన
- తాగునీటి సమస్యపై నిర్లక్ష్యం వద్దని ఆదేశాలు
- ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలని సూచన
- 'నేడు ఇంతమంది ముఖాల్లో నవ్వులు చూస్తున్నా. నా జీవితంలో ఈరోజును తప్పకుండా గుర్తు పెట్టుకుంటా' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.
- పేదల పట్టాల పండుగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని తెలిపారు.
- 130 చ.గ లు యావరేజ్‌ను ఇచ్చామని, సరాసరి కోటి నుంచి రెండు కోట్ల ఆస్తిని అప్పగించామని సీఎం తెలిపారు.

**ఉద్యోగులకు ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ**




'నేడు ఇంతమంది ముఖాల్లో నవ్వులు చూస్తున్నా. నా జీవితంలో ఈరోజును తప్పకుండా గుర్తు పెట్టుకుంటా' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పేదల పట్టాల పండుగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట మిగతా 2లో

## సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే



- 70 ఏళ్లుగా కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చుపెట్టిందే కాంగ్రెస్ అంటూ టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు.
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
- సీఎం రేవంత్.. కొత్తగా దేవుళ్లలో పేద, ధనిక నిర్వచనం తీసుకొచ్చారని విమర్శించారు.

70 ఏళ్లుగా కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చుపెట్టిందే కాంగ్రెస్ అంటూ టీటీడీ బోర్డు మెంబర్ మిగతా 2లో

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



# కీలక నిర్ణయాలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలుకు ఆమోదం తెలిపింది. ఢిల్లీలోని 42 ప్రధాన ట్రాఫిక్ కారిడార్లను మూడు దశల్లో 24 నెలల్లో ఈ వ్యవస్థ పరిధిలోకి తీసుకురానున్నారు. ఏఐ ఆధారిత అడాప్టివ్ ట్రాఫిక్ సిగ్నల్స్, రియల్‌టైమ్ ట్రాఫిక్ సమాచారం, ఆటోమేటెడ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అందుబాటులోకి తెస్తారు. అంబులెన్సులు, అత్యవసర వాహనాలకు గ్రీన్ కారిడార్ సౌకర్యం కల్పించనున్నారు. ట్రాఫిక్ జామ్‌లు, ప్రమాదాలను రియల్‌టైమ్‌లో గుర్తించి వేగంగా స్పందించేలా వ్యవస్థను రూపొందించనున్నారు. రాంగ్ రూట్, స్పీడింగ్, రెడ్‌లైట్ జంపింగ్, హెల్మెట్, సీట్‌బెల్ట్ ఉల్లంఘనలను టెక్నాలజీతో గుర్తించనున్నారు.

కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు

రబీ సీజన్ కు పంటల మద్దతు ధర పెంపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం

2027-28 మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి ఆరు రబీ పంటల కనీస మద్దతు ధరలను (మీఎ్సా) పెంచుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది

కుసుమకు అత్యధికంగా క్వింటాల్‌కు రూ.675, ఆవాలు-రాప్‌సీడ్‌కు రూ.413 చొప్పున పెంచింది

మసూర్ పప్పుకు రూ.390, బార్లీకి రూ.136, శనగకు రూ.83, గోధుమకు రూ.25 పెంపు లభించింది

పెరిగిన ధరలతో గోధుమ మీఎ్సా రూ.2,610, శనగ రూ.5,958, మసూర్ రూ.7,390, ఆవాలు రూ.6,613, కుసుమ రూ.7,215, బార్లీ రూ.2,286కు చేరింది

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యమని కేంద్రం వెల్లడి

గ్రీన్ ఎనర్జీ కారిడార్-3కు కేంద్ర కేబినెట్ ఆమోదం

రూ.1,86,405 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ పథకం ద్వారా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 135 గిగావాట్ల వరకు పునరుత్పాదక విద్యుత్‌ను గ్రిడ్‌లోకి అనుసంధానం

50 గిగావాట్ అవర్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ఏర్పాటు

2032-33 ఆర్థిక సంవత్సరం నాటికి పథకాన్ని పూర్తి చేయాలని లక్ష్యం

కేంద్ర ఆర్థిక సాయం రూ.54,082 కోట్లు

విద్యుత్ ప్రసార ఖర్చులను తగ్గించడంతో పాటు పునరుత్పాదక ఇంధన వినియోగం పెంచేందుకు ఈ పథకం దోహదం

# సీఈసీని తక్షణమే తొలగించాలి

కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే ఆ పదవి నుంచి తొలగించాలని, సీఈసీపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చ?చనందుకు, ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షాలు సైతం రాజీనామా చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) తీర్మానించింది. పలు రాష్ట్రాల్లో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలని, ఓటర్ల జాబితాల నుంచి తొలగించిన 13.30 కోట్ల ఓటర్ల పేర్లను మళ్లీ చేర్చాలని డిమాండ్ చేసింది. తమ అర్హతను తామే నిరూపించుకోవాల్సిన భారాన్ని పౌరులపై మోపుతూ, పారదర్శకమైన రక్షణలు లేకుండా హడావిడిగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను సీడబ్ల్యూసీ తీవ్రంగా ఆక్షేపించింది. ఎన్నికల సంఘం పనితీరుతోపాటు ఎస్ఐఆర్ వివాదంపై చర్చించడానికి సీడబ్ల్యూసీ మంగళవారం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో సమావేశమైంది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, జైరాం రమేశ్, పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌చార్జిలు, ముఖ్యమంత్రులతోపాటు పలువురు కీలక నాయకులు హాజరయ్యారు.దేశంలో ఎన్నికల ప్రక్రియను ఓ క్రమపద్ధతిలో ధ్వంసం చేస్తున్నారని సీడబ్ల్యూసీ ఆగ్రహం వ్యక్తంచేసింది. బీజేపీ పాలనలో జరుగుతున్న ఓట్ల చోరీపై కాంగ్రెస్ పార్టీ తమ పోరాటాన్ని ప్రజల వద్దకు, అందుబాటులో ఉన్న ప్రతి వేదికకూ తీసుకెళ్లినట్లు గుర్తు చేసింది. బిహార్‌లో ఓటరు అధికార్ యాత్ర, కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాలో ఓటర్ల జాబితాల్లో అవకతవకలను బహిర్గతం చేస్తూ రాహుల్ గాంధీ నిర్వహించిన మీడియా సమావేశాల గురించి ప్రస్తావించింది. .

## ఏపీలో కమ్మ, క్రైస్తవ సామాజికవర్గాలదే అధికారం

ఈ రెండు పార్టీలు కేంద్రాన్ని ప్రశ్నించవని, కేవలం పదవుల కోసమే పనిచేస్తాయని ఆరోపించారు.చంద్రబాబు తన కుమారుడిని ముఖ్యమంత్రిని చేయడానికి, జగన్ తన కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి తీసుకురావడానికే ప్రాధాన్యత ఇస్తారని సాయిరెడ్డి విమర్శించారు. గత 12 ఏళ్లలో రాష్ట్రానికి రూ.12 లక్షల కోట్ల అప్పు తప్ప ఒక్క కొత్త ప్రాజెక్టు గానీ, యువతకు ఉద్యోగాలు గానీ రాలేదని అన్నారు. ఒక పార్టీకి కుల పిచ్చి, మరో పార్టీకి మత పిచ్చి పట్టుకుందని దుయ్యబట్టారు. తాను పెట్టబోయే కొత్త పార్టీ అధికారంలోకి వచ్చినా తాను సీఎం కాబోనని, అన్ని కులాలకు సమాన అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.రాజధాని మార్పు అవివేకమని, అమరావతిని అన్ని కులాలు, మతాల రాజధానిగా అభివృద్ధి చేయాలని తాను కోరుకుంటున్నానని స్పష్టం చేశారు. విశాఖను రాజధాని చేస్తామని చెప్పి మాట తప్పిన వైసీపీ... ఉత్తరాంధ్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 'మావిగన్' అంటూ జగన్ ఇప్పుడు యూటర్న్ తీసుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు.లిక్కర్ స్కామ్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని, రాజ్ కెశిరెడ్డి వల్లే ఆ వ్యవహారం జరిగిందని విజయసాయి రెడ్డి తెలిపారు. సజ్జల రామకృష్ణారెడ్డి తనను జగన్ వద్ద విలన్‌గా చిత్రీకరించి పార్టీకి నష్టం చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ అధికారంలోకి వచ్చాక కుట్రలతో తనను పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే కొత్త పార్టీ పేరును ప్రకటించి, ఆ తర్వాత పాదయాత్ర చేపడతానని ఆయన వెల్లడించారు. నా రాజకీయ జీవితంతో ఎంతో ముడిపడిఉన్న ఉత్తరాంధ్ర ప్రజలను మీడియా మిత్రుల ద్వారా కలుసుకోవడం చాలా సంతోషం. ఉత్తరాంధ్ర అంటే నాకు ఒక ఎమోషన్. ఇక్కడ నేను నివాసం కూడా ఏర్పాటు చేసుకున్నాను. ఉత్తరాంధ్ర అన్నది.. నా హృదయంలో, నా జీవితంతో ముడిపడి ఉంది. ఈరోజు వైసీపీ, టీడీపీలు కాకుండా, మూడో ప్రత్యామ్నాయం ఎందుకు అవసరం అన్న దానిపై నేను గతంలో రెండు ప్రెస్ మీట్స్ లో మాట్లాడాను.

## రాహుల్ జేజమ్మ దిగివచ్చినా మోదీని ఓడించలేరు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేసేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు అసహ్యించుకుంటున్నప్పటికీ.. ఆయనలో మార్పు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మంగళవారం ఈటల మీడియాతో మాట్లాడారు. సర్‌పై ఉద్యమంతో దేశంలో కాంగ్రెస్ పార్టీ ఖతం కానుందని అన్నారు. ప్రధాని మోదీ కల అయిన 'కాంగ్రెస్ ముక్త భారత్'ను రాహుల్‌గాంధీ నిజం చేయబోతున్నారని ఎంపీ అర్వింద్ అన్నారు. గెలవడం చేతకాక.. రాజ్యాంగ వ్యవస్థలపై రాహుల్ దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం ఈసీపై ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని అన్నారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా శాఖల పిలుపు మేరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సుగ్గాంపల్లి 132కే వీ స్ సబ్‌స్టేషన్ ముందు బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## అప్పుడు అన్ని వేళ్లు బాబు వైపు చూపించలేదా?

రాచమల్లు ప్రొద్దుటూరులో మీడియాతో మాట లాడారు. వంగవీటి మోహన్ రంగాను చంపింది ఎవరు? అన్ని వేళ్లు బాబు వైపు చూపించలేదా? అని అన్నారు."దస్తగిరి మాటలు ఎల్లో మీడియాలో బ్యానర్ ఐటమ్‌లు. మల్లెల బాబ్జిని చంపించింది ఎవరు? పింగళి దశరథరామ్‌ను చంపించింది ఎవరు? శవాల మీద రాజకీయాలు, వెన్నుపోటు రాజకీయాలు, కుట్ర రాజకీయాలు చేసేది బాబే. పచ్చి అబద్ధాలు ప్రచారం చేసి రాజకీయ పబ్బం గడుపుకోవడంలో చంద్రబాబు దిట్ట. దస్తగిరి, సునీల్ యాదవ్‌తో చౌకబారు మాటలు మాట్లాడిస్తున్నది సునీత కాదా? వివేక హత్య అంతి లాభం చంద్రబాబు, టీడీపీకే వివేక హత్య విషయంలో చంద్రబాబుకు ఎంత లాభపడాలో సునీత అంత లాభపడుతున్నారు" అని తెలిపారు. దస్తగిరి, సునీల్ యాదవ్ మీద సునీతకు ఎందుకు ఇంత ప్రేమ అని ప్రశ్నించారు. తండ్రిని హత్య చేసిన వారికి శిక్షపడాలన్న కోరిక సునీత ఉందా? అని అన్నారు.సంపద సృష్టిస్తానని చెప్పి ఇప్పుడు ప్రజలకు చంద్రబాబు అప్పులు పంచుతున్నాడని రాచమల్లు అన్నారు. "డీఎస్సీలో ఉద్యోగాలను అమ్ముకుంటున్నాడు. సూపర్ సిక్స్ సంక్షేమాన్ని ఇళ్లకే పంపుతానని సూపర్‌గా మోసం చేస్తున్నాడు. ఉద్యోగులకు అరచేతిలో వైకుంఠం చూపించి..ఇప్పుడు వాళ్లందర్నీ రోడ్డుకీడ్చాడు. రైతులకు తేనెపూసిన మాటలు చెప్పాడు...ఇప్పుడు రైతులు కరువు కోరల్లో చిక్కి శల్యమవుతున్నాడు.వీటన్నిటినీ డైవర్ట్ చేయడానికి ఏదో ఒక అబద్ధాన్ని తెరమీదకు తెస్తాడ. వాటిలో టీవీ సీరియల్స్‌లా అంతులేని కథలా వివేకా హత్య, లిక్కర్ కేసులు ఆయన తెరమీదకు తెస్తాడు. ఈ రెండు కేసులకు చంద్రబాబు రాజకీయ జీవితం సమాప్తం అయ్యే వరకూ ముగింపు ఉండదు.

# సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే

భానుప్రకాశ్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్.. కొత్తగా దేవుళ్లలో పేద, ధనిక నిర్వచనం తీసుకొచ్చారని విమర్శించారు. ధనం మీద ధ్యాస ఉండే వారికి అదే కనిపిస్తుందన్నారు. ధనం కోసం పనిచేసేది కాంగ్రెస్ పార్టీ అని.. ధర్మం, దేశం కోసం పరితపించేది బీజేపీ అని వ్యాఖ్యానించారు.ప్రధాని నరేంద్ర మోదీ ఏ రోజైనా 'హర హర మహాదేవ' అని అన్నాడా అని రేవంత్ అంటున్నారని.. ప్రధాని గెలిచింది సాక్షాత్తు ఈశ్వరుడు ఉన్న ప్రాంతం కాశీ నుంచేనని భానుప్రకాశ్ చెప్పుకొచ్చారు. 'ముఖ్యమంత్రికి మతిభ్రమించిందా' అని ప్రశ్నించారు. సీఎం కుర్చీని కాపాడుకోవడం కోసం సోనియా, రాహుల్ గాంధీ కళ్లలో ఆనందం కోసం రేవంత్ ఇలా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఉద్దేశపూర్వకంగా హిందూ దేవుళ్లపై విద్వేష ప్రసంగాలు చేస్తున్న సీఎం.. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు భానుప్రకాశ్.'భగవంతుడు ఉండేదే లోక కళ్యాణం కోసం' అని చెప్పిన భానుప్రకాశ్.. కేరళం, ఢిల్లీలో రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడారని మండిపడ్డారు. నోటికి వచ్చినట్టు మాట్లాడడం మంచిది కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మాటలు మాట్లాడితే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించిన ఆయన.. విద్వేషాలు సృష్టించడం మానుకోవాలని హితవు పలికారు. ఎర్రకోటపై త్రివర్ణ పతాకన్ని ఎగురవేసేది ప్రధాని మోదీ, బీజేపీనే అని స్పష్టం చేశారు. బయటి దేశాలవారు కూడా ప్రధాని మోదీని ఎంతగానో ప్రశంసిస్తున్నారని భానుప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆసియా క్రీడల్లో ఈషా సింగ్‌కు వెండి పతకం.. సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

ఆసియా క్రీడాల్లో ఈరోజు(సోమవారం) జరిగిన ఫైనల్ పోరులో టై బ్రేకర్‌లో చైనా షూటర్ జియావో చేతిలో ఈషా సింగ్ ఓడిపోయింది. స్వర్ణం కోసం చివరి వరకు పోరాడిన ఈషా.. టై బ్రేకర్‌లో మాత్రం 2-3 తేడాతో పరాజయం పాలై.. రజత పతకాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్లో మొత్తం ఆరు షూటాఫ్‌లను ఈషా సింగ్ ఎదుర్కొంది. ఇందులో నాలుగు సిల్వర్, బ్రాంజ్ కోసం జరిగిన పోరు కాగా.. మరో రెండు షూటాఫ్‌లు స్వర్ణం కోసం జరిగాయి. అయితే ఒక్క షాట్ తేడాతో స్వర్ణాన్ని చేజార్చుకున్న ఈషా సింగ్.. వెండి పతకంతో సరిపెట్టుకుంది.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణపై ప్రముఖ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయి, సీఎం రేవంత్‌రెడ్డి మధ్యన ఎక్స్‌లో ట్వీట్-రీట్వీట్‌లు సాగాయి. శనివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మన్మోహన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఆ విషయాన్ని రాజ్‌దీప్ సర్దేశాయి ఎక్స్‌లో పేర్కొంటూ.. మన్మోహన్ జయంతి సందర్భంగా ఆయన్ను గుర్తించడం సంతోషమేనని, అయినప్పటికీ ఆయన పేరుతో యూనివర్సిటీ లేదా కళాశాల ప్రారంభిస్తే బాగుండేదని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ.. సీఎం రేవంత్ ఎక్స్ ఖాతాకు ట్యాగ్ చేశారు.దీనిపై సీఎం స్పందిస్తూ.. తాము ఇప్పటికే రాష్ట్రంలో 2025 డిసెంబరు 2న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో ప్రారంభించామని తెలిపారు. ఎర్త్ సైన్స్, మైనింగ్, పర్యావరణ రంగంలో విద్యార్థులకు యూజీ, పీజీ కోర్సులు అందించే దేశంలోనే తొలి యూనివర్సిటీ ఇదేనని పేర్కొన్నారు. మీరు ఈ సారి తెలంగాణకు వచ్చినప్పుడు ఈ యూనివర్సిటీని సందర్శించాలని ఆహ్వానిస్తూ.. రాజ్‌దీప్ ట్వీట్‌కు సీఎం రేవంత్ రీ ట్వీట్ చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఇవాళ ఉదయం ఆయన పయనమయ్యారు. ఇవాళ, రేపు రెండు రోజుల పాటు సాగనున్న ఈ పర్యటనలో ఆయన రాజకీయ, పరిపాలనా సంబంధిత కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో ఇవాళ సాయంత్రం 5:30 గంటలకు అసోంకు చెందిన ఓ టీవీ, పత్రికా సంస్థ నిర్వహించే కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొననున్నారు. అనంతరం రేపు ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణయాధికార కమిటీ జఔజ సమావేశంలో పాల్గొననున్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ పని తీరు, ా×= పై వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సీడబ్ల్యూ సీ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. ఈసీ పని తీరుపై వెల్లువెత్తుతున్న అభ్యంతరాలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సీఈసీ విషయంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంతో పాటు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాబోయే ఎన్నికలు తదితర అంశాలపై ఈ సమావేశంలో పార్టీ చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై ఉత్కంఠ:

ఈ పర్యటనలో భాగంగా ఏఐసీసీ పెద్దలతోనూ రేవంత్ రెడ్డి భేటీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ భేటీలో టీ కాంగ్రెస్?లో తాజా పరిణామాలు, ప్రభుత్వ పనితీరు, అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అయితే నామినేటెడ్ పదవుల భర్తీ, మంత్రి వర్గ విస్తరణ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు విషయంలో పార్టీ పెద్దలతో చర్చించే చాన్స్ ఉందని తెలుస్తోంది. సీఎం హస్తిన పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోని ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది.

పలువురు మంత్రులతో భేటీ!:

కేవలం రాజకీయ వ్యవహారాలకే పరిమితం కాకుండా రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కూడా సీఎం ఈ టూర్?లో దృష్టి సారించనున్నారు. పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయి పెండింగ్ నిధులు, విభజన హామీలు, ఆయా ప్రాజెక్టులకు అనుమతులపై చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.తనకు ప్రకటించిన ఆర్యదాన్ ముహమ్మద్--2026 ఉత్తమ ప్రజా సేవకుడు పురస్కారాని స్వీకరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కేరళం వెళ్లారు. నీలంబూర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రేవంత్‌రెడ్డి ఈ పురస్కారాని స్వీకరించారు. రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున కార్యక్రమాలతోపాటు రేవంత్‌రెడ్డి నాయకత్వం, ప్రజాస్వామ్య విలువలపై ఆయన నిబద్ధతకు గుర్తింపుగా ఈ పురస్కారాని ప్రదానం చేశారు. అవార్డు కింద రూ. లక్ష నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందించారు. ఈ పురస్కారం అందుకున అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్యదాన్ ముహమ్మద్ సేవలను స్మరించుకునారు. ఐదు దశాబ్దాలకుపైగా కాంగ్రెస్ కోసం పనిచేసిన ఆర్యదాన్ ముహమ్మద్ కేరళం రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకునారని చెప్పారు.

# ఉద్యోగులకు నిరంతర నైపుణ్య శిక్షణ ఇవ్వాలి

నిలబెట్టుకుందని తెలిపారు. మిత్రులు పవన్ కల్యాణ్, మోదీతో కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. నేడు అభివృద్ధి, సంక్షేమంలో జెట్ స్పీడుతో ముందుకు సాగుతున్నామన్నారు. విశాఖ, మంగళగిరి, నేడు విజయవాడలో ఇన్ని వేల మందికి పట్టాలు ఇవ్వడం జీవితంలో మరచిపోనని అన్నారు. అరవై వేల మందికి పట్టాలు ఇచ్చామన్నారు. రిజిస్ట్రేషన్ విలువ రూ.19 వేల కోట్లు కాగా.. మార్కెట్ విలువ రూ.52 వేల కోట్లని వెల్లడించారు.

అందుకే పేదలకు పట్టాభిషేకమని పేరు పెట్టాం..

130 చ.గ లు యావరేజ్‌ను ఇచ్చామని, సరాసరి కోటి నుంచి రెండు కోట్ల ఆస్తిని అప్పగించామని సీఎం తెలిపారు. అందుకే పేదలకు పట్టాభిషేకమని పేరు పెట్టినట్లు పేర్కొన్నారు. యాభై, అరవై ఏళ్ల కలను సాకారం చేశామన్నారు. నిన్నటి వరకు ఆస్తి ఉన్నప్పటికీ దానిని ఉపయోగించే పరిస్థితి లేదని.. ఇప్పుడు పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. పేదల సంతోషమే నిజమైన అభివృద్ధి అని చెప్పుకొచ్చారు. 'ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వారికి పట్టాలు ఇచ్చాం.. ఇందుకు కృషి చేసిన మీ ఎమ్మెల్యేలు, అధికారులకు మీరు కృతజ్ఞత చెప్పాలి. ఎన్నికలలో మేము సుపరిపాలన అందిస్తామని చెప్పాం. మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం' అని అన్నారు.

అమ్ముకోవద్దు.. కాపాడుకోండి

ఐదేళ్ల విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించామని ముఖ్యమంత్రి అన్నారు. కూడు, గూడు, గుడ్డ పేదలకు ఇవ్వాలని అన్న ఎన్టీఆర్ మొదలు పెట్టారని.. అదే విధానాన్ని తాము అమలు చేసి పేదల గుండెలో ఆనందాన్ని నింపామని చెప్పారు. అబ్జక్షన్ లేని భూములను పేదలకు ఇవ్వాలని నిర్ణయించి అమలు చేశామన్నారు. 'ఇది వారసత్వ హక్కు. మీరు అమ్ముకోవద్దు.. కాపాడుకోండి' అని సూచించారు. పేదలు శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకుని ఆనందంగా జీవించాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సేవలను సులభతరం చేశామని చెప్పారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఇటువంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

రాజముద్రతో మీ ఆస్తులు మీకిచ్చాం..

2019-24 మధ్య ప్రభుత్వమే భూవివాదాలను ప్రోత్సహించిందని చంద్రబాబు విమర్శించారు. ప్రజల ఆస్తులపై వారి ఫొటోలు పెట్టుకున్నారని వైసీపీపై మండిపడ్డారు. 'కూటమి ప్రభుత్వంలో నా ఫొటో లేదు, నా మిత్రుడు పవన్ కల్యాణ్ ఫొటో లేదు. కేవలం ప్రభుత్వం రాజముద్రతో మీ ఆస్తులు మీకు ఇచ్చాం' అని వెల్లడించారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ ద్వారా ఆస్తులు కొల్లగొట్టాలని చూశారని ఆరోపించారు. కీలుబొమ్మల్లాగా ప్రజలను ఆడించాలని చూస్తే ప్రజలు వారికి బుద్ధి చెప్పారన్నారు. తాము ఆ ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేశామని.. పేదల ఆస్తులకు భద్రత, భరోసా కల్పించామని చెప్పారు. రూపాయి కూడా లేకుండా ఉచిత రిజిస్ట్రేషన్ చేయించామని తెలిపారు.

వేగంగా అభివృద్ధి పనులు..

రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతం చేశామని సీఎం తెలిపారు. అన్ని రహదారుల నిర్మాణం చేశామని, ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని అన్నారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్రకు నీరు ఇచ్చామని.. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా చేస్తున్నామని చెప్పారు. వైసీపీ గొడ్డలి పార్టీ పట్టిసీమకు అడ్డుపడితే... తాము కట్టి చూపామన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్దకు 490 టీఎంసీల నీరు గోదావరి నుంచి మళ్లించామన్నారు. ఈ ఏడాది వర్షాలు లేవని.. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు సాగు, తాగు నీరు ఇచ్చామని తెలిపారు. 14 వందల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలోకి వెళుతున్నాయని, వంద టీఎంసీల నీరు తెస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని అన్నారు.

ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

'మీకు హామీ ఇస్తున్నా.. పోలవరం పూర్తి చేస్తాం... నీటిని కృష్ణా డెల్టా, రాయలసీమకు మళ్లిస్తాం. కొంతమంది స్వార్థపరులు వారు బాగుంటే చాలు అనుకుంటారు. మేము అందరూ బాగుండాలని, ఆనందంగా ఉండాలని కోరుకుంటాం. గోదావరి, కావేరి నదుల అనుసంధానం జరిగితే దక్షిణ రాష్ట్రాలకు నీటి కొరత ఉండదు. భవిష్యత్తులో 36 ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. కృష్ణా పుష్కరాల సమయానికి గోదావరి, కృష్ణా నీరు పుష్కలంగా మనకి వస్తాయి. అభివృద్ధి, సంక్షేమం ఈ ప్రభుత్వానికి రెండు కళ్లు. పేదలకు ఆదాయ మార్గాలు చూపి జీవన ప్రమాణాలు పెంచాలి. రేపు ఉదయం ఆరు గంటలకే గుడ్ మార్నింగ్ చెప్పి పెన్షన్ అందిస్తాం. ఉద్యోగులకు ఆలస్యం అయినా.. పెన్షన్‌దారులకు ఆలస్యం చేయకుండా అందిస్తున్నాం. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగింది. భవిష్యత్తులో ఏసీ బస్సులే కొంటాం.. పేదలు అందులోనే ప్రయాణం చేయాలి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిరంతరం కొనసాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఉద్యోగులకు అవసరమైన నైపుణ్యాలు పెంచేందుకు ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ ఇప్పించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖలు అందిస్తున్న సేవలపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్య శిక్షణ, అన్న క్యాంటీన్లు, పట్టణాల్లో తాగునీటి సరఫరా, సంక్షేమ హాస్టళ్లలో వసతులపై చర్చించారు.కెపాసిటీ బిల్డింగ్, నైపుణ్య శిక్షణలో దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని చంద్రబాబు చెప్పారు. ఐగాట్ కర్మయోగి ద్వారా ఉద్యోగులకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. రియల్‌టైమ్‌లో పనిచేసేలా ఉద్యోగులు నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు.

# రైతు బజార్లలో కిలో ఉల్లి రూ.35.. ఒక్కో కార్డుదారుడికి 2 కిలోల పంపిణీ

మంత్రి ప్రారంభించారు. ఒక్కో రేషన్ కార్డుదారుడికి రెండు కిలోల చొప్పున ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.కూటమి ప్రభుత్వంలో ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల ఉద్ఘాటించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిణామాలతో ధరలు పెరుగుతున్నాయని వివరించారు. ప్రజలపై భారం పడకుండా సబ్సిడీపై అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. ధరల స్థిరీకరణకు నిధిని ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని తెలిపారు. బియ్యం, ఉల్లి, పప్పులు సబ్సిడీపై అందించేలా ఏర్పాట్లు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ఉల్లి ధరల పెరుగుదల నేపథ్యంలో కిలో రూ.35 చొప్పున రైతుబజార్లలో బుధవారం నుంచి విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆధార్‌కార్డు లేదా రేషన్‌కార్డు ఆధారంగా ఒక్కో కుటుంబానికి, నెలకు రెండు కిలోల చొప్పున సరఫరా చేయనున్నారు. తొలి విడతగా విజయవాడలోని అన్ని రైతుబజార్లలో రాయితీ ధరకు ఉల్లిపాయల్ని విక్రయించనున్నారు. ఈ విషయాన్ని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం తెలిపారు. 'రాష్ట్రంలో ఉల్లి ధరల పెరుగుదలతో ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ధరల స్థిరీకరణ చర్యలు చేపట్టింది. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలపై అదనపు భారం పడకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు మార్కెట్‌ను సమీక్షిస్తోంది. ఉల్లిధరల విషయంలోనూ ప్రజలకు ఉపశమనం కల్పించే ఉద్దేశంతో రాయితీ ధరకు సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల డిమాండ్‌ను బట్టి రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైతుబజార్లలో రాయితీ ఉల్లిని అందుబాటులోకి తెస్తాం' అని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళగిరి ప్రజలు 92వేల మెజారిటీ ఇచ్చారని అన్నారు. బాధ్యత పెరిగిందని అహర్నిశలు తన ఆలోచన మంగళగిరి ప్రజల గురించేనని చెప్పారు. 2019 ఎన్నికల ప్రచారంలో ఇంటిపట్టాల సమస్య ఉందని తనకు నాయకులు చెప్పారని సమస్య తనకు అర్థమైందని అన్నారు. గడపగడప తిరిగినప్పుడు ప్రజలకు హామీ ఇచ్చానని చెప్పారు. సొంత ఇల్లు అనేది ఎమోషన్ అని కష్టపడి ఇల్లు కట్టుకుంటే ఎవరో వచ్చి ఇది మీ ఇల్లు కాదని బయపెడతారని అన్నారు. దానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే తాను వచ్చానన్నారు.మూడో విడత కింద సుమారు 400 పట్టాలు శాశ్వత హక్కు ఎన్డీఏ ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. ఆంధ్రరాష్ట్ర ప్రజలు చాలా అదృష్టవంతులని, మంగళగిరిలో పట్టాల సమస్య ఉందని సీఎం దృష్టికి తీసుకువెళ్లానని, రెవెన్యూ మంత్రితో మాట్లాడానని చెప్పారు. కేబినెట్ మీటింగ్ లో సీఎం ఒక్కటే మాట చెప్పారని, ఇది కేవలం మంగళగిరిలో ఉన్న సమస్య కాదని రాష్ట్రమంతటా శాశ్వత భూహక్కు కల్పించాని చెప్పారన్నారు. మంగళగిరిలో వేసిన పునాది రాష్ట్రవ్యాప్తంగా వెళుతోందన్నారు. ఇటీవలే విశాఖలో పట్టాలిచ్చారని, త్వరలో విజయవాడలో ప్రజా ప్రభుత్వం పట్టాలు ఇవ్వబోతుందని చెప్పారు.రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నారు. 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి మండలం కుంచనపల్లిలో 372 మంది లబ్ధిదారులకు ఆయన ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. శ్రీ శ్రీనివాస కన్వెన్షన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రభుత్వ భూముల్లో చాలాకాలంగా నివసిస్తున్న పేదలకు శాశ్వత హక్కు పత్రాలను అందజేశారు.

# అవసరమైన న్యాయ సహాయం పార్టీ నుంచి అందిస్తాం

వైఎస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు రైతులు. 1952 నుంచి ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతులమైన తమను పక్కనపెట్టి, స్థానిక టీడీపీ నాయకులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై టీడీపీ నాయకులు, వారి బినామీల పేర్లతో అనధికారికంగా పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ హక్కులను కాదని, రాజకీయ ప్రాబల్యంతో భూములను ఇతరుల పేర్లకు మార్చి వారి పేరుతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేశారని వైఎస్ జగన్‌కు ఫిర్యాదు చేశారు సదురు రైతులు.లంక భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. తమకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ అండగా నిలవాలని వైఎస్ జగన్‌ను కోరారు రైతులు.రైతుల సమస్యలను, వారి ఆవేదనను విన్న వైఎస్ జగన్.. వారికి అవసరమైన న్యాయం సహాయం పార్టీ తరఫున అందిస్తామని భరోసా ఇచ్చారు. బాధిత రైతులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌ను కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం, పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామానికి చెందిన రైతులు కలిశారుతమ గ్రామ పరిధిలోని సుమారు 600 ఎకరాల లంక భూములకు సంబంధించి తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నాయని రైతులు శ్రీ వైయస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు.1952 నుంచి ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతులమైన తమను పక్కనపెట్టి, స్థానిక టీడీపీ నాయకులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై టీడీపీ నాయకులు, వారి బినామీల పేర్లతో అనధికారికంగా పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేశారని రైతులు తమ ఆవేదన చెప్పారు.ఏళ్ల తరబడి భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ హక్కులను కాదని, రాజకీయ ప్రాబల్యంతో భూములను ఇతరుల పేర్లకు మార్చి వారి పేరుతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేశారని, ఈ తతంగం అంతా పమిడిముక్కల తహశీల్దార్ కె.నవీన్ కుమార్ నడిపించారన్న రైతులులంక భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, తమకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ అండగా నిలవాలని రైతులు శ్రీ వైయస్ జగన్‌ను కోరారు.రైతుల సమస్యలను, వారి ఆవేదనను సావధానంగా విన్న శ్రీ వైయస్ జగన్, ఈ వ్యవహారంలో వారికి అవసరమైన న్యాయ సహాయం పార్టీ తరఫున అందిస్తామని భరోసా ఇచ్చారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని తెలిపారు.పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ ఆధ్వర్యంలో శ్రీ వైయస్ జగన్‌ను కలిసిన వారిలో రైతులు యలమంచిలి గణేష్, ముళ్ళపూడి సోమయ్య, కనుమూరి వెంకటేశ్వరరావు, చొప్పరపు నాగేశ్వరరావు, కొడాలి రాంబాబు తదితరులు ఉన్నారు.ఉద్యోగులు రోడ్డెక్కితే.. అప్పుడు అందులో రెండు డీఏలు ఇస్తానని ప్రకటించి, అరియర్స్ చెల్లింపునకు కూడా వాయిదాలు పెట్టారు. ధర్నా జరగనీయకుండా పెద్ద సంఖ్యలో ఉద్యోగులను అడ్డగోలుగా సస్పెండ్ చేయడం దారుణం కాదా? చంద్రబాబూ.. ఇది ప్రజాస్వామ్యమేనా? రోజురోజుకూ మీ నిరంకుశత్వం పెరిగిపోతోంది? ఉద్యోగులకు వెన్నుపోటు పొడవడమే మీ లక్ష్యం. . ఇవాళ ఏ ఉద్యోగి అయినా రోడ్డెక్కుతున్నారంటే కారణం మేనిఫెస్టోలో మీరు హామీలు ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఉద్యోగులందరికీ వెన్నుపోటు పొడవటమే అన్నారు. మీరు అధికారంలోకి వస్తానే ఐఆర్ అన్నారు.

# స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా చాటిచెప్పిన పోరాటం 'సాగరహారం'

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా చాటిచెప్పిన పోరాట రూపం సాగరహారమని అన్నారు. ఆంక్షలను, నిర్బంధాలను, ముళ్లకంచెలను, లాఠీఛార్జీలను, రబ్బర్ బుల్లెట్లను లెక్క చేయకుండా.. ఉమ్మడి పాలకుల కుట్రలను తిప్పికొట్టారని తెలిపారు. ఉద్యమకారులు, తెలంగాణవాదులు ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన చారిత్రక ఘట్టం సెప్టెంబర్ 30, 2012 నాటి సాగరహారమని వెల్లడించారు. సబ్బండ వర్గాలు హుస్సేన్‌సాగర్ తీరాన చేసిన చరిత్రాత్మక సాగరహారానికి 14 ఏళ్లు నిండిన సందర్భంగా తెలంగాణ ప్రజలకు ఉద్యమాభివందనాలు తెలియజేస్తూ ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 2012, సెప్టెంబర్ 30న నిర్వహించిన సాగరహారంతో భాగ్యనగరం రణరంగంగా మారింది. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో మిలియన్ మార్చ్ తర్వాత అంత గొప్పగా జరిగిన నిరసన కార్యక్రమం సాగరహారం. పోలీసుల లాఠీఛార్జ్, బాష్పవాయు ప్రయోగాలను లెక్కచేయకుండా, బారికేడ్లను తొలగించి లక్షలాది మంది తెలంగాణవాదులు సాగరహారానికి తరలివచ్చారు. ఎలాంటి హింసామార్గాన్ని చేపట్టకుండా తెలంగాణవాదులు సాగరహారాన్ని విజయవంతం చేశారు. ఆ తరువాత 2013 జూలై 30న తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిందిసింగరేణి సంస్థను బలో పేతం చేయాల్సిన ప్రభుత్వం, దానిని ఆర్థికంగా నిర్వీర్యం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశా రు. 2023--24లో సింగరేణి రూ.4,701 కోట్ల నికర లాభం ఆర్జించగా, 33 శాతం వాటా ప్రకారం రూ.1,551 కోట్లు రావాల్సి ఉన్నా రూ.796 కోట్లు మాత్రమే చెల్లించారన్నారు. 2024--25లో రూ.6,394 కోట్ల లాభాలు వచ్చినా, రూ.819 కోట్లు మాత్రమే బోనస్‌గా చెల్లించారని తెలిపారు. 2023 నుంచి 2025 వరకు కార్మికుల బోనస్‌కు సంబంధించిన బకాయిలు రూ.2,342 కోట్లుగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొ న్నారు. వాస్తవ నికర లాభాల ఆధారంగా ఈ ఏడాది సింగరేణి కార్మికులకు 36 శాతానికి పైగా లాభాల వా టా చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పెర్క్‌పై ఆదాయపు పన్ను సమస్యను పరిష్కరించి కార్మికులకు బకాయిలు తిరిగి చెల్లించాలని కోరారు. 2,500 మందికిపైగా కార్మికులకు మూడు నెలల్లోగా మెడికల్ బోర్డు ద్వారా పరీక్షలు నిర్వ హించి అన్‌ఫిట్ అయిన వారి కుటుంబ సభ్యులకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని కోరారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


# మానవతా సేవలో... కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమలరావు

### సర్పంచ్ ఉమా నరేష్ విన్నపంతో నిరుపేద కుటుంబానికి కింటా బియ్యం వితరణ



**కారేపల్లి , అక్టోబర్ 2 (లోకల్ గైడ్ న్యూస్):** మాదారం గ్రామపంచాయతీ పరిధిలోని నిరుపేద కుటుంబానికి చెందిన మూడు లక్ష్మ అకాల మరణంతో విషాదంలో ఉన్న కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమలరావు అండగా నిలిచారు. కుటుంబ పరిస్థితిని సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన గుడిపూడి తిరుమలరావు, ఆదివారం నిర్వహించనున్న దశదిన కార్యక్రమాల కోసం కింటా బియ్యాన్ని అందించారు. ఆపద సమయంలో స్పందించి నిరుపేద కుటుంబానికి చేయూతనందించిన గుడిపూడి తిరుమలరావుకు సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమం పట్ల స్పందిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న గుడిపూడి తిరుమలరావు మరింత మందికి అండగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాదారం సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్, కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమలరావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ధరావత్ వినోద్, జిల్లా కార్యదర్శి కిలారి అప్పారావు, మాదారం నాలుగో వార్డు ఇన్‌చార్జి కసాని లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు అజ్మీరా రజిని, అజ్మీరా బాలాజీ, అజ్మీరా శారద, వంకుడోత్ భారతి, అజ్మీరా మోతీలాల్, పోతనబోయిన రవి, బట్టు నరసయ్య, రమేష్, అజ్మీరా సునీత, మూడు మురళి, బానోతు భాస్కర్, జయ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మాదారం పంచాయతీలో గాంధీ జయంతి సందడి

### గాంధీ ఆశయాలపై సర్పంచ్ ఉమా నరేష్ ప్రసంగం..

### గ్రామసభ నిర్వహణపై ప్రజలకు అవగాహన





**కారేపల్లి, అక్టోబర్ 2 (లోకల్ గైడ్ న్యూస్):** సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింస సిద్ధాంతాలను ప్రజాజీవితానికి మార్గదర్శకంగా నిలిపారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో సహాయ నిరాకరణ, విదేశీ వస్త్ర బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాల ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను నేటి తరం ఆచరించాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామసభలకు ప్రజలు హాజరై తమ సమస్యలు, అవసరాలు, అభివృద్ధి ప్రతిపాదనలను తెలియజేయాలని సర్పంచ్ కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని అన్నారు. సింగరేణి మండల ప్రజలకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్, ఉపసర్పంచ్ బానోత్ లాలుమంగా, గ్రామ పెద్దలు కాసాని గుర్రం నరసింహ, కుర్ర శ్రీనివాసరావు, బట్టు నరసయ్య, తుమ్మాజు అజ్మీర రజిని, శారద, బాలాజీ, వి.భారతి, రామ్మూర్తి, బానోత్ నాగేష్, సౌందర్య, బానోత్ కోటేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ఘనంగా మనీషా లక్ష్మి జన్మదిన వేడుకలు

### బీఆర్ఎస్ శ్రేణుల సందడి.. ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్



**కారేపల్లి, అక్టోబర్ 2 (లోకల్ గైడ్ న్యూస్ ) :** బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు మనీషా లక్ష్మి జన్మదిన వేడుకలు కారేపల్లిలో ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డొంకెన రవీందర్ నాయకత్వంలో నిర్వహించిన ఈ వేడుకలకు మాజీ జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మనీషా లక్ష్మికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మనీషా లక్ష్మి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మనీషా లక్ష్మి ప్రజలతో మమేకమై పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అజ్మీర రవి, తాత వెంకన్న, మాజీ దిశా కమిటీ సభ్యుడు లకావత్ లక్ష్మణ్, సోమందల నాగరాజు, జరపల అచ్చు, బానోత్ మోహన్, తెలగర్ల రామారావు, జడల కళ్యాణ్, జుంకీలాల్, పాలిక వీరస్వామి, బర్మావత్ కోటి, మూతి కోటేశ్వరరావు, పిల్లలమర్రి వెంకటేష్, భగవాన్ లాల్, హరీష్, మునేందర్, రాజు, ఉపేందర్, వినోద్, మధు, శ్రీకాంత్, ప్రసాద్, రమేష్, సత్యనారాయణ, పూర్ణ, ఎస్. రవీందర్ రెడ్డి, శివరాత్రి బాబు, పొడుగు హరీష్, రాజేష్, గంగారబోయిన మురళి, తొగర రమేష్, పొక్కిలి యుగేందర్, పోతు రాములు, వినీత్, ఉపేందర్, మదన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీస్... మీ పోలీస్...

### ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు

### -- జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 2 :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన చూపిన సత్యం, అహింస, శాంతి, సహనం, ధర్మం వంటి విలువలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. అహింసా మార్గాన్ని అనుసరిస్తూ గాంధీజీ దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించి ప్రజల్లో ఐక్యత, దేశభక్తి స్ఫూర్తిని నింపారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం, ఐక్యత పెంపొందించేందుకు కృషి చేయాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా యువత గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సేవ చేయడం, వారి భద్రతకు భరోసా కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ విధులను అంకితభావంతో నిర్వహించాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రామ్ నిరంజన్, రామకృష్ణ, ఆర్ఎస్ఐలు, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఏఈఆర్ఓస్, ఈ ఆర్ ఓ లకు గౌరవ పారితోషికం మంజూరు చేయాలి -- ట్రెసా విజ్ఞప్తి



**రంగారెడ్డి జిల్లా బ్యూరో , ( లోకల్ గైడ్ ):** ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఏఈఆర్ఓస్, ఈ ఆర్ వో లకు గౌరవ పారితోషికం మంజూరు చేయాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ( ట్రెసా ) తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి (ఐ ఏ ఎస్ ) ను కోరారు. ఈ మేరకు తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు కె. గౌతమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎల్ రమన్ రెడ్డి తదితరులు కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాతపూర్వకంగా లేఖను అందించిన్నట్లు అధ్యక్షులు కే గౌతం కుమార్, ప్రధాన కార్యదర్శి ఎల్. రామన్ రెడ్డిలు తెలిపారు. గత 5 నెలలుగా ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో నిరంతరం శ్రమిస్తూ, ఇంటింటి తనిఖీలు, ఓటర్ల వివరాల పరిశీలన, రేషనలైజేషన్, డ్రాఫ్ట్ ప్రచురణ, క్లెయిమ్స్, ఆబ్జెక్షన్స్ తదితర ఎన్నికల ప్రక్రియలను ఏఈఆర్ఓస్ , ఈఆర్ఓలు, తహసీల్దార్లు, ఆర్ డి ఓ లు ఎంతో కష్టపడి విధులు నిర్వహిస్తున్నారని ట్రెసా ప్రతినిధులు వివరించారు. ఎన్నికల కార్యక్రమాన్ని నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయడానికి పగలు, రాత్రి అనే తేడా లేకుండా కష్టపడి పనిచేస్తున్న ఓటర్ల నమోదు అధికారి (ఈ ఆర్ ఓ ), సహాయ ఓటర్ల నమోదు అధికారి (ఏ ఈ ఆర్ ఓ )లకు అలాగే రెవెన్యూ సిబ్బందికి గౌరవ పారితోషికం/ప్రోత్సాహక పారితోషికం అందించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కోరారు. ఈ విజ్ఞప్తిపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి, సానుకూలంగా స్పందిస్తూగౌరవ పారితోషికం అందించేలా తప్పకుండా ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు ట్రెసా ప్రతినిధులు తెలిపారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లాకు చెందిన శ్రీ కె. శంకర్, ఆఫీస్ సబ్ ఆర్డినేటర్ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల విధులు నిర్వహిస్తూ 2023 ఏడాది అక్టోబర్ 20వ తేదీన మృతి చెందారని, ఆయన కుటుంబానికి 15.00 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు అయినప్పటికీ బడ్జెట్ ల్యాప్స్ కావడంతో ఇప్పటివరకు చెల్లింపు జరగలేదని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే మంజూరైన ?15.00 లక్షల ఎక్స్‌గ్రేషియా కోసం బడ్జెట్‌ను రీ-అలాట్ చేసి తక్షణమే విడుదల చేసేలా అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ విషయంపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు కె.గౌతమ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.రమణ్ రెడ్డి లతో పాటు ఉపాధ్యక్షులు కె.నిరంజన్, జయచంద్ర రెడ్డి, డిప్యూటీ కలెక్టర్,ట్రెసా నాయకులు జి.బాల్ రెడ్డి, నీలిమ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నేడు ఖమ్మం జిల్లా విద్యుత్ కార్యాలయంలో శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి సూపరింటెండెంట్ ఇంజనీర్, ఖమ్మం సర్కిల్ కార్యాలయంలో ఉన్న మహాత్మా గాంధీ గారి విగ్రహానికి పూల మాల అలంకృత చేశారు..



**ఖమ్మం, అక్టోబర్,2: లోకల్ గైడ్ :** ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ మహాత్మా గాంధీ గారు, బ్రిటిష్ వారిపై అహింస మార్గంలో పోరాడి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చారని పోగిడారు. గాంధీజీ గారు చూపించిన బాటలో అందరం పయనించి దేశాన్ని మహోన్నత స్థానంలోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, డివిజన్ ఇంజనీర్ కిరణ్ గారు, అకౌంట్స్ ఆఫీసర్ మురళి గారు, ఖాదర్ బాబా గారు, ప్రసాద్ గారు తదితర సిబ్బంది మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు శ్రీ హర్కార శ్రీరామారావు గారు, జయంత్ పటేల్ గారు, కమర్థపు గోపాలరావు గారు పిట్టల వెంకట నరసయ్య గారు, కమర్థపు కిరణ్ కుమార్ గారు కొల్లు రవీందర్ గారు తదితరులు పాల్గొన్నారు.

### గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .

### జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాలను ఆయుధాలుగా చేసుకొని ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. సత్యం, అహింస, సహనం, క్రమశిక్షణ, మానవత్వం వంటి గాంధీజీ ఆశయాలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని తెలిపారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు కేవలం స్వాతంత్ర్య పోరాటానికే పరిమితం కాకుండా, ప్రతి ఒక్కరి వ్యక్తిగత జీవితంలోనూ ఆచరించాల్సిన గొప్ప విలువలని అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ ప్రజల పట్ల గౌరవం, బాధ్యత, నిబద్ధతతో వ్యవహరిస్తూ, చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేయాలని తెలిపారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా శాంతియుత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,ఎస్బీ డిఎస్పీ మల్లారెడ్డి, ఏ. ఆర్ డిఎస్పీ శ్రీనివాస్,ఎస్.బి సీఐ నాగరాజు,డి.సి ఆర్.బి సీఐ శ్రీను నాయక్,ఆర్ఐ సంతోష్, శ్రీను తో పాటు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాశిరెడ్డి గూడలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

### మహాత్మా గాంధీకి నివాళులర్పించిన సర్పంచ్ రామాలింగం గౌడ్



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఫరూక్ నగర్ మండలం కాశిరెడ్డి గూడ గ్రామపంచాయతీ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి కాశిరెడ్డి కూడా సర్పంచ్ రామలింగం గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ... మహాత్మా గాంధీ చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు స్వాతంత్ర సాధన కోసం చేసిన పోరాటాలు తరతరాలకు అన్నారు.సత్యం అహింస శాంతి సోదర భావం వంటి అలవాట్లను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో పాటించాలని సర్పంచ్ రామలింగం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామలింగం గౌడ్ తో పాటు వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దాసరిపల్లి గ్రామపంచాయతీలో ఘనంగా గాంధీ జయంతి




**నర్సంపేట రూరల్, లోకల్ గైడ్ అక్టోబర్ 2 :** నర్సంపేట మండలం దాసరిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గాంధీ విగ్రహానికి సర్పంచ్ అమ్మ పావని కొబ్బరికాయ కొట్టి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సత్యం, అహింస, స్వచ్ఛతకు ప్రతీకగా నిలిచిన మహాత్మా గాంధీ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, జీపీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

## మహిళా కారాగారంలో సంక్షేమ దినోత్సవ వేడుకలు



**నర్సంపేట,లోకల్ గైడ్ అక్టోబర్ 02 :** నర్సంపేట పట్టణంలోని ప్రత్యేక మహిళా కారాగారంలో ఖైదీల సంక్షేమ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నర్సంపేట కోర్టు న్యాయమూర్తులు ప్రతీక్ సిహాగ్, మహమ్మద్ యూసఫ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖైదీలు ఆత్మస్థైర్యం కోల్పోకుండా భవిష్యత్తుపై ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. మంచి ప్రవర్తనతో సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

## సత్యం, అహింసకు గాంధీజీ ప్రతీక.. హింసాత్మక భావజాలానికి వ్యతిరేకంగా పోరాడాలి: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 2 :** ఉట్నూర్: జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి సందర్భంగా ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహాత్మా గాంధీ గారి చిత్రపటానికి ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే సదుద్దేశంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా గాంధీ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మహాత్మా గాంధీ గారు సత్యం, అహింస, శాంతి, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలిచారని అన్నారు. గాంధీజీ చూపిన మార్గం దేశ ప్రజలకు ఎప్పటికీ మార్గదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు. బీజేపీ కేంద్ర నాయకత్వం గాంధీజీ సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే గారు విమర్శించారు. గాంధీజీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సే భావజాలాన్ని ప్రోత్సహించే విధంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఆరోపించారు. గాంధీజీ ఆశయాలను కాపాడుతూ, ప్రజాస్వామ్యాన్ని మరియు రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## "కోట్ల మణిపూసలు"

(1)
శ్రీ గురు రాఘవేంద్రుడు
కరుణారస సాగరుడు
మంత్రాలయ వాసుడైన!
మము బ్రోచె మహేశ్వరుడు!

(2)
సత్య హరిశ్చంద్రుడు
రాజ్యాన్ని వదిలాడు
అసత్యాన్ని పలకనని!
'ఆలినే' అమ్మాడు!

(3)
అనుకూల పరిసరాలు
సరియైన పరిస్థితులు
ఉన్నప్పుడు యోచించి
తీసుకో నిర్ణయాలు!

(4)
వారది నిర్మాణ మందు
వానరులే కదా! ముందు
ఉడుత పొందె నాశీస్సులు
నిస్వార్థపు సాయ మందు!

(5)
జూదములో ధర్మజుడు
'ఆలినే' ఓడినాడు!
ఎవరికైన వ్యసనాలు
కష్టమునే తెచ్చు చూడు!

(6)
కృష్ణ దేల యెదిగి నాడు
పాలు, పెరుగు గ్రోలినాడు
చిన్న నాటె రాక్షసులను!
అవలీలగ చంపినాడు!

(7)
బడి పంతులు బ్రతుక నేర్పు
సుగుణ మైన దతని ఓర్పు
శిష్య బృంద మంతటికిని!
శిరోదార్య మతని తీర్పు!

(8)
అజ్ఞాత వాస మందు
సైరంధ్రిని కోరి పొందు
కీచకుడు అంతమాయె!
మితిమీరిన కామ మందు!

దయానందం కోట్ల
షాద్ నగర్
99484 33922



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## బతుకమ్మ వేడుకలకు ముందస్తు ఏర్పాట్లు



**నర్సంపేట, అక్టోబర్ 02 లోకల్ గైడ్ ప్రతినిధి :** రానున్న బతుకమ్మ పండుగ వేడుకల నేపథ్యంలో నర్సంపేట పట్టణంలోని 10వ వార్డు పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ పరిశీలించారు. పండుగ సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ దీపాలు, రహదారి, పార్కింగ్ వంటి మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. వేడుకలు జరిగే ప్రాంతంలో పరిశుభ్రత పాటించాలని, మహిళలు, వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ గంధం నరేందర్, 10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్, 23వ వార్డు కౌన్సిలర్ వేల్పుల శ్రీలత, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గాలను ఆచరించాలి



**ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, (లోకల్ గైడ్) అక్టోబర్ 2 :** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ అహింస, సత్యం, శాంతి, స్వచ్ఛత వంటి విలువలను ప్రజలకు చాటి చెప్పారని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని సూచించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పేర్కొన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో కలిసి గాంధీజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో వసంతరావు జాదవ్, ఐటీడీఏ ఈఈ తానాజీ జాదవ్‌తో పాటు కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జైలులో ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 2 :** ఖైదీల సంస్కరణే ధ్యేయం మని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక జిల్లా జైలులో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి వరంగల్ రేంజ్ ప్రిజన్స్ డి.ఐ.జి. ఎం. సంపత్, ఎస్పీ అఖిల్ మహాజన్ లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జైళ్లలోని ఖైదీల పునరావాసం, వారిలో సానుకూల పరివర్తన తీసుకురావడానికి అధికారులు నిరంతరం కృషి చేయాలని అన్నారు. క్షణికావేశంలో చేసిన తప్పుల వలన కుటుంబాలకు దూరంగా ఉండడమే కాకుండా మానసికంగా, ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని వెల్లడించారు. ప్రతి రోజు యోగ, పుస్తక పఠనం వంటివి దినచర్యగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. జైలు జీవితం ఖైదీల జీవితాల్లో మార్పునకు వేదిక కావాలని, సత్ప్రవర్తనతో సమాజంలో మెలగాలని సూచించారు. వరంగల్ రేంజ్ ప్రిజన్స్ డి.ఐ.జి. ఎం. సంపత్ మాట్లాడుతూ, ఖైదీలలో నైతిక విలువలను పెంపొందించడానికి, వారు సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి జైలు అధికారులు చేస్తున్న సేవలను కొనియాడారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరస్థుల పునరావాసంలో పోలీసు, జైళ్ల శాఖల సమన్వయం ఎంతైనా అవసరమని అన్నారు. అనంతరం ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఖైదీలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జైలు సూపరింటెండెంట్ పి. గోపిరెడ్డి, డిఎంహెచ్ఓ సాధన, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి. హుస్సేన్, జైలర్ ఎన్. చంద్రశేఖర్, ఖైదీలు, జైలు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ గంజ్‌లో గాంధీ జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2 లోకల్ గైడ్ :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ గంజ్‌లో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, స్వచ్ఛత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచడమే ధ్యేయం

### 'పెహచాన్' సంస్థ ప్రతినిధులు, ప్రచారకర్త సెహర్ హష్మీ

### అక్టోబర్ 3న కలెక్టరేట్‌లో 'బియాండ్ ది హొరైజన్' కార్యక్రమం



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 2 :** సమాజంలో మానసిక ఆరోగ్యంపై ఉన్న అపోహలు, విముఖతను తొలగించి, యువతలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా 'బియాండ్ ది హొరైజన్: ఎ రైడ్ ఫర్ రెసిలియన్స్' జాతీయ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు 'పెహచాన్' సంస్థ ప్రతినిధులు, మానసిక ఆరోగ్య ప్రచారకర్త సెహర్ హష్మీ తెలిపారు. ఈ ప్రచారంలో భాగంగా అక్టోబర్ 3న మధ్యాహ్నం 2.30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక ముఖాముఖి, విలేకరుల సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మానసిక సమస్యల నుంచి తాను కోలుకున్న అనుభవాలను ఆధారంగా చేసుకుని ప్రజలకు, మానసిక ఆరోగ్య నిపుణులకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు సెహర్ హష్మీ తెలిపారు. భావోద్వేగ ఆందోళనలు, స్వీయ కరుణ, మానసిక దృఢత్వం వంటి అంశాలపై ఎలాంటి భయం, సంకోచం లేకుండా స్వేచ్ఛగా చర్చించే వాతావరణాన్ని కల్పించడమే ఈ యాత్ర ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ప్రచార యాత్రను ఆగస్టు 20న న్యూఢిల్లీలో ప్రముఖ నటి, మానవతావాది షర్మిలా ఠాగూర్ ప్రారంభించారని తెలిపారు. న్యూఢిల్లీ నుంచి కన్యాకుమారి వరకు, తిరిగి ఢిల్లీ వరకు 50కి పైగా ప్రధాన నగరాల మీదుగా 58 రోజులపాటు యాత్ర కొనసాగుతుందని చెప్పారు. 'పెహచాన్' సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, పరిపాలనా కేంద్రాల్లో 100కు పైగా అవగాహన సదస్సులు నిర్వహించి వేలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. యువత మానసిక సంక్షేమం కోసం చేపడుతున్న ఈ కార్యక్రమానికి మీడియా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని, మానసిక ఆరోగ్యంపై అవగాహన సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని 'పెహచాన్' బృందం కోరింది.

## పెద్దగుండ్ల తాండలో ఘనంగా 157వ గాంధీ జయంతి వేడుకలు

### గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి: సర్పంచ్ రాజు నాయక్, ఉపసర్పంచ్ శ్రీను నాయక్







**మిడ్జిల్ అక్టోబర్ 2 (లోకల్ గైడ్ ) :** మిడ్జిల్ మండల పరిధిలోని పెద్దగుండ్ల తాండ గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీజీ 157వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీజీ చేసిన సేవలను, ఆయన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం, ప్రజలను ఏకం చేసి స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపిన తీరు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం, పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉపసర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ ఆశయాలను కేవలం జయంతి రోజున స్మరించుకోవడం కాకుండా, ప్రతిరోజూ జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. సత్యం, అహింస, ఐక్యత, సోదరభావం వంటి విలువలను ప్రజలు పాటించాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. పంచాయతీ సెక్రటరీ శైలజ మాట్లాడుతూ గాంధీజీ ఆశయాల్లో పరిశుభ్రతకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని కాపాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన గ్రామాన్ని నిర్మించుకోవాలని సూచించారు. అంగన్వాడి టీచర్ మాధవి మాట్లాడుతూ గాంధీజీ జీవితం, ఆయన సిద్ధాంతాలను చిన్నారులకు తెలియజేయడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి విలువలను అందించవచ్చన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను పిల్లలు ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు. మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీజీ పాత్ర మరువలేనిదని అన్నారు. ఆయన త్యాగాలు, సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించారు. దేశ సేవ, గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, ఐక్యత వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం గాంధీజీ ఆశయాలను స్మరించుకుంటూ ఉత్సాహంగా కొనసాగింది. కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్, ఉపసర్పంచ్ శ్రీను నాయక్, పంచాయతీ సెక్రటరీ శైలజ, అంగన్వాడి టీచర్ మాధవి, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, శ్రీకాంత్ నాయక్, రమేష్ నాయక్, మధు నాయక్, శ్రీను నాయక్ లతోపాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంలో కళ్యాణ లక్ష్మి పేదింటికి అండ



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 2 :** పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కొండంత బాసటగా నిలిచిన "కళ్యాణ లక్ష్మి" షాది ముబారక్ పథకానికి నేటితో 12 ఏళ్లు పూర్తిచేసుకుని వారి కుటుంబాలకు అండగా నిలిస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయడం బాధాకరమని మహిళా పట్టణ అధ్యక్షురాలు స్వరూప రాణి అన్నారు. లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచిన "కళ్యాణ లక్ష్మి" పథకం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మి పథకాల ఔన్నత్యాన్ని వివరించారు. పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వరూప రాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహం తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారు రూపొందించిన సంక్షేమ పథకాల్లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఒక ప్రత్యేకమైన పథకం కొని ఆడారు. పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వం అండగా నిలిచేలా ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. సంక్షేమ సారథి కేసీఆర్ గారు ప్రారంభించిన కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 12.71 లక్షల కుటుంబాలకు భరోసా లభించింది అని తెలిపారు. ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా ఈ పథకం ద్వారా 13,146 మంది లబ్ధిదారులకు రూ.131,61,24,936/- ఆర్థిక సహాయం అందిందని తెలిపారు. పేద కుటుంబాల్లో ఆడపిల్ల పెళ్లి అంటే అప్పులు, ఆర్థిక ఇబ్బందులతో కూడుకున్న పరిస్థితి ఉండేదని, అలాంటి కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఊరటనిచ్చిందని అన్నారు. అయితే, "తులం బంగారం" ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, కళ్యాణ లక్ష్మి పథకాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి, పథకం అమలుపై అనిశ్చితి నెలకొనే పరిస్థితిని తీసుకువచ్చిందని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. పేద కుటుంబాలకు భరోసా ఇచ్చే పథకాలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయడం సంక్షేమం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, ఫ్లోర్ లీడర్ వేనుగంటి ప్రకాష్,మెట్టు ప్రలాద్,కౌన్సిలర్ రాజ్యలక్ష్మి వసంత్, పందిరి భూమన్న,బోడగం మమత, పర్వీన్, కస్తాల ప్రేమల,కరుణ, రమ ,ఉమామహేశ్వరీ,శ్రావణి, ఐయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

### పెండింగ్ నోటీసుల డెలివరీ, పత్రాల సేకరణకు కలెక్టర్ అంకిత్ ఆదేశాలు



**కొత్తగూడెం, లోకల్ గైడ్ :** జిల్లాలో ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న నోటీసుల డెలివరీ, పత్రాల సేకరణ, ఫామ్-6, 7, 8 దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, తహసీల్దార్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. 5,858 నోటీసులపై ప్రత్యేక దృష్టి పెట్టి, 132 పెండింగ్ నోటీసులను తక్షణమే పరిష్కరించాలని, జిల్లాలో మొత్తం 5,858 నోటీసులు సర్వ్ చేయాల్సి ఉండగా, ఐదు రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న 132 నోటీసులను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. భద్రాచలం, పాల్వంచ, మణుగూరు, పినపాక, అశ్వారావుపేట ప్రాంతాల్లో నోటీసుల డెలివరీపై ప్రత్యేకంగా సమీక్షించారు. భద్రాచలంలో 1,260, పాల్వంచలో 872, మణుగూరులో 716, పినపాకలో 804, అశ్వారావుపేటలో 504 నోటీసులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు వివరించారు. భద్రాచలంలో పెండింగ్ అధికంగా ఉన్నందున ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి పత్రాలు సేకరించి, ఓటర్లకు ఇబ్బందులు లేకుండా బీఎల్ఓలు పనిచేయాలని, బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి అవసరమైన పత్రాలను సేకరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నోటీసులు అందని ఓటర్లను క్షేత్రస్థాయిలో పునఃసందర్శించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పత్రాలు లేని ఓటర్లకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని, పేదలు, నిరక్షరాస్యులు, బలహీన వర్గాలకు చెందిన అర్హులైన ఓటర్లు ప్రక్రియలో నష్టపోకుండా సహకరించాలని ఆదేశించారు. అవసరమైన చోట హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లను అనవసరంగా కార్యాలయాలకు పిలిపించకుండా బీఎల్ఓలు క్షేత్రస్థాయిలోనే వివరాలు, పత్రాలు సేకరించాలని సూచించారు. ఓటర్ అందుబాటులోకి రాని సందర్భాల్లో బీఎల్ఓలు చేసిన ప్రయత్నాలను రికార్డు చేసి, నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫామ్-6, 7, 8 పెండింగ్ దరఖాస్తులపై ఫోకస్ బల్క్ ఫామ్-7 దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించాలి ఫామ్-6, 7, 8 దరఖాస్తుల పెండెన్సీని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. 15 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న 140, 30 రోజులకు పైగా ఉన్న 77, 45 రోజులకు పైగా ఉన్న 332 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఫామ్-6 దరఖాస్తులకు సంబంధించిన డిక్లరేషన్‌ను తప్పనిసరిగా సేకరించాలని తెలిపారు. అశ్వారావుపేట పరిధిలో ఫామ్-6, 7, 8లకు సంబంధించి 1,910 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు వివరించగా, వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. బల్క్‌గా సమర్పించే ఫామ్-7 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన ధృవీకరణ అనంతరం చర్యలు చేపట్టాలని సూచించారు. భద్రాచలం నియోజకవర్గంలో నోటీసుల డెలివరీ సుమారు 95 శాతం, కొత్తగూడెంలో 97 శాతం, అశ్వారావుపేటలో 96.2 శాతం పూర్తయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన నోటీసుల డెలివరీని ప్రత్యేక బృందాలతో వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, రోజువారీ పురోగతిని సమీక్షించాలని స్పష్టం చేశారు.

## గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి : కలెక్టర్ అంకిత్




**కొత్తగూడెం, లోకల్ గైడ్ న్యూస్ :** మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి కలెక్టర్ పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సత్యాగ్రహం, అహింసాయుత పోరాటం ద్వారా భారత స్వాతంత్ర్య సాధనకు మహాత్మా గాంధీ మార్గం సుగమం చేశారని తెలిపారు. గాంధీజీ ఆలోచనలు, సిద్ధాంతాలు భారతదేశానికే కాకుండా ప్రపంచానికే మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. ఆయన సిద్ధాంతాలను జీవితంలో ఆచరిస్తే సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని అన్నారు. క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. వృత్తి, వ్యక్తిగత జీవితం, సామాజిక బాధ్యతల్లో గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛత, పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా భావించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రజాసేవలో పారదర్శకత, జవాబుదారీతనం, మానవతా విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గాంధీజీ జీవితం, ఆయన ఆచరించిన విలువలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువత గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సీపీఓ సునీత, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి అనూష, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ పార్క్ లో గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసిన జిల్లా కలెక్టర్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 2 :** అహింసను ఆయుధంగా, సత్యమే మార్గంగా చేసుకుని కోట్లాది భారతీయుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం స్థానిక గాంధీ పార్కులో గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషా, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, డివైఎస్ఓ దయానంద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మెప్మా పిడి రాజు, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు.జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక పెన్ గంగా భవన్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు. పాల్గొన్న ఏవో వర్ణ, కలెక్టరేట్ పర్యవేక్షక అధికారులు, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత వారికి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముని ఆలోచనలు లాల్ బహదూర్ చూపిన మార్గంలో యువత ప్రయాణించాలని వారు చేసిన సేవలను కొనియాడారు.రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని. బిజెపి నియంతృత్వ పోకడలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ యాదవ్,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లాపల్లి పరమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ముంతాజ్ అలీ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు,చర్లపల్లి గౌతమ్,ఎండి అజీజ్,మట్టపల్లి నాగరాజ్,అనంత సాయి కుమార్,దండంపల్లి శంకర్, దీపంగి అశోక్, మధగోని వెంకన్న, సచిన్ ,శరత్,తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి




## అక్టోబర్ 2 నుండి 8 వరకు సేవ్ డెమోక్రసీ వారం.

సర్ ప్రక్రియ బీజేపీకి అనుకూలంగా జరుగుతుంది.

ఇది దేశానికి ప్రమాదకరం. ప్రజాస్వామ్య హత్య.

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్న కైలాస నేత .



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** ఏ ఐ సి సి , టి పి సి సి పిలుపు మేరకు అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 8 వరకు "సేవ్ డెమోక్రసీ" వారం గా ప్రకటించిన నేపథ్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో యాదవ భవన్ లో ఇండియా కూటమి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత, టి జె ఎస్ ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సి ఈ సి చేపట్టిన సర్ ప్రక్రియ బి జె పి కి అనుకూలంగా జరుగుతుందని.ఇది దేశానికి ప్రమాదమని, ప్రజాస్వామ్య హత్యని అన్నారు. సీఈసీ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బిజెపి మోడీ అమిత్ షా లకు,తొత్తుగా పనిచేస్తూ సుమారు 13 కోట్ల సామాన్య పేదల ఓట్లు తొలగించారని ఇది రాజ్యాంగ విరుద్ధమని, దీన్ని దేశ ప్రజలను తీవ్రంగా ఖండించాలని, బిజెపి కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాలని యువతకు పిలుపునిచ్చారు. ఈనెల 5వ తేదీన అఖిలపక్ష పార్టీల సమావేశాలు,7 తేదీన జిల్లా కేంద్రంలో ఇండియా కూటమి ర్యాలీ క్లాక్ టవర్ నుండి గాంధీ విగ్రహం వరకు జరుగుతుందని తెలిపారు. మోడీ, అమిత్ షా లు రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జ్ఞానేష్ కుమార్ ను బర్తరఫ్ చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ యాదవ్,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లాపల్లి పరమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ముంతాజ్ అలీ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు,చర్లపల్లి గౌతమ్,ఎండి అజీజ్,మట్టపల్లి నాగరాజ్,అనంత సాయి కుమార్,దండంపల్లి శంకర్, దీపంగి అశోక్, మధగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పరివాహక ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించాలి



**చర్ల, లోకల్ గైడ్ న్యూస్ :** గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు పంచాయతీ జనరల్ బాడీ సమావేశాల్లో తీర్మానాలు చేసి జిల్లా కలెక్టర్, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని లోక్ రక్షక్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు చర్ల మండలం లింగాపురం గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో పార్టీ నాయకత్వం వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు కొండా చరణ్ మాట్లాడుతూ.. సీతమ్మ సాగర్ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న కరకట్ట కారణంగా కోరేగడ్డ నిర్వాసిత రైతు కూలీలకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. తక్షణమే నిర్వాసిత రైతు కూలీలకు నష్టపరిహారం అందించడంతో పాటు జీవనోపాధి కల్పించాలని కోరారు. వరద బాధితులను గుర్తించి మెరక ప్రాంతాల్లో ఐదు సెంట్ల చొప్పున ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈతవాగు వంతెనపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించి వరద ముప్పు నుంచి ప్రజలను రక్షించాలని, దండుపేట నుంచి సీకత్తిగూడెం వరకు మంజూరైన రహదారి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని అన్ని గ్రామపంచాయతీల ప్రజాప్రతినిధులు ఈ సమస్యల పరిష్కారానికి జనరల్ బాడీ సమావేశాల్లో తీర్మానాలు చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కొండా చరణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లోక్ రక్షక్ పార్టీ చర్ల మండల అధ్యక్షుడు ఎస్.కె. భాష, పార్టీ మండల నాయకురాలు చిట్టిమల్ల సుజాత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలు



**అదిలాబాదు లోకల్ గైడ్ అక్టోబర్ 2 :** ఆదిలాబాద్ పట్టణంలోని గాంధీ చౌక్‌లో గాంధీ జయంతి సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకుంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం పట్టణ అధ్యక్షులు అజయ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాలు యావత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, ఆయన ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సత్యం, అహింస, సామాజిక సమానత్వం, దేశ ఐక్యత కోసం గాంధీజీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వెనుగంటి ప్రకాష్, మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రలాద్,ఆత్రం వెంకటేష్,అన్నెలా వసంత్, పందిరి బుమన్నా,సృతన్,ఐయూబ్, ప్రశాంత్,జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి.

టియుడబ్ల్యూజే ( ఐజేయు)జిల్లా అధ్యక్షుడుగార్లపాటి కృష్ణారెడ్డి.







**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని టి యు డబ్ల్యూ జే ( ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి కోరారు. ఐజేయు పిలుపుమేరకు నల్లగొండలోటి యూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శుక్రవారం రామగిరి సెంటర్లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు ఇల్లా స్థలాలతోపాటు ఇల్లు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే హెల్త్ కార్డులు అందించి జర్నలిస్టులకు క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. అశ్వక్ అహ్మద్. అబ్బోజు మదనాచారి చిన్న పత్రికల జిల్లా అధ్యక్షుడు, పిట్టల రామకృష్ణ ప్రధాన కార్యదర్శి, దోటి శ్రీనివాస్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి, మాదరి యాదగిరి జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు , వంగాల శ్రీనివాసరెడ్డి నల్గొండ డివిజన్ అధ్యక్షుడు, , జిల్లా సంయుక్త కార్యదర్శి జిల్లా యాదగిరి.కె జగదీశ్వర చారి ప్రచార కార్యదర్శి, ఊర రమేష్, ఉయ్యాల లింగయ్య, ఎండి ఖుద్దుస్, దేవరకొండ యాదగిరి, డి సైదులు యాదవ్, చేపూరి రవి, ఎండి సయ్యద్, చింత యాదయ్య, టి దశరథ, సోమచంద్ర శేఖర్, మేకల వెంకట్ రెడ్డి, ఎండి సలీం, టి సత్తిరెడ్డి, కట్ట సుధాకర్, చిలుముల నరేందర్, ఆర్ ఆకాష్, కే శ్రీనివాస్ గౌడ్, ఎన్ సుధాకర్, బి రామకృష్ణ, ఎన్ నాగరాజు, టి శంకర్, కె నరసింహస్వామి, వెంకట్ రెడ్డి, వినోద్ కుమార్, ఈ సందీప్, కంది సూర్యనారాయణ, వి కిరణ్, బి స్వామి, గంగాధర వెంకటేశ్వర్లు, తిరుమలేష్, చెనగోని గిరిప్రసాద్, గుడిపాటి శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమాలను ఉధృతం చేస్తాం

సంక్షేమ హాస్టళ్లకు నిధులు కేటాయించాలి -- విద్యార్థుల హక్కులను కాపాడాలి.

కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున.





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** కుల వివక్షకు వ్యతిరేకంగా, దళితులు, గిరిజనులు, పేదల హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, అవసరమైన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కెవిపిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఎదుట సంఘం జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఉద్యమం1998 అక్టోబర్ 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న 62 రకాల కుల వివక్ష రూపాలు వెలుగులోకి వచ్చాయని నాగార్జున తెలిపారు. ఈ వివక్షలకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాల ఫలితంగా అసెంబ్లీలో చర్చ జరిగి, వివిధ సమస్యల పరిష్కారానికి సంబంధించి 106 ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద నిధుల కేటాయింపు, దళితుల స్మశాన వాటికలకు భూమి కేటాయింపు వంటి అంశాల్లో సంఘం పోరాటాలు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు.జస్టిస్ పున్నయ్య కమిషన్, కోనేరు రంగారావు కమిటీ సిఫారసుల అమలుతోపాటు దళితులు, గిరిజనులు, పేదల హక్కుల కోసం కెవిపిఎస్ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు.అయినప్పటికీ నేటికీ కులం పేరుతో దూషణలు, దాడులు, హత్యలు, కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై దాడులు కొనసాగడం ఆందోళనకరమన్నారు.భూమి, గట్టు వంటి వివాదాల్లోనూ దళితులు వివక్షను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచడంతోపాటు నాణ్యమైన భోజనం, దుస్తులు, ప్లేట్లు, గ్లాసులు, తాగునీరు, ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలని నాగార్జున డిమాండ్ చేశారు.హాస్టళ్ల నిర్వహణకు సరిపడా నిధులు కేటాయించకుండా విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, విద్యార్థుల విద్యా హక్కులను పరిరక్షించాలని కోరారు.కుల వివక్షకు తోడు పేదరికం, నిరుద్యోగం దళితుల జీవితాలను మరింత దుర్భరంగా మారుస్తున్నాయని తెలిపారు .దేవాలయాల్లో ప్రవేశం నుంచి ఉద్యోగ ప్రదేశాల వరకు వివక్ష కొనసాగడం బాధాకరమన్నారు.రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులు ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.డాక్టర్ గాదె లింగస్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు దళితులు, గిరిజనులు, పేదలకు పూర్తిస్థాయిలో అందడం లేదని పేర్కొన్నారు. బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకపోవడంతో సంక్షేమ కార్యక్రమాలు నీరుగారుతున్నాయని విమర్శించారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటర్ల జాబితా నుంచి అర్హులైన వారి పేర్లు తొలగించకుండా ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉండాలని కోరారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.లెక్చరర్, కవి, రచయిత లింగమూర్తి. మాట్లాడుతూ చదువు ద్వారానే విజ్ఞానం, సామాజిక చైతన్యం పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు సమాజాన్ని అధ్యయనం చేసి, కుల వివక్షకు, మతం పేరుతో జరిగే మారణహోమాలకు వ్యతిరేకంగా ప్రశ్నించే గొంతుకలుగా ఎదగాలని పిలుపునిచ్చారు.దళితుల హక్కులు, సంక్షేమం, సామాజిక సమానత్వం సాధించే వరకు కెవిపిఎస్ పోరాటాలు కొనసాగుతాయని నాగార్జున స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్ల సమస్యల పరిష్కారం, విద్యార్థులకు మెరుగైన వసతులు, బడ్జెట్‌లో తగిన నిధుల కేటాయింపు, నిరుద్యోగులకు ఉపాధి కల్పన వంటి డిమాండ్ల సాధన కోసం జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గాదె నరసింహ, సహాయ కార్యదర్శులు కోడిరెక్క మల్లన్న, బొల్లు రవీంద్రకుమార్, ఒంటెపాక కృష్ణ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కిరణ్‌కుమార్, బొంగురాల వెంకటయ్య, శంకర్, లింగస్వామి, నరేష్, నాగన్న, రాంబాబు, నాగరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కరవు వచ్చిన తర్వాత పరిహారమే పాలనా

నష్టాన్ని తగ్గించే ముందస్తు ప్రణాళికే సమర్థ పాలన

సంపాదకీయ విశ్లేషణ

తెలంగాణలో వానాకాలం ముగిసింది. కానీ రైతాంగానికి అసలు పరీక్ష ఇప్పుడే మొదలైంది. రాష్ట్రంలో ఈసారి సాధారణం కంటే సుమారు 17 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని ప్రభుత్వం వెల్లడించింది. సుమారు 235 మండలాల్లో తీవ్ర వర్షాభావం, కరవు పరిస్థితులు నెలకొన్నట్లు కేబినెట్ గుర్తించింది. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన పరిస్థితులపై అఖిలపక్ష సమావేశం నిర్వహించడం, కేబినెట్ సబ్‌కమిటీతో నష్టం అంచనా వేయించడం, కేంద్రాన్ని ఆర్థిక సాయం కోరడం వంటి నిర్ణయాలు ప్రభుత్వం ప్రకటించింది. ఇవి అవసరమైన చర్యలే. అయితే అసలు ప్రశ్న వేరే ఉంది. కరవు వచ్చిన తర్వాత పరిహారం అందించడం మాత్రమే ప్రభుత్వ బాధ్యతా లేక కరవు ప్రభావం మరింత తీవ్రమయ్యేలోపే నష్టాన్ని తగ్గించే కార్యాచరణ చేపట్టడమే సమర్థ పాలనా? వర్షపాతం లోటు అనేది కేవలం వర్షం తగ్గిందనే గణాంకం కాదు. దాని వెనుక రైతు పంట, పశువులకు మేత, తాగునీరు, సాగునీరు, భూగర్భజలాలు, విద్యుత్ వినియోగం, గ్రామీణ ఉపాధి వంటి అనేక అంశాలు ఉన్నాయి. అందువల్ల కరవును ఒక శాఖ సమస్యగా చూడటం సరైంది కాదు. వ్యవసాయం, నీటిపారుదల, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, విద్యుత్, పౌరసరఫరాలు, రెవెన్యూ శాఖలు కలిసి పనిచేసే సమగ్ర ప్రణాళిక అవసరం. ప్రభుత్వం వెల్లడించిన మరో గణాంకం కూడా ఆందోళన కలిగిస్తోంది. సాధారణంగా రోజువారీ విద్యుత్ వినియోగం సుమారు 15 వేల మెగావాట్లుగా ఉండగా, ఈ సీజన్‌లో గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరింది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని 7,800 మెగావాట్ల కొత్త విద్యుత్ ఉత్పత్తి, నిల్వ సామర్థ్య ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది కరవు ప్రభావం ఒక్క వ్యవసాయ రంగానికే పరిమితం కాదని సూచిస్తోంది. వర్షాభావం, ఉష్ణోగ్రతలు, సాగునీటి అవసరం, తాగునీటి డిమాండ్, విద్యుత్ వినియోగం --- ఇవన్నీ పరస్పరం అనుసంధానమైన అంశాలు. కాబట్టి భవిష్యత్ కరవు నిర్వహణలో నీరు--విద్యుత్--వ్యవసాయం సమన్వయ ప్రణాళిక కీలకం. ఇక రైతు ముందున్న తక్షణ సమస్య ధాన్యం కొనుగోలు. ఈ ఖరీఫ్‌లో సుమారు 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉంటుందని పౌరసరఫరాల శాఖ అంచనా వేసింది. అక్టోబర్ నుంచి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. కరవు పరిస్థితుల మధ్య పంట





దిగుబడులు ప్రాంతాన్నిబట్టి మారే అవకాశం ఉన్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో తూకం, తేమ శాతం, రవాణా, నిల్వ, చెల్లింపులు సజావుగా జరిగేలా పర్యవేక్షణ అవసరం. కేంద్రం వద్ద రైతు గంటల తరబడి వేచి ఉండటం, తేమ పేరుతో తిరస్కరణ, చెల్లింపుల్లో జాప్యం వంటి సమస్యలు రాకుండా ముందుగానే నియంత్రణ వ్యవస్థ ఉండాలి. అలాగే కరవు ప్రభావాన్ని కేవలం పంట నష్టంతో కొలవడం సరిపోదు. గ్రామాల వారీగా తాగునీటి లభ్యత, చెరువుల్లో నీటి మట్టాలు, బోర్ల పరిస్థితి, పశువులకు మేత, ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై కూడా ప్రభుత్వం డేటా ఆధారిత అంచనా వేయాలి. ఏ మండలానికి ఎంత నష్టం? ఏ గ్రామానికి ఏ తక్షణ సహాయం అవసరం? ఎక్కడ ట్యాంకర్ల అవసరం ఉంది? ఎక్కడ పశుగ్రాసం అవసరం? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు స్పష్టంగా ఉండాలి. కేంద్ర సాయం కోరడం ప్రభుత్వ హక్కు. రాష్ట్రానికి అవసరమైన ఆర్థిక సహాయం కేంద్రం నుంచి రావాలి. అయితే కేంద్ర సాయం కోసం ఎదురుచూస్తూ రాష్ట్ర స్థాయి తక్షణ చర్యలు ఆలస్యం కాకూడదు. కేంద్ర నిధులు వచ్చిన తర్వాత చర్యలు కాదు; రాష్ట్ర యంత్రాంగం ముందుగానే సిద్ధంగా ఉండాలి. ఇక్కడే ముందస్తు కరవు నిర్వహణ ప్రణాళిక ప్రాధాన్యం సంతరించుకుంటుంది. వర్షపాతం లోటు ఒక నిర్దిష్ట స్థాయికి చేరగానే ఆటోమేటిక్‌గా అమలయ్యే మండల స్థాయి కరవు కార్యాచరణ ప్రణాళిక ఉండాలి. పంటల ప్రత్యామ్నాయ ప్రణాళిక, నీటి వినియోగ నియంత్రణ, పశు గ్రాస నిల్వ, తాగునీటి సరఫరా, ఉపాధి కల్పన, రైతులకు సలహాలు --- ఇవన్నీ ముందుగానే సిద్ధం కావాలి. కరవు అనేది ప్రతి ఏడాది ఒకే రూపంలో రాదు. ఒకసారి వర్షం ఆలస్యమవుతుంది. మరోసారి వర్షం అసమానంగా పడుతుంది. ఇంకోసారి అధిక ఉష్ణోగ్రతలు పంటలను దెబ్బతీస్తాయి. కాబట్టి "కరవు ప్రకటించాలా?" అనే ప్రశ్నకంటే "కరవు ప్రభావాన్ని ఎలా తగ్గించాలి?" అనే ప్రశ్నకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలి. ఇప్పుడు ప్రభుత్వం చేపట్టనున్న అఖిలపక్ష సమావేశం, రైతు సంఘాలు--నిపుణులతో సంప్రదింపులు, కేబినెట్ సబ్‌కమిటీ నివేదిక ముఖ్యమైనవి. కానీ సమావేశాలు, నివేదికలు, ప్రకటనలతో పని పూర్తికాదు. వాటి ఆధారంగా కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళిక బయటకు రావాలి. ప్రతి శాఖకు బాధ్యత, ప్రతి జిల్లాకు లక్ష్యం, ప్రతి మండలానికి ప్రాధాన్యత, ప్రతి చర్యకు గడువు స్పష్టంగా ఉండాలి.ప్రజలకు కావాల్సింది కరవు వచ్చిన తర్వాత ప్రకటించే భారీ ప్యాకేజీల కంటే కరవు రాకముందే నష్టాన్ని తగ్గించే వ్యవస్థ. రైతు నష్టపోయిన తర్వాత పరిహారం ఇవ్వడం అవసరం. కానీ రైతు నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం మరింత అవసరం. కరవు ప్రకృతి వైపరీత్యం కావచ్చు. కానీ కరవు ప్రభావం ఎంత తీవ్రంగా మారుతుందనేది పాలనా సామర్థ్యంపై కూడా ఆధారపడి ఉంటుంది. అందుకే ఇప్పుడు తెలంగాణ ముందున్న అసలు పరీక్ష --- "కరవు వచ్చిందా?" అన్నది కాదు. "కరవు వస్తుందని తెలిసిన తర్వాత ప్రభుత్వం ఎంత ముందుగా సిద్ధమైంది?" అన్నదే. అదే సమర్థ పాలనకు అసలు కొలమానం.

వనం రామకృష్ణ ,
9440724576 ,
మేడ్చల్ జిల్లా ప్రతినిధి,
లోకల్ గైడ్ దినపత్రిక మరియు మీడియా.

# మునిసిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల

# 2012 నుండి 2014 వరకు ఈపీఎఫ్ సమస్య పరిష్కరించండి

ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్.

**లోకల్ గైడ్ జడ్చర్ల అక్టోబర్ 2. :** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జడ్చర్ల కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షురాలు ఇందిరమ్మ మరియు రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ కలిసి శుక్రవారం రోజు గాంధీ జయంతి సందర్భంగా, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జడ్చర్ల ఎమ్మెల్యే జనం పల్లి అనిరుద్ రెడ్డికి వినతి పత్రము అందజేశారు. 2012 నుండి 2014 వరకు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు నుండి కట్ చేసిన రూపాయలు ఈపీఎఫ్, హైదరాబాద్ సంస్థకు జమ చేసినరని అధికారులు చెప్పుచున్నారు. కానీ నేటి వరకు కూడా 14 సంవత్సరాల నుంచి మేము పోరాటం చేస్తున్న 9 మంది కమిషనర్లు రెండు ఈవోలు బదిలీపై వెళ్లినా కూడా ఈ యొక్క సమస్య తీరలేదని, ఆనాటి 2012 నుండి 2026 వరకు 53 మంది కార్మికులు చనిపోయారని, వారి కుటుంబాలకు ఈపీఎఫ్ నుండి రావలసిన బెనిఫిట్ పెన్షన్స్ మరియు నేటి వరకు కూడా రాలేదని, మరియు



ఆనాటి నుంచి నేటి వరకు పనిచేస్తున్న కార్మికులకు కూడా ఈపీఎఫ్ వ్యక్తిగత అకౌంట్లో డబ్బులు దమ చేయలేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి వివరించారు. గత సంవత్సరము పాలకవర్గము మరియు కమిషనర్ అవగాహన అర్థం కాక, ఈపీఎఫ్ సంస్థ వారు ఒక కోటి రూపాయల జరిమానా విధించిన చెల్లించినామని అన్నారు. ఇట్టి ప్రజాధనాన్ని దుర్విని యోగం చేసినటువంటి వారిపైన కూడా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్పందిస్తూ అక్కడనే ఉన్నటువంటి కమిషనర్ గిరీష్ నీ పిలిపించుకొని, మాట్లాడి త్వరలో ఈ యొక్క ఈపీఎఫ్ సమస్య పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని ఆదేశించారు. అలాగే యూనియన్ నాయకులు భారతి, యాదమ్మ, మొగులమ్మ, కవిత, రాణి, వెంకటమ్మ, విద్యాసాగర్, రమేష్, మాట్లాడుతూ జడ్చర్ల మున్సిపల్ కార్మికులు అధిక శాతం దళితులు, నిరుపేదలు బీసీలు ఇతర వర్గాల చెందినవారు చాలా సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని, ఇల్లు లేని వారికి కిరాయి ఇండ్లలో ఉంటున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, మరియు రేకులు, పెంకుటిల్లు, గుడిసెలు ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ పథకం 5 లక్షల రూపాయలు ఇండ్లను మంజూరు చేయాలని కోరినారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి స్పందిస్తూ, మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు కచ్చితంగా న్యాయంగా లబ్ధిదారులు ఉంటే మీరు అడిగినవన్నీ అధికారులతో మాట్లాడి మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారని కార్మిక నాయకులు తెలియజేశారు.

## ప్రతి సమస్యను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలి: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధనకు ప్రజల భాగస్వామ్యం కీలకం

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 2 :** ఉట్నూర్: జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి సందర్భంగా ఉట్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.గాంధీజీ సత్యం, అహింసతో పాటు గ్రామ స్వరాజ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని ఎమ్మెల్యే అన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సమస్యలను గ్రామసభలో చర్చించి, ప్రజల భాగస్వామ్యంతో పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హతలు, ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలని అన్నారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి అవకాశాలు తదితర అంశాల్లో అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని





తెలిపారు. తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను కూడా గ్రామసభ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి జరిగినప్పుడే గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారం అవుతుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


## రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 2 :** ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాకాల పోషన్న గారు రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గారు ఆయనను పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

## ఘనంగా గాంధీ ,శాస్త్రీ ల జయంతి వేడుకలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, చౌటుప్పల్ అక్టోబర్ 2 (లోకల్ గైడ్) :** చౌటుప్పల పట్టణ కేంద్రం లోని రాజీవ్ స్మారక భవనంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశ స్వాతంత్రం కోసం ముందుండి దేశాన్ని నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన, భారతదేశానికి రెండో ప్రధానమంత్రి అయిన లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ స్మారక ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎంఏ ఖయ్యూం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ,నరసింహ గౌడ్, నల్ల నరసింహ, నందగిరి భీమయ్య, ఆవుల యేసు యాదవ్, చెరుకు లింగస్వామి ,నరసింహారెడ్డి గోపాల్, చాంద్ పాషా, భగవంతు రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలు, అహింసా మార్గం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** గాంధీ జయంతి సందర్భంగా ఫరూఖ్ నగర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యం, శాంతి, సహనం అనే మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ చేసిన సేవలు, దేశం కోసం ఆయన సాగించిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే సమాజంలో శాంతి, సమానత్వం, సోదరభావం వెల్లివిరుస్తాయని తెలిపారు. మహాత్మా గాంధీ ఆశయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజన్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్ష్మీనరసింహారెడ్డి, కౌన్సిలర్లు ప్రసన్నలత వేణుగోపాల్, శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, అనిత రఘునాథ్ యాదవ్, గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు కానుగు అంతయ్య, జూపల్లి శంకర్, చెట్ల నరసింహా, చిన్న యాదగిరి, మాజీ సర్పంచ్ శ్రవణ్ పట్వారీ, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, రవి యాదవ్, ఆకుల శీను, నందిగామ శ్రీనివాస్, జమాల్ ఖాన్, అందె జంగరాజ్, రాఘవేందర్, వీరేశప్ప, కొండ మల్లేష్, భిక్షపతి, చెర్క శివ, సుధాకర్, మేడిగ వీరేష్, బాలరాజు, శీను, వినోద్, ఉమాపతి, మంగ శ్రీశైలం, సాయి, పాండు, నరేష్, సుశాంత్, శ్రీకాంత్, రాజశేఖర్, వెంకటేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయ అడుగుజాడల్లో నడవాలని

గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్




**గండిపేట, అక్టోబర్ 2( లోకల్ గైడ్ ):** మహాత్మా గాంధీజీ ఆశయ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ సూచించారు.గురువారం నార్సింగి సర్కిల్ గండిపేట డివిజన్ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో బస్తీ దవాఖాన ఆవరణంలో మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జాతి పిత మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, ఆయన గాంధీజీ మహా గొప్ప స్వాతంత్ర సమరయోధుడని కొనిహాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మన్నె గండయ్య ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామేశ్వరం నరసింహ, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ గున్నల అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గండిపేట్ డివిజన్ అధ్యక్షులు మన్నె నరేందర్ ముదిరాజ్, తలారి లక్ష్మయ్య ముదిరాజ్, చంద్రయ్య, పసుల ఉపేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకలు జాతిపిత గాంధీజీ ఆశయ సాధనకు పునరంకితం కావాలి అబ్దుల్లాపూర్ మెట్‌లో ఘనంగా జయంతి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బింగి దేవదాస్ గౌడ్



**ఇబ్రహీంపట్నం /అబ్దుల్లాపూర్ అక్టోబర్ 2 (లోకల్ గైడ్ ) :** అహింస, సత్యం అనే ఆయుధాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన మహాత్మా గాంధీ బోధనలు నేటికీ ఆచరణీయమని అబ్దుల్లాపూర్ మెట్ కాంగ్రెస్ శ్రేణులు స్పష్టం చేశాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బింగి దేవదాస్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సమాజ హితం కోసం, అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సంక్షేమానికి పాటుపడటమే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, బాటసింగారం మాజీ ఎంపీటీసీ కేశెట్టి వెంకటేష్, మండల మాజీ కో-ఆప్షన్ గౌస్ పాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పు వెంకటేష్, ఎర్రవెల్లి మారుతి ప్రసాద్, గుండె నరసింహ, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మల ప్రణీత్ యాదవ్, లస్కర్ గూడ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్వి సుదర్శన్, సంభ, నాతి రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు అల్లి బాలకృష్ణతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని గాంధీజీ త్యాగాలను స్మరించుకున్నారు.

# క్రీడలతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం .

**జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**






**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి అక్టోబర్ 2 :** యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించే లక్ష్యంతో గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని అభి ఏరీనా ఇండోర్ స్టేడియంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ ఛాంపియ న్‌షిప్--2026 పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభించారు. కలెక్టర్ బ్యాట్ చేత పట్టి క్రీడలను ప్రారంభించి, కాసేపు ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అంతకుముందు గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టుస్ఫూర్తి వంటి విలువలు పెంపొందుతాయని తెలిపారు. జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొనడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొంటున్న ప్రతి క్రీడాకారుడు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో పోటీపడి తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. క్రీడాకారు లందరికీ శుభాకాంక్షలు ఆయన తెలిపారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి, ఇలాంటి క్రీడా పోటీల నిర్వహణకు సహకరిస్తున్న అభి స్పోర్ట్స్ అరేనా నిర్వాహకులు మురళీధర్‌ను కలెక్టర్ అభినందించారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అక్టోబర్ 2 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో అండర్--15 బాలుర సింగిల్స్, ఓపెన్ పురుషుల సింగిల్స్, ఓపెన్ పురుషుల డబుల్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ప్రభుత్వ మినీ స్టేడియం, అభి స్పోర్ట్స్ అరేనా, వనపర్తి వేదికలుగా పోటీలు జరగనున్నాయి. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, తహసిల్దార్ రమేష్ రెడ్డి, అభి స్పోర్ట్స్ అరేనా నిర్వాహకులు డాక్టర్ మురళీధర్, క్రీడాకారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ మాల్స్ ఎంట్రీ.. చిన్న వ్యాపారులకు సవాల్

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 2 (నిర్మల్) :** నిర్మల్: ఒకప్పుడు పండుగ వచ్చిందంటే నిర్మల్ పట్టణంలోని ప్రధాన వాణిజ్య ప్రాంతాలు జనసందోహంతో కిక్కిరిసిపోయేవి. ముఖ్యంగా గంగా కాంప్లెక్స్, నారాయణరెడ్డి కాంప్లెక్స్, పాత బస్టాండ్ పరిసరాల్లోని వస్త్ర కళకళలాడేవి. దసరా, దీపావళి, సంక్రాంతి వంటి పండుగల సమయంలో నిర్మల్తో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పట్టణానికి చేరుకుని వస్త్రాలు, ఇతర వస్తువులు కొనుగోలు చేసేవారు. వ్యాపారులు సైతం పండుగ సీజన్ కోసం నెలల ముందుగానే ఏర్పాట్లు చేసుకునేవారు. అయితే కాలం మారడంతో వ్యాపార విధానాలు, వినియోగదారుల కొనుగోలు తీరు కూడా మారిపోయింది. పట్టణంలో వరుసగా పెద్ద అందుబాటులోకి రావడం, అక్కడ వివిధ రకాల బ్రాండ్లు, ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్లు లభిస్తుండటంతో వినియోగదారుల దృష్టి మాల్స్ వైపు మళ్లుతోందని పాత మార్కెట్లోని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. దీంతో ఒకప్పుడు కిటకిటలాడిన గంగా, నారాయణరెడ్డి కాంప్లెక్సుల్లో ఇప్పుడు గిరాకీ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




**జిల్లా ఏర్పాటుతో మారిన వ్యాపార ముఖచిత్రం**

నిర్మల్ జిల్లా ఏర్పడకముందు నుంచే గంగా కాంప్లెక్స్, నారాయణరెడ్డి కాంప్లెక్సుల్లో అనేక మంది వ్యాపారులు వస్త్ర దుకాణాలు నిర్వహిస్తున్నారు. వ్యాపారం కొనసాగుతుందనే నమ్మకంతో కొందరు లక్షల్లో అడ్వాన్సు చెల్లించి దుకాణాలను అద్దెకు తీసుకున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. అప్పట్లో పండుగ సీజన్లో వచ్చే గిరాకీతో పెట్టుబడులు, అద్దెలు, ఇతర నిర్వహణ ఖర్చులు భరించగలిగేవారమని పేర్కొంటున్నారు. కానీ పట్టణంలో కొత్త వాణిజ్య కేంద్రాలు, షాపింగ్ అందుబాటులోకి రావడంతో పరిస్థితి మారిందని అంటున్నారు. ఒకే ప్రదేశంలో అనేక బ్రాండ్లు, వస్త్రాలు, ఫ్యాషన్ ఉత్పత్తులు లభించడ పండుగల సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్లు ప్రకటించడం వినియోగదారులను వంటి అంశాలు ఆకర్షిస్తున్నాయని వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు.

**ఆనంద్ మొదలై.. వరుసగా మాల్స్**

నిర్మల్ లో పెద్ద షాపింగ్ మాల్స్ ప్రభావం క్రమంగా పెరిగిందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. శివాజీ చౌక్ ప్రాంతంలో ఆనంద్ షాపింగ్ మాల్ ఏర్పాటుతో మొదలైన మార్పు.. అనంతరం కిసాన్, ఎల్వీఆర్ వంటి షాపింగ్ మాల్స్ రాకతో మరింత స్పష్టంగా కనిపించిందని చిన్న దుకాణాల యజమానులు చెబుతున్నారు. మాల్స్ పండుగ సీజన్ ను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్లు ప్రకటించడం, ఒకే ప్రదేశంలో కుటుంబంలోని అందరికీ అవసరమైన వస్తువులు లభించడం తమ వ్యాపారంపై ప్రభావం చూపుతోందని వారు పేర్కొంటున్నారు.

**పండుగ సీజన్లోనూ కనిపించని పాత కళ**

ప్రస్తుతం దసరా సీజన్ ప్రారంభమైనప్పటికీ గతంలో కనిపించిన సందడి గంగా, నారాయణరెడ్డి కాంప్లెక్సుల్లో కనిపించడం లేదని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. పండుగకు ముందే దుకాణాల వద్ద రద్దీ పెరగాల్సి ఉండగా, చాలాచోట్ల కస్టమర్ల కోసం దుకాణదారులు ఎదురుచూస్తున్న వాపోతున్నారు.

**అద్దెలు.. కరెంటు బిల్లులు.. సిబ్బంది జీతాలు**

గిరాకీ తగ్గినా దుకాణాల నిర్వహణ ఖర్చులు మాత్రం తగ్గడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. నెలనెలా అద్దె, విద్యుత్ బిల్లులు, సిబ్బంది జీతాలు, ఇతర నిర్వహణ ఖర్చులు భరించాల్సి వస్తోందని పేర్కొంటున్నారు. ఆదాయం తగ్గిపోతున్నా ఖర్చులు యథాతథంగా ఉండటంతో చిన్న వ్యాపారులపై ఆర్థిక భారం పెరుగుతోందని అంటున్నారు. లక్షల్లో అడ్వాన్సు చెల్లించి దుకాణాలు తీసుకున్న తమకు ఇప్పుడు వ్యాపారం కొనసాగించాలా.. దుకాణాలు ఖాళీ చేయాలా అనే పరిస్థితి ఏర్పడుతోందని కొందరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పోటాపోటీగా కార్పొరేట్ మాల్స్**

దసరా సీజన్ను లక్ష్యంగా చేసుకుని నిర్మల్ మరిన్ని పెద్ద షాపింగ్ మాల్స్ రాబోతుండటంతో పాత మార్కెట్ వ్యాపారుల్లో ఆందోళన మరింత పెరుగుతోంది. అక్టోబర్ 1న చెన్నై, చందన బ్రదర్స్ షాపింగ్ మాల్స్ ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని ప్రచారం జరుగుతోంది. పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లోనూ కొద్ది రోజులుగా భారీ స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆటోలు, భారీ హోర్డింగులు, ఇతర ప్రచార మార్గాల ద్వారా వినియోగదారులను ఆకట్టుకునే ప్రయత్నాలు సాగుతున్నాయి. మరోవైపు మాంగల్య షాపింగ్ మాల్ కూడా దసరా సీజన్లో ప్రారంభానికి సిద్ధమవుతున్నట్లు వ్యాపార వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఉన్న మాల్స్కు తోడు కొత్త కార్పొరేట్ షాపింగ్ అందుబాటులోకి వస్తే నిర్మల్ వస్త్ర వ్యాపార రంగంలో పోటీ మరింత పెరగనుంది.

**చిన్న వ్యాపారులకు సవాల్**

ఒకప్పుడు పండుగలొస్తే వేలాది అడుగులతో సందడిగా మారిన గంగా కాంప్లెక్స్, నారాయణరెడ్డి కాంప్లెక్సు ఇప్పుడు గిరాకీ కోసం ఎదురుచూస్తున్నాయి. మారుతున్న వాణిజ్య పరిస్థితులకు అనుగుణంగా చిన్న వ్యాపారులు కూడా తమ వ్యాపార విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. వినియోగదారులను ఆకట్టుకునేందుకు కొత్త ఆఫర్లు, మెరుగైన సేవలు, ఆధునిక మార్కెటింగ్ విధానాలను అనుసరించాల్సిన పరిస్థితి నెలకొంది.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి:





**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి, అక్టోబర్ 2 :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా నూతన కార్యవర్గాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్ర వారం తన స్వగృహంలో సన్మానించి అభినందించారు.ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ పేద ప్రజల ఆరోగ్యం పట్ల వరదాయినిగా పనిచేస్తుందని అనేక అత్యవసర సమయాలలో రెడ్ క్రాస్ సంస్థ చూపిన చొరవ అభినందనీయమన్నారు.మానవ సేవయే మాధవ సేవా, రక్తదానం....మహాదానం నినాదాలతో ప్రజలకు రెడ్ క్రాస్ సొసైటీ మరిన్ని సేవలు అందించాలని మాజీ మంత్రి ఆకాంక్షించారు. సన్మానం అందుకున్న వారిలో చైర్మెన్ అమరేందర్, వైస్ చైర్మన్ డా క్టర్ ప్రియాంక, కోశాధికారి సి. జి.విష్ణువర్ధన్, ఎం.సి సభ్యులు వేముల.అమరేందర్, కృష్ణ ఉన్నారు.

బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు...

వనపర్తి పట్టణంలో బీ ఆర్ ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యం లో శుక్ర వారం ఘనంగా మహాత్మా గాంధీ జయంతి చేశారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా,పట్టణ అధ్యక్షులు గట్టు యాదవ్,వాకిటి శ్రీధర్ పలుస రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్రం సాధించిన జాతిపిత మహాత్మా గాంధీ అని వారు కొనియాడారు. అహింసా,శాంతి,స్వచ్ఛత, గ్రామస్వరాజ్యం ఆశయాల కోసం జీవితాంతం గాంధీ పరితపించారన్నారు . వారి ఆశయాల అనుగుణంగా తెలంగాణ జాతిపిత కె.సి.ఆర్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన తీసుకొచ్చి గ్రామ స్వరాజ్యం సాధించారని వారు కొనియాడారు.మహాత్మా గాంధీ ఆశయాలు ఆచరించడం మన బాధ్యతని, వారి ఆశయ సాధనకు కృషిచెద్దామని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్ పలుస.రమేష్,గౌడ్ నందిమల్ల అశోక్, రఘుపతి రెడ్డి, పలుసశంకర్ గౌడ్, వెంకట్ సాగర్, సూర్యవంశం.గిరి, నీలస్వామి,గౌడ్ నాయక్,మోహన్ . బి.లక్ష్మయ్య, గంధం.పరంజ్యోతి తదితరులు ఉన్నారు.

# కారేపల్లి గిరిజన సంఘం మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**రంజిత్ నాయక్ గౌరవ అధ్యక్షుడిగా.. బన్సీలాల్ నాయక్ అధ్యక్షుడిగా, శోభన్ నాయక్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక**



**కారేపల్లి, అక్టోబర్ 2 (లోకల్ గైడ్ న్యూస్):** తెలంగాణ గిరిజన సంఘం కారేపల్లి మండల మహాసభ కారేపల్లి భాగం రామ నర్సయ్య భవన్‌లో అజ్మీర శోభన్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభలో 15 మందితో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా గాదేపాడు సర్పంచ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు భూక్యా రంజిత్ నాయక్, అధ్యక్షుడిగా ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోతు బన్సీలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర శోభన్ నాయక్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా రామచంద్ర నాయక్, భూక్యా తోప్య నాయక్, ఉపాధ్యక్షులుగా భూక్యా రాంబాబు, ధరావత్ వినోద్ కుమార్, వాంకుడోత్ దళ్ సింగ్ నాయక్ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా కేలోత్ రవి నాయక్, మాళోత్ బాలు నాయక్, భూక్యా రమేష్, ధరావత్ రవికుమార్, కమిటీ సభ్యులుగా బానోత్ శ్రీను, బాలు తదితరులు ఎన్నికయ్యారు.

గిరిజన సమస్యలపై పలు తీర్మానాలు

మహాసభలో కారేపల్లి మండల గిరిజనుల సమస్యలపై విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు. గిరిజన తండాల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించి సొంత పంచాయతీ భవనాలు నిర్మించాలని, కారేపల్లి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి నిర్మించాలని కోరారు. మానిచారం లేదా చీమలపాడు ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని తీర్మానించారు. పోడు రైతులకు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా విద్యుత్ సౌకర్యం, బోర్లు మంజూరు చేయాలని, అటవీశాఖ నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. నిరుద్యోగ గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని తీర్మానించారు. కారేపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం ఒక ఎకరం భూమి కేటాయించాలని, ఖమ్మంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయాలని కోరారు. కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులను క్రమబ ద్ధీకరించాలని, ఆశ్రమ పాఠశాలలు, గిరిజన తండాల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ఉద్యోగులకు రిజర్వేషన్‌లో పదోన్నతులు కల్పించాలని, గిరిజన పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని మహాసభ తీర్మానించింది. మహాసభ ఆమోదించిన తీర్మానాలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్ చేసిందని భూక్యా వీరభద్రం తెలిపారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# మహాత్ముడి ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

### జాతిపితకు ఘనంగా నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ సుదర్శన్ రెడ్డిలి



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 2( లోకల్ గైడ్) :** సత్యం, అహింసలను ఆయుధాలుగా మలిచి దేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ సేవలు చిరస్మరణీయమని ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి కొనియాడారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని శేరిగూడ చౌరస్తాలోని గాంధీజీ విగ్రహానికి బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు అల్వాల్ వెంకట్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎలాంటి ఆయుధాలు లేకుండా కేవలం శాంతి, అహింసా మార్గాల్లో బ్రిటిష్ పాలకులను గడగడ లాడించిన మహనీయుడు గాంధీజీ అని పేర్కొన్నారు. ప్రజల్లో ఐక్యత, సమానత్వం, సోదరభావాలను పెంపొందించి దేశ ప్రజలందరినీ ఉద్యమం వైపు నడిపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మహాత్ముడు చూపిన శాంతియుత పోరాట పంథా, ప్రజాస్వామ్య విలువలు నేటి తరానికి ఎంతగానో స్ఫూర్తిదాయకమని చెప్పారు. గాంధీజీ ఆశయాలను నిత్య జీవితంలో ఆచరించినప్పుడే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని, సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొని గాంధీజీకి ఘనంగా నివాళులు అర్పించారు.

## గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కూచాడి శ్రీహరిరావు



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 2 (నిర్మల్) :** నిర్మల్: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఈరోజు నిర్మల్ పట్టణంలోని గాంధీ పార్కులో గాంధీజీ విగ్రహానికి నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు గారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో అహింస, సత్యాగ్రహం వంటి మార్గాల ద్వారా కీలక పాత్ర పోషించారని అన్నారు. సత్యం, అహింస, శాంతి, ఐక్యత వంటి గాంధీజీ ఆశయాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు,మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీకి బిజెపి ఘన నివాళి



**నారాయణపేట అక్టోబర్ 2 :** నారాయణపేట జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించు కుని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ఎంపీ డీకే అరుణ బిజెపి నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ఆయన చూపిన సత్యం, అహింసల మార్గం ప్రపంచానికే ఆదర్శమన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసు కుని, దేశ ప్రగతిలో భాగ స్వాములు కావాలని తెలిపారు. గాంధీజీ కల లుగన్న స్వచ్ఛ భారత్, గ్రామీణ వికాసం సాధించేదుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి, పగుడాకుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,మున్సిపల్ చైర్పన్ శ్వేత, వైస్ చైర్పన్ మంజుల,తిరుపతి రెడ్డి, లక్ష్మీ శ్యామ్ సుందర్, కౌన్సిలర్ సత్య రఘుపాల్, రఘువీర్, వెంకట్రాము లు,వినోద్,శంకర్,స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించా లని ఎంపీకి కాకర్ల విజ్ఞప్తి



**నారాయణపేట అక్టోబర్ 2 :** నారాయణపేట పట్టణంలో ని మూడో వార్డులో నెలకొ న్న సమస్యలను పరిష్కరిం చాలని ఎంపీ డీకే అరుణ ను వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ విజ్ఞప్తి చేశారు . శుక్రవారం నారా యణపేట జిల్లా కేంద్రంలోని మూడో వార్డులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం మూడో వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ ఎంపీ డీకే అరుణను శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె ఎంపీ డీకే అరుణమ్మకు వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ సమస్యల పరిష్కారం కోసం నిధులను కేటాయించాలని కోరారు. ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే మీ వార్డు అభివృద్ధి కోసం నిధు లను మంజూరు చేయిస్తా ని ఆ నిధుల ద్వారా వార్డు లో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఇందుకు వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ ఎంపీ డీకే అరుణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేత వైస్ చైర్ పర్సన్ మంజుల బిజెపి నాయకులు రతన్ పాండు రెడ్డి సత్య యాదవ్ శ్రీనివాసులు పోషల్ వినోద్ జి ఆర్ రెడ్డి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీఆశయాలు కొనసాగిద్దాం

### పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు యాద్గిర్ జనార్దన్ రెడ్డి



నారాయణపేట అక్టోబర్ 2: మహాత్మా గాంధీజయంతిని పురస్కరించుకొని నారాయ ణపేట జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పి ఆర్ టి యు టి ఎస్ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భం గా జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షిస్తూనే ఉపాధ్యాయ సమస్యల సాధనకు సంఘం కృషి చేస్తుందని అన్నారు. రాబోయే కాలం లో గాంధీ చూపిన మార్గం లో ఉద్యమించి కాంట్రిబ్యూ టర్ పెన్షన్స్ స్కీం విధానా న్ని రద్దు పరచడానికి, అదేవిధంగా ఆర్థిక ప్రయోజ నాలైనా పిఆర్సి సాధనకు కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఏం రఘువీర్ నారాయణపేట దామరగిద్ద ఉట్కూర్ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జనార్ధన్ జహీరుద్దీన్ సత్యనారాయ ణ రెడ్డి రమేష్ నరసింహా రెడ్డి రాష్ట్ర జిల్లా బాధ్యులు శంభు లింగం ప్రకాష్ నరేష్ కుమార్ ఫజల్ విజయ్ కుమార్ బాలాజీ అరవింద్ గోపాలకృష్ణ సాయప్ప ఆంజనేయులు అశోక్ శ్రీనివాస్ అమృతు తిప్పన్న సుదర్శన్ హిమనుష శశిధర్ భాస్కర్ సాదిక్ అధిక సంఖ్య లో ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# మహాత్మునికి ఘనమైన నివాళులు

అహిస్సా , సత్యం ,శాంతి , ప్రేమ దయతో ప్రపంచ ,మహాను భావుడయ్యాడు..
బైరశీపల్లి గ్రామంలో జాతిపిత గాంధీ జీ జన్మదిన వేడుకలు..
మహాత్మా గాంధీ 157 వ జయంతిని నిర్వహించిన సర్పంచ్ పెద్దింటి జంగమ్మ -శ్రీకాంత్
ఉపసర్పంచ్ కుంట్లోళ్ళ నరేష్..





**లోకల్ గైడ్ న్యూస్ 02 కొందుర్గ్ :** ప్రపంచ శాంతి దూత సత్యం ధర్మం ఆహిస పరమో ధర్మహః అని చాటి చూపిన మహానేత మన జాతి పితా. మహాత్మా గాంధీ.. నేడు. ఆయన పుట్టిన రోజు ను. యావత్ భారత దేశంలో పండగ దినం,.రక్తం చెందకుండా దేశ స్వాతంత్ర్యాన్ని సాధించాలని భారత దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చిబ్రిటిష్ ,ప్రభుత్వం ను గడ,గడ లాడించి ఓడించిన మహోన్నతమైన నేత గాంధీ జీ ,, నేడు దేశ్యం మొత్తం ఆయనకు ఘనంగా నివాళులు అర్పిస్తోంది అదే విధంగా రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలంలోని బైరశీపల్లి గ్రామంలో పాలక వర్గం ప్రత్యేక గ్రామ సబ సమావేశం ఏర్పాటు చేసి జాతి పితా గాంధీ జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి సమరించుకున్నారు అనంతరం గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేశారు వికసిత్ భారత్ రాంజీ గ్రామ్ స్వరాజ్ యోజన ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం గ్రామ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని సెక్రటరీ ,తెలిపారు ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ పెద్దింటి జంగమ్మ-- శ్రీకాంత్ ,ఉపసర్పంచ్ కుంట్లోళ్ళ నరేష్ మాట్లాడుతూ తన జీవితాన్నే భారత జాతికి అంకితం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ జీ మహాత్మ గాంధీ అంటే మనిషి మాత్రమే కాదు. శాంతి, సహనం, ఓర్పు తో కూడ యుద్ధం చేసి గెలవచ్చు అని నేర్పిన మహనీయుడు గాంధీ.భారత స్వాతంత్ర్య ఉద్యమం: 1915లో భారత్‌కు తిరిగి వచ్చి భారత జాతీయ కాంగ్రెస్‌లో కీలక నాయకుడిగా ఎదిగారు. ఉద్యమాలు చంపారన్ సత్యాగ్రహం 1917ఉప్పు సత్యాగ్రహం , దండి యాత్ర 1930 - 400 కి.మీ. పాదయాత్ర)క్విట్ ఇండియా ఉద్యమం 1942స్థాపించిన సంస్థలు: సబర్మతి ఆశ్రమం, సేవాగ్రామ్, నటాన్ ఇండియన్ కాంగ్రెస్ వంటివి స్థాపించి చివరకు దేశ ద్రోహుల చేతిలో కాల్చి చంబడ్డద్దాడని వారు తెలిపారు ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దింటి జంగమ్మ శ్రీకాంత్, ఉపసర్పంచ్ కుంట్లోళ్ళ నరేష్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, బి ఎల్ ఓవినోద,,సెక్రటరీ,ఝాన్సీ, వార్డ్ సభ్యులు కంటే మల్లేష్, బావి భీమమ్మనర్సింలు,,మంజుల ,రమేష్,కృష్ణ,నవనీత ,కృష్ణ, జంగీర్, ఫీల్డ్ అసిస్టెన్స్ బాలయ్య , సురేష్,చంద్రయ్య ,మహిళా సంఘం సభ్యులుఇంకా గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి

### నీటి సంరక్షణ, పారిశు ద్ధ్యం, ఉపాధి హామీపై అవగాహన కల్పించాలి.

### జిల్లా కలెక్టర్ ప్రియాంక.






**నారాయణపేట అక్టోబర్ 2:** ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. మహాత్మా గాంధీ జయంతి ని పురస్కరించుకుని నారా యణపేట మండలం జాజా పూర్ గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణ లో గ్రామ సర్పంచ్ సంగీత అధ్యక్షతన వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్ (వీబీజీ రామ్ జీ) ప్రత్యేక గ్రామస భను శుక్రవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజర య్యారు.ముందుగా పాఠ శాల ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి, చిత్ర పటానికి సర్పంచ్ సంగీత తో కలిసి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం గ్రామ సామాజిక చిత్రపటం (సోషల్ మ్యాప్), గ్రామంలో ని వనరుల చిత్రపటాన్ని పరిశీలించారు. వీబీజీ రామ్ జీ పథకం ఇంజినీ రింగ్ కన్సల్టెంట్ ఇన్‌చార్జి రాజు గ్రామంలోని వనరు లు, శివారు ప్రాంతాలకు సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించి న గ్రామసభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాభి వృద్ధి ప్రణాళికలో భాగంగా రూపొందించిన సోషల్ మ్యాప్, వనరుల మ్యాప్ ద్వారా గ్రామంలో అందుబా టులో ఉన్న వనరులను గుర్తించి, భవిష్యత్ అవస రాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళిక రూపొం దించుకోవచ్చన్నారు.ప్రతి గ్రామపంచాయతీలో ఏళ్ల తరబడి ఒకే తరహా పనులను చేపట్టకుండా, గ్రామ అవసరాలు, అందు బాటులో ఉన్న వనరులు, భవిష్యత్ అవసరాలను గుర్తించి అభివృద్ధి పనుల ను ప్రణాళికాబద్ధంగా చేప ట్టాలని సూచించారు.

నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరీ బాధ్యత

నీటి సంరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరించా లని కలెక్టర్ సూచించారు. ఇంటికి వచ్చే వర్షపు నీటిని సంరక్షించడం, నీటిని పొదుపుగా వినియోగించ డం వంటి చర్యలను ప్రజ లు అలవర్చుకోవాలన్నారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగ స్వామ్యం అత్యంత కీలక మన్నారు. తడి, పొడి చెత్త తో పాటు ఇతర వ్యర్థాలను నిబంధనల ప్రకారం వేరు చేసి, సక్రమంగా నిర్వహించే లా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పరిశుభ్రత కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాల్సిన సామాజిక బాధ్యత అని తెలిపారు.ఉపాధి హామీ పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలి వీబీజీ రామ్ జీ, ఉపాధి హామీ పథకాల కింద గ్రామంలో చేపట్టగల పను లపై ప్రజలకు పూర్తి స్థాయి లో అవగాహన కల్పించాల ని జిల్లా కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు. గ్రామపం చాయతీ అధికారులు, సిబ్బందికి మాత్రమే సమాచారం పరిమితం కాకుండా, గ్రామంలోని ప్రతి కుటుంబానికి పథకాల ద్వారా చేపట్టగల పనులపై వివరాలు తెలియజేయా లన్నారు.నీటి సంరక్షణ, గ్రామ మౌలిక వసతులు, అవసరమైన భవనాలు, రహదారులు తదితర అభివృద్ధి పనులను ప్రభు త్వ పథకాల ద్వారా ప్రణాళి కాబద్ధంగా చేపట్టాలని సూచించారు. అవసరమైన కూలీలను సమీకరించి ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి దోహదపడేలా చర్యలు తీసుకోవాలన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామాలే ముందుండాలి

ప్రతి గ్రామపంచాయతీని బాల్య వివాహాల రహిత గ్రామపంచాయతీగా తీర్చి దిద్దేందుకు ప్రజలంతా సమ ష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. బాల్య వివాహాల నివారణ లో గ్రామ పెద్దలు, ప్రజాప్రతి నిధులు, తల్లిదండ్రులు, యువత కీలక పాత్ర పోషిం చాలన్నారు.18 సంవత్స రాలు నిండని బాలికలకు వివాహం చేయడం చట్టవి రుద్ధమని, బాల్య వివాహాల వల్ల బాలికల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడు తుందని తెలిపారు. గ్రామం లో ఎక్కడైనా బాల్య వివా హం జరుగుతున్నట్లు సమా చారం అందితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచిం చారు. బాల్య వివాహాలను అడ్డుకునేందుకు చట్టపరమై న చర్యలు తీసుకుంటామ ని స్పష్టం చేశారు. జాజా పూర్ గ్రామం ఇప్పటికే పాఠశాల నిర్వహణ, పరి శుభ్రత, విద్యా ఫలితాలు, ఎఫ్ఎల్ఎన్ తదితర అంశా ల్లో ముందంజలో ఉందని జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో నీటి సంరక్ష ణ, గ్రామాభివృద్ధి, బాల్య వివాహాల నిర్మూలనలోనూ జాజాపూర్ గ్రామం ఆదర్శం గా నిలవాలని ఆకాంక్షించా రు.గ్రామసభను సమర్థవం తంగా నిర్వహించిన సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ సిబ్బంది, ప్రజలు, సంబంధి త శాఖల అధికారులను కలెక్టర్ అభినందించారు.

అనంతరం నీటి సంరక్షణ, స్వచ్ఛత, బాల్య వివాహాల నివారణపై సామూహిక ప్రతిజ్ఞ చేశారు. జాజాపూర్ గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా ప్రకటిస్తూ గ్రామసభలో తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్, డీఆర్డీఓ వెంకట్ రాములు, డీడబ్ల్యూఓ రాజేందర్ గౌడ్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్/జిల్లా నోడల్ అధికారి యాదయ్య, ఎంపీఓ బాలా జీ, ఉప సర్పంచ్ లక్ష్మణ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:1.సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్,2.గాంధీకి నివాళి అర్పించిన కలెక్టర్

# గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర, దేశాభివృద్ధి సాధ్యం

### ప్రజలకు సేవలందిస్తున్న ఆశా, అంగన్‌వాడీ, ఆర్ పీలు, మహిళాసంఘాల సేవలుఅభినందనీయం.

### ఎంపీ డీకే అరుణ, జిల్లా కలెక్టర్ ప్రియాంక.




**నారాయణపేట అక్టోబర్ 2 :** ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్న ఆశా వర్క ర్లు, అంగన్‌వాడీ టీచర్లు, అంగన్‌వాడీ ఆయాలు, ఆర్‌పీలు, మహిళా సంఘా ల ప్రతినిధుల సేవలు అభి నందనీయమని పాలమూ రు పార్లమెంట్ సభ్యురాలు, తమిళ నాడు రాష్ట్ర బీజేపీ సహ ఇంచార్జీ డీ కే అరుణ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్స రాల ప్రజా సేవా -ప్రజల సేవ ద్వారా దేశ సేవా సేవా సంకల్ప అభియాన్ కార్యక్ర మంలో భాగంగా శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ గార్డెన్స్ లో అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, ఆర్పిల కు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ఎంపీ డీకే అరుణ, జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని, సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్యం, పోషకాహారం, టీకాలు, పారిశుధ్యంపై అవగాహన కల్పించడంలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషి స్తున్నారని తెలిపారు. గర్భిణి ఆరోగ్యంగా ఉంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం గా ఉంటుందని, చిన్నారు లకు బాల్య దశ నుంచే పోషకాహారం, ఆరోగ్యం, విద్యపై శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించ డంతో పాటు ప్రాథమిక విద్య, ఆటల ద్వారా అభ్యసనకు అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తున్న సిబ్బంది సేవలను అభినం దించారు. ప్రతి కుటుంబం తమ పిల్లలను పాఠశాల లకు పంపించి నాణ్యమైన విద్య అందించేలా తల్లిదం డ్రుల్లో అవగాహన పెరగడం సమాజంలో వచ్చిన సాను కూల మార్పుకు నిదర్శనమ న్నారు.మహాత్మాగాంధీ కల లుగన్న గ్రామ స్వరాజ్య సాధనలో పారిశుధ్యం, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి గ్రామంలో పరిశుభ్రమై న వాతావరణాన్ని కల్పిం చేందుకు ప్రజలు, అధికారు లు, ప్రజాప్రతినిధులు సమ న్వయంతో పనిచేయాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపా రు.మహిళా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక అవగాహన కల్పిస్తూ, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ఆర్‌పీలు, సంబంధిత సిబ్బంది చేస్తు న్న కృషిని అభినందించా రు.ప్రతి మహిళ ఆర్థికంగా స్వావలంబన సాధించి, ఆత్మవిశ్వాసంతో కుటుంబా న్ని ఉన్నత స్థితికి తీసుకెళ్లేలా ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజ నాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా క్షేత్రస్థా యిలో అవగాహన కల్పిం చాలని సూచించారు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది తమ వేతనాలు, ఇతర సమస్యలను కార్య క్రమంలో ప్రస్తావించగా, వారి సమస్యలను ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లి పరి ష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు లో ఆశా వర్కర్లు, అంగన్ వాడీ సిబ్బంది, ఆర్‌పీలు, బూత్ లెవల్ అధికారులు తదితరులు కీలకంగా పని చేస్తున్నారని, వారికి అప్ప గించిన బాధ్యతలను సమ ర్థవంతంగా నిర్వహిస్తు న్నందుకు అభినందనలు తెలిపారు. మహాత్మా గాంధీ జయంతి రోజున అంగన్ వాడీ టీచర్లు, ఆశా కార్య కర్తలు, ఆర్పి లను సన్మా నించడం జరుగుతుందని ఆమె తెలిపారు.గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీ అరుణ పేర్కొన్నారు. 'వికసిత్ భారత్--2047' లక్ష్య సాధనలో ప్రతి ఒక్క రూ భాగస్వాములు కావా లని పిలుపునిచ్చారు. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, రైతుల సంక్షే మం, పట్టణాభివృద్ధి తది తర రంగాల్లో సమష్టిగా కృషి చేయాలని ఎంపీ కోరారు.




గ్రామీణాభివృద్ధిలో అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తల పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ ప్రియాంక.

గాంధీ జయంతి సందర్భం గా అంగన్‌వాడీ కార్యక ర్తలు, ఆశా కార్యకర్తలు తదితర మహిళా క్షేత్ర స్థాయి సిబ్బందిని సన్మాన కార్యక్రమానికి హాజరైన ఎంపీ డీకే అరుణ మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్త లకు ముందుగా కలెక్టర్ ప్రియాంక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకా రం కావాలంటే గ్రామాల అభివృద్ధి అత్యంత కీలకమ ని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందు తుందని ఆమెపేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలు క్షేత్రస్థాయిలో ప్రజ లకు చేరడంలో అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలు, ఇతర ఫ్రంట్‌లైన్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజలకు ప్రభు త్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు వాటి ప్రయోజనాలను అర్హులకు అందించడంలో వారి సేవ లు ఎంతో విలువైనవని అన్నారు.ఆశా కార్యకర్తలు గర్భిణీ మహిళలకు నిరంత రం ఆరోగ్య సేవలు, వైద్య సలహాలు అందిస్తూ ప్రస వానికి ముందస్తు ప్రణాళిక, ఆరోగ్య పరిరక్షణపై అవగా హన కల్పిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు మహిళలు, చిన్నారులకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవ డంతో పాటు ఆరోగ్యకర మైన ఆహారం, పోషకాహా రంపై అవగాహన కల్పిస్తు న్నారని తెలిపారు. భవిష్యత్ తరాల ఆరోగ్యం, సంక్షేమం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది సేవలతో ముడి పడి ఉందని కలెక్టర్ అన్నా రు. మహిళలు, పిల్లల ఆరోగ్యం, పోషణ,సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. అదేవిధంగా బాల్య వివా హాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. నారా యణపేట జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించా రు. బాల్య వివాహాల నివా రణకు సంబంధించిన అవ గాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వ హించాలని అన్నారు. నారాయణపేట జిల్లాను రాష్ట్రంలో అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారు లు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచే యాలని కలెక్టర్ కోరారు. జిల్లాకు అవసరమైన వన రులు, సౌకర్యాల కల్పనకు ప్రజాప్రతినిధుల సహకారం కొనసాగాలని ఆకాంక్షించా రు.మహిళల సమస్యలను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కా రానికి సమన్వయంతో కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.అనంతరం ప్రజలకు నిరంతరం సేవలం దిస్తున్న ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆర్‌పీలు, మహిళా సంఘాల ప్రతి నిధులను జిల్లా కలెక్టర్ ప్రియాంక తో కలిసి ఎంపీ డీకే అరుణ ఘనంగా శాలువాలతోసన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్,జిల్లా మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్,డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ సిద్ధప్ప, బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు విమల, బీజేపీ ఓ బీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘు రామయ్య గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల వినోద్ ,మండల అధ్యక్షులు జ్యోతి,కౌన్సిలర్ లు, బీజేపీ రాష్ట్ర, జిల్లా పార్టీల ముఖ్య బాధ్యులు,నాయకులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


# గాంధీజీ ఆశయ అడుగుజాడల్లో నడవాలి

### పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రిటైర్డ్ ఉద్యోగులు




**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అశ్వారావుపేటలోని గాంధీ బొమ్మ సెంటర్లో పాత కూడలి వద్ద మండల పెన్షనర్ల సంఘం మరియు గ్రంథాలయ పాఠకుల అధ్యర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ ఫకీర్, యూనిట్ అధ్యక్షులు జి రాజేంద్ర కుమార్, కార్యదర్శి యు వై సుబ్రహ్మణ్యం, గ్రంథాలయ ప్రధాన పాఠకులు పాలవంశ వైకుంఠరావు, పి లక్షీనర్సు గౌడ్ తదితరులు పాల్గొని గాంధీ మహాత్మునికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రపంచానికి చాటిన మహాత్మా గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ అదర్యంగా తీసుకోవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## మొట్లగూడెంలో గాంధీ జయంతి.. ఉపాధి పనులకు శ్రీకారం

### సర్పంచ్ పొడుగు పెంటయ్య ఆధ్వర్యంలో వేడుకలు.. గ్రామసభలో వీబీజీ రాంజీ పనులపై చర్చ






**కారేపల్లి, అక్టోబర్ 2 (లోకల్ గైడ్ న్యూస్):** మొట్లగూడెం గ్రామపంచాయతీలో గాంధీ జయంతి వేడుకలను సర్పంచ్ పొడుగు పెంటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామాభివృద్ధి, ప్రజా అవసరాలతో పాటు వీబీజీ రాంజీ పథకం ద్వారా చేపట్టనున్న ఉపాధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొడుగు పెంటయ్య మాట్లాడుతూ గాంధీజీ ఆశయాల్లో స్వచ్ఛతకు ప్రత్యేక స్థానం ఉందని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని గ్రామస్థుల భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అనంతరం ఉపాధి హామీ పనులకు సంబంధించి గ్రామ ప్రజల నుంచి వివిధ అభివృద్ధి పనులకు దరఖాస్తులు స్వీకరించారు. ముఖ్యంగా ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, పొలాలకు వెళ్లే రహదారులతో పాటు ఇతర అవసరమైన పనులకు సంబంధించిన దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాటి రామారావు, పంచాయతీ కార్యదర్శి యలమద్ది మహేష్, 6వ వార్డు సభ్యురాలు సాగబోయిన యశోద, పంచాయతీ వర్కర్లు అనిల్, వీరేందర్, వాంకుడోత్ సతీష్, సురబాక సురేందర్, భారతి, అనిల్, వెంకటేశ్వర్లు, అలివేలు, ఉండం అశ్విని, హాస్పిటల్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేరుపల్లిలో ఉపాధి పనులకు దరఖాస్తుల వెల్లువ!

### గాంధీ జయంతి సందర్భంగా సర్పంచ్ బానోత్ పద్మావతివీరభద్రం ఆధ్వర్యంలో గ్రామసభ.. అభివృద్ధి పనులకు ప్రజల ప్రతిపాదనలు




**కారేపల్లి, అక్టోబర్ 2 (లోకల్ గైడ్ న్యూస్):** పేరుపల్లి గ్రామపంచాయతీలో గాంధీ జయంతి వేడుకలను సర్పంచ్ బానోత్ పద్మావతివీరభద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం వీబీజీ రాంజీ (ఉపాధి హామీ పథకం)లో భాగంగా గ్రామసభ నిర్వహించారు. గ్రామసభకు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై గ్రామాభివృద్ధికి అవసరమైన పనుల కోసం దరఖాస్తులు అందించారు. వ్యవసాయ చేనులకు వెళ్లే రహదారులు, ఇంకుడు గుంతలు, చెక్డ్యామ్లు తదితర పనులకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. గ్రామ అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తామని సర్పంచ్ బానోత్ పద్మావతివీరభద్రం తెలిపారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మదనపల్లి రాజేశ్వరి, దారావత్ లక్ష్మణ్, ఎండి మౌలాలి, వీరభద్రు, గ్రామ పెద్దలు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, సత్తిరెడ్డి, కిలారి వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంచివారి గుండెల్లో చిరస్మరణీయుడు మహాత్ముడు

### ఉన్మాదుల విమర్శలతో గాంధీజీ కీర్తి తగ్గదు

### ఆయన చూపిన బాటలోనే పయనిద్దాం: బీఆర్ఎస్ నేతల పిలుపు

### అశ్వారావుపేటలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** దేశానికి స్వాతంత్రాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ మంచి మనసున్న ప్రతి ఒక్కరి గుండెల్లో ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతారని బీఆర్ఎస్ మాజీ టౌన్ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణం పేర్కొన్నారు. కొందరు ఉన్మాదులు చేసే విమర్శలు గాంధీజీ ఔన్నత్యాన్ని ఏమాత్రం తగ్గించలేవని ఆయన స్పష్టం చేశారు. ?జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కౌన్సిలర్ ఉదయజ్యోతి, నాయకురాలు కాసాని పద్మ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో యావత్ జాతిని ఒక్కతాటిపైకి నడిపించి శాంతియుత మార్గంలో స్వాతంత్రాన్ని సాధించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఆయన బోధించిన సత్యం, అహింస, శాంతి మార్గాలే సమాజానికి శ్రీరామరక్ష అని, గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జుజ్జూరపు శ్రీరామ్మూర్తి, ఆరేపల్లి గోవిందు, సౌజన్య, మాజీ యువజన విభాగం అధ్యక్షుడు మోటూరి మోహన్, శెట్టిపల్లి రఘురాం, వెంకన్న, గంగ, ఉమేష్, శివలతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 4న అంబేద్కర్ యువజన సంఘం గోల్డెన్ జూబ్లీ సన్నాహక సమావేశం.

### రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుపాక ఎల్లయ్య...వెల్లడి




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్02(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ, అంబేద్కర్ యువజన సంఘం ప్రారంభించి 50 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ఈనెల నాలుగో తారీఖున హనుమకొండ పబ్లిక్ గార్డెన్లోని నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో సన్నహాకా సమావేశం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుపాక ఎల్లయ్య తెలిపారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధుపాక ఎల్లయ్య మాట్లాడుతూ 1976లో ఏర్పడిన ఈ సంఘం 2026 వరకు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలు జరుపుటకు సన్నాక సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా సంఘం నాయకులు గ్రామస్థాయిలో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు చేసే నాయకులు అంబేద్కర్ వాదులు అంబేద్కర్ అభిమానులు మహిళలు కార్మికులు విద్యార్థులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలుట్ల రవీందర్, బూజు కొండ్ల శ్రీనివాస్,మంత్రి చాణక్య, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ నియోజకవర్గంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**నారాయణపేట అక్టోబర్ 2 :** నారాయణపేట జిల్లా మక్త ల్ నియోజకవర్గంలోని మక్తల్ మున్సిపాలిటీతో పాటు కృష్ణ మండలం హిందూపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా మక్తల్ నియోజకవ ర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనం తరం గాంధీజీ దేశానికి చేసిన సేవలను, స్వాతం త్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడు తూలి మహాత్మా గాంధీజీ భారత స్వాతంత్ర్య ఉద్య మంలో చూపిన మార్గం దేశ చరిత్రలో చిరస్మరణీయ మని అన్నారు. సత్యం, అహింస, శాంతి అనే సిద్ధాంతాలను ఆయుధాలు గా చేసుకుని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన మహనీయు డు గాంధీజీ అని కొనియా డారు. గాంధీజీ కేవలం స్వాతంత్ర్య సమరయోధు దే కాకుండా, సమాజంలో సమానత్వం, సామరస్యం, పరిశుభ్రత, స్వావలంబన, గ్రామ స్వరాజ్యం వంటి విలువలకు ఎంతో ప్రాధాన్య త ఇచ్చారని తెలిపారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి



కూడా ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. సత్యం, అహింస తో కూడిన గాంధీజీ మార్గం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, ఎలాంటి పరిస్థి తుల్లోనైనా శాంతియుత మార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలనే సందేశాన్ని ఆయన అందిం చారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరిం చినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమ వుతుందని డాక్టర్ మణికం ఠ గౌడ్ అన్నారు. అలాగే దేశ సమగ్రత, ఐక్యత కోసం గాంధీజీ చేసిన కృషిని ప్రతి ఒక్కరూగుర్తుంచుకోవాలని, యువత ఆయన ఆశయా లను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. మహాత్మా గాంధీ జీ చూపిన సత్యం, అహింస, శాంతి, సేవా మార్గాలను ఆదర్శంగా తీసుకుని ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఎండి సోఫీ బాల్ రెడ్డి. ఉమేష్ భీమేష్ పరశురాం ఎల్ భీమేష్ చెన్నకేశవులు బి రాజు పరశురామ్ గౌడ్ ఖానాపూర్ బాలు నరేష్ ఆనంద్ మరియు కృష్ణ మండల జనసేన నాయ కులు మాడి హనుమంతు రమేష్ గాడిపే అంజప్ప చక్రవర్తి శ్రీకాంత్ తరుణ్ లక్ష్మణ్ సామాజిక కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీజీకి ఘనంగా నివాళు లర్పించారు.

# గాంధీ జయంతి సందర్భంగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో అన్నప్రసాద వితరణ

### చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 200 మందికి పైగా అన్నదానం.. సేవా కార్యక్రమానికి డాక్టర్ సౌమ్య అందె, గణేష్ తోట సహకారం

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 2 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్లో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులసహాయకులు,సందర్శకులు,అవసరమైన వారికి అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గాంధీ జయంతిసందర్భంగాసేవాభావాన్ని చాటే విధంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది. కార్యక్రమానికి డాక్టర్ సౌమ్య అందె, గణేష్ తోట ప్రత్యేకంగా సహకరించారు. వారి సహకారంతో అన్నప్రసాద వితరణను విస్తృతంగా నిర్వహించినట్లు నిర్వాహకులుతెలిపారు. కార్యక్రమానికి ముందు చేయూత వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ కే. సుధారాణి ఆధ్వర్యంలోమహాత్మాగాంధీ కినివాళులర్పించారు. అన్నప్రసాద వితరణకు హాజరైన వారందరితో కలిసి గాంధీజీని స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కే. సుధారాణి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, సేవ, మానవతా విలువలను సమాజంలో ఆచరణలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. గాంధీజీ జయంతిని కేవలం ఒక జయంతి వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా మలచాలనే ఉద్దేశంతో అన్నప్రసాద వితరణ చేపట్టినట్లు తెలిపారు. క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులతో పోరాడుతున్న వారికి వైద్య సేవలతో పాటు వారి వెంట ఉండే కుటుంబ సభ్యులకు, సహాయకులకు మానవతా దృక్పథంతో అండగా నిలవడం కూడా సమాజ బాధ్యతగా భావిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఆసుపత్రులకు వచ్చే అనేక మంది ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారికి ఆహారం అందించడం ద్వారా కొంతమేర ఉపశమనం కల్పించవచ్చని తెలిపారు. చేయూత వెల్ఫేర్





సొసైటీ ఆధ్వర్యంలో గతంలోనూ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సేవా కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తూ అవసరమైన వారికి సహాయం అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అన్నదానం కార్యక్రమానికి సహకరించిన డాక్టర్ సౌమ్య అందె, గణేష్ తోటకు చేయూత వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాలకు దాతలు, సామాజిక సేవా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించడం ద్వారా మరింత మందికి ప్రయోజనం కల్పించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. గాంధీ జయంతి రోజున ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం మానవతా విలువలను ప్రతిబింబించింది. రెండు నిమిషాల మౌనం ద్వారా గాంధీజీకి నివాళులర్పించిన అనంతరం అన్నప్రసాదాన్ని పంపిణీ చేయడం ద్వారా ఆయన సేవా స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు కూడా సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. రోగుల ఆరోగ్యం కోసం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుటుంబాలకు, వారితో పాటు ఉంటున్న సహాయకులకు ఆహారం అందించడం ద్వారా చేయూత వెల్ఫేర్ సొసైటీ తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందని నిర్వాహకులు తెలిపారు. గాంధీజీ ఆశయాలైన మానవత, సేవ, సమాజ శ్రేయస్సు దిశగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు, ఆసుపత్రికి వచ్చిన వారు, రోగుల సహాయకులు తదితరులు పాల్గొన్నారు. మొత్తం 200 మందికి పైగా అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# దళిత నాయకుడి ఎదుగుదలను ఓర్వలేకే అక్రమ కేసులు

- తనకు సంబంధం లేని భూ వివాదంలోకి లాగడం వెనుక కుట్ర:
- కరీంపూర్ మాజీ సర్పంచ్ సుందరి అనిల్ ఆగ్రహం
- కాంగ్రెస్ నేతల దిగజారుడు రాజకీయంపై మండిపాటు.. సమగ్ర విచారణకు డిమాండ్

**లోకల్ గైడ్ కోటపల్లి (వికారాబాద్, జిల్లా బ్యూరో) :** తనకు ఎలాంటి సంబంధం లేని భూ వివాదంలోకి లాగి, అక్రమ కేసులు బనాయించి రాజకీయంగా దెబ్బతీయాలని కొందరు కుట్ర చేస్తున్నారని కరీంపూర్ మాజీ సర్పంచ్, మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సుందరి అనిల్ తీవ్రంగా ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఒక దళిత నాయకుడిగా తాను ప్రజాక్షేత్రంలో ఎదుగుతున్న తీరును ఓర్వలేకనే ప్రత్యర్థులు తనపై బూటకపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బూటకపు ఆరోపణలతో నిజాలను మార్చలేరు భూ వివాదానికి సంబంధించి తనపై వస్తున్న ఆరోపణల్లో ఎంతమాత్రం వాస్తవం లేదని సుందరి



అనిల్ స్పష్టం చేశారు. కేవలం రాజకీయ కక్షతోనే తన పేరును ఈ వివాదంలోకి నెడుతున్నారని విమర్శించారు. "బూటకపు ఆరోపణలను పదేపదే ప్రచారం చేసినంత మాత్రాన అవి నిజమైపోతాయా?" అని ఆయన ప్రశ్నించారు. చట్టంపై, న్యాయస్థానాలపై తనకు పూర్తి నమ్మకం ఉందన్నారు. సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు తేల్చాలిఈ వ్యవహారంపై పోలీసు మరియు రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని అనిల్ డిమాండ్ చేశారు. వివాదాస్పద భూమికి సంబంధించిన పత్రాలు, రికార్డులను పరిశీలించడంతో పాటు, ఇందులో ఉన్న సంబంధిత వ్యక్తుల పాత్రను క్షుణ్ణంగా తనిఖీ చేసి నిజానిజాలు తేల్చాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. దిగజారుడు రాజకీయాలు మానుకోవాలిగ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సరికాదని అనిల్ హితవు పలికారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ రాజకీయాలు చేయాలి తప్ప, వ్యక్తిగత కక్షలతో తప్పుడు ఆరోపణలు చేసి ఒక వ్యక్తి ప్రతిష్టను, సమాజంలో అతని గౌరవాన్ని దిగజార్చే ప్రయత్నాలు చేయడం తగదన్నారు. చివరికి న్యాయమే గెలుస్తుందితనపై ఎన్ని కుట్రలు పన్నినా, తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ చివరికి వాస్తవాలే బయటకు వస్తాయని, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని సుందరి అనిల్ ధీమా వ్యక్తం చేశారు. రాజకీయంగా తనను ఎదుర్కోలేకనే ఇటువంటి చౌకబారు ఆరోపణలకు దిగుతున్నారని, ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

## జీడిమెట్ల ఆర్టీసీ డిపో సిబ్బంది మర్యాదపూర్వక భేటీ



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2: (లోకల్ గైడ్ ప్రతినిధి) :** జీడిమెట్ల ఆర్టీసీ డిపోకు చెందిన రాజమౌళి మరియు వారి మిత్ర బృందం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు జాలిగం రాకేష్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆత్మీయంగా మాట్లాడారు. తనను కలిసిన రాజమౌళి, మిత్ర బృందానికి జాలిగం రాకేష్ కృతజ్ఞతలు తెలిపారు. వారి ఆప్యాయత, అభిమానానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారితో కలిసి ఆత్మీయంగా ముచ్చటించారు

## గాంధీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం.

### - మంగ్రాస్‌పల్లిలో ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు.



**లోకల్ గైడ్/బంట్వారం :** జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని బంట్వారం మండలం మంగ్రాస్‌పల్లి గ్రామంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్క పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామస్థులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బక్క పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆదర్శాలను భావితరాలకు అందించాలి.

### అదనపు కలెక్టర్ శ్రీను.



**నారాయణపేట అక్టోబర్ 2 :** మహాత్మాగాంధీ జీవన విధానం, ఆయన ఆచరించి న సత్యం, అహింస, సహ నం, నిరంతర కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్క రించుకుని శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను జ్యోతి ప్రజ్వలన చేసి, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ, ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ త్వరగా ఫలి తాలు సాధించాలని కోరు కుంటున్నారని, అయితే మహాత్మాగాంధీ తన జీవి తంలో ఎప్పుడూ స్వల్ప మార్గాలను ఆశ్రయించ కుండా న్యాయబద్ధమైన మార్గంలో, ఓర్పుతో, నిరంతరం పోరాడారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా చేపట్టిన క్విట్ ఇండియా ఉద్యమం, విదేశీ వస్త్రాల బహిష్కరణ వంటి ఉద్య మాలు ఒక్కరోజులో విజ యవంతం కాలేదని అన్నా రు. గాంధీజీ తాను విశ్వసిం చిన సిద్ధాంతాలకు కట్టుబడి నిరంతరం చేసిన కృషి, ప్రజలను చైతన్యపరిచిన ఫలితంగానే ఆఉద్యమాలు విజయవంతమయ్యాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో అనేక కష్టాలు, జైలు శిక్షలు ఎదురైనా గాంధీజీ తన లక్ష్యాన్ని, సిద్ధాంతాలను విడిచి పెట్టకుండా పోరాటాన్ని కొనసాగించారని తెలి పారు. ఆయన జీవితం నుంచి నేటి యువత స్ఫూర్తి పొందాలని, లక్ష్య సాధనలో ఎదురయ్యే అవరోధాలను అధిగమిస్తూ నిరంతరం కృషి చేస్తే ఆశించిన ఫలితాలను సాధించవచ్చని అన్నారు. నిత్య జీవితంలో ఎదు రయ్యే ఒత్తిళ్లు, సమస్యలు, అవరోధాలను ధైర్యంగా ఎదుర్కొంటూ తమ లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ నిరంతరం శ్రమించాలని అదనపు కలెక్టర్ సూచించారు. మహాత్మాగాంధీ ఆశయా లు, ఆదర్శాలను భావిత రాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, కలెక్టరేట్ ఏఓ అనిల్ కుమార్ , వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

## గాంధీ--శాస్త్రి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయ కం

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట అక్టోబర్ 2 :** జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి, భారత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి 122వ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీసు అధికారులు వారి చిత్రప టాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సత్యం, అహింసను నమ్మి వాటినే ఆయుధాలుగా చేసుకుని భారత స్వాతంత్ర్య ఉద్య మాన్ని ముందుకు నడిపిం చిన మహనీయుడు మహా త్మా గాంధీ అని అన్నారు. ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. గాంధీజీ కలలుగన్న మాదక ద్రవ్యాలు, మద్యపానం లేని సమాజం, మహిళలకు భద్ర తతో కూడిన స్వేచ్ఛ, గ్రామీ ణాభివృద్ధి సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్య తగా కృషి చేయాలని ఎస్పీ సూచించారు. అదేవిధంగా లాల్ బహుదూర్ శాస్త్రి "జై జవాన్--జై కిసాన్" నినాదం తో దేశ రక్షణకు సైనికులు, దేశ ఆహార భద్రతకు రైతు లు అందిస్తున్న సేవలను దేశానికి చాటిచెప్పారని అన్నారు. నిజాయితీ, నిరా డంబరత, దేశభక్తికి ప్రతీక గా నిలిచిన శాస్త్రి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. మహనీయుల జీవితాలు, ఆశయాలను స్మరించుకోవడంతో పాటు వాటిని నిత్య జీవితంలో ఆచరించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ లు మహేష్, నల్లపు లింగయ్య సీఐ లు శివ శంకర్, రామ్ లాల్, భగ వంత్ రెడ్డి, సైదులు, ఆర్ ఐ విజయ్ భాస్కర్, సాయుధ దళ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీకి కాంగ్రెస్ ఘన నివాళి



**నారాయణపేట అక్టోబర్ 2:** మహాత్మా గాంధీ జయం తిని పురస్కరించుకొని నారాయణపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవా రం సీవీఆర్ భవన్‌లో మహాత్మా గాంధీ చిత్రపటా నికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని గాంధీనగర్‌లో ఉన్న మహా త్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకు లు మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి మార్గాలతో స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపించిన మహాత్మా గాంధీ దేశ ప్రజలకుచిరస్మరణీయుడని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సామరస్యం, సేవా మార్గాలు నేటి సమాజానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించడమే గాంధీజీకి అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. సలీం, జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ కుమార్, పట్టణ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు శ్వేత, బండి రాజేశ్వరి, అరుణ భాగ్యవతి, నాయకులు మల్లేష్, రాజేష్ సరాఫ్ నాగరాజ్, బోయ శరణ ప్ప, బోయ రమేష్, లిఖి రఘు, డాక్టర్ సాయి బాబు, కురువ మనోజ్, పోషల్ రాజేష్, మహమూద్ ఖురేషి, అమీరుద్దీన్, పళ్ళ అనిల్, ఎరుకలి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న గవి నోళ్ల శ్రీనివాస్



**నారాయణపేట అక్టోబర్ 2:** దామరగిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామపంచా యతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గవి నోళ్ల శ్రీనివాస్ పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడు తూ, మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహం వంటి మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయ మని అన్నారు. గాంధీజీ ఆలోచనలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరించాల ని, అహింసా పద్ధతులను పాటిస్తూ గ్రామాభివృద్ధికి అందరూ కలిసి పనిచేయా లని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో వి.బి.జి. రామ్‌జీ అంశంపై చర్చ జరిగింది. అలాగే బాల్య వివాహాలను పూర్తిగా నిరో ధించేందుకు తీసుకోవా ల్సిన చర్యలపై ప్రజలతో చర్చించారు. బాల్య వివా హాల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి, బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచిం చారు. యువత డ్రగ్స్, మద్యపానం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, తమ భవిష్య త్తు గురించి ఆలోచించి విద్య, ఉపాధి, క్రీడలు సమాజ అభివృద్ధి వైపు అడుగులు వేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. నీటి నిర్వహణకు అవసర మైన చర్యలు తీసుకొని, గ్రామంలో ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా చేపట్టాలని గ్రామసభలో కోరారు. నీటి సంరక్షణ, చెరువులు, కుంటలు మరియు ఇతర నీటి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామానికి ఉపయో గపడే పనులను చేపట్టాల ని సూచించారు. గ్రామ ప్రజ ల సమస్యలను గ్రామసభ లో చర్చించి, గ్రామ అభివృ ద్ధికి అవసరమైన నిర్ణయా లను ప్రజల భాగస్వా మ్యంతో తీసుకోవాలని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అంజప్ప, వార్డు సభ్యులు ఉదయ్ కుమార్, అంజప్ప, పంచాయతీ కార్యదర్శి బిందు రాణి, గవి నోళ్ల జనార్దన్, నాగప్ప, కావలి అంజి, బసపోల్ల వెంకటప్ప, మెట్టు నర్సింహా తదిత రులు పాల్గొన్నారు.

## రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలి

ఎంపి డి కే అరుణ



**నారాయణపేట అక్టోబర్ 2:** రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలిచి తీరాలని పాలమూరు ఎంపీ డి కే అరుణ స్పష్టం చేశా రు. శుక్రవారంనారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ గార్డెన్ లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కల సన్నాహక సమావేశా నికి ముఖ్య అతిథిగా ఎంపీ డీకే అరుణ, ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్ హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్య వర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి, పగడాకుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, బలరాం రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, లాహూటి పూనమ్ చంద్ , రఘురామయ్య, తిరుపతి రెడ్డి, లక్ష్మీ శ్యామ్ సుందర్, మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేత, వైస్ చైర్ పర్సన్ మంజుల జీ ఆర్ రెడ్డి, సత్య రఘుపాల్, వినోద్ పోషల్, తదితర జిల్లా, మండల ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు. ఈ సందర్బంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధించాలనీ, ఎన్రోల్మెంట్ సమయం చాలా తక్కువగా ఉందనీ ప్రతి కార్యకర్త కీల కంగా పని చేసి అత్యధి కంగా ఎన్రోల్మెంట్ నమోదు పక్రియలో క్రియాశీలకంగా పని చేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తి గా విఫలమైందనీ. నిరుద్యో గులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం విస్మరించిందనీ అన్నారు. బి ఆర్ ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలు చూశారు. ఆ రెండు పార్టీల పాలనతో ప్రజలు విసుగు చెందారన్నారు. బీజేపీ అధికారంలోకి రావా లని ప్రజలు కోరుకుంటు న్నారన్నారు. హైదరాబాద్ - రంగారెడ్డి - మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం అని అన్నారు. అందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలనీ గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ పిలుపు నిచ్చారు. గతంలో ఈ స్థానంలో బీజేపీ గెలుపొం దింది. కాబట్టి పూర్తి పట్టు, బేస్ ఉందనీ మళ్ళీ నిలబెట్టుకోవాలని అన్నారు.

## ఎమ్మెల్యే పర్ణికమ్మ హయాంలో విద్య,వైద్యం, సాగునీటికి పెద్దపీట

కాంగ్రెస్ నాయకులు




**నారాయణపేట అక్టోబర్ 2 :** నారాయణపేట ఎమ్మెల్యేగా డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనం తరం ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే నారా యణపేట నియోజకవ ర్గంలో విద్య, వైద్యం, సాగు నీరు, మౌలిక వసతుల అభి వృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ క్రమంలోనియోజకవర్గంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు రాష్ట్ర ప్రభు త్వం ద్వారా భారీగా నిధు లు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం నారాయణపేట సీవీఆర్ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సలీం, జిల్లా అధికార ప్రతినిధి వకీల్ సంతోష్ కుమార్, పట్టణ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ లు మాట్లా డుతూ నారాయణపేట పట్టణంలో వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన శివాజీనగర్ ప్రభుత్వహైస్కూల్ పరిస్థి తిని ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి స్వయంగా పాఠశాలకు వెళ్లి పరిశీలించారని నాయకులు తెలిపారు. పాఠశాలలో సరై న భవనం లేక ఒక తరగతి ఒకచోట, మరో తరగతి మరోచోట నిర్వహించాల్సి రావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులుఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె ప్రత్యక్షంగాతెలుసుకున్నారని చెప్పారు. ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి, పాఠ శాలకు నూతన భవనం నిర్మించేందుకు ప్రభుత్వం నుంచి రూ. 4.33 కోట్ల నిధు లు మంజూరు చేయించ డంలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపారని పేర్కొన్నా రు. నారాయణపేట పట్టణం లోని పలు వార్డులతోపాటు పరిసర ప్రాంతాల నుంచి వందలాది మంది విద్యార్థు లు ఈ పాఠశాలలో విద్య నభ్యసిస్తున్నారని, గత పాలకుల హయాంలో పాఠశాల సమస్యలపై తగిన శ్రద్ధ లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నా రని నాయకులు తెలిపారు. ప్రస్తుతం పాఠశాల నూతన భవనం కోసం పళ్ళ హను మాన్ మందిరం సమీపం లోని ప్రభుత్వ స్థలంలో ఒక ఎకర భూమిని రెవెన్యూ అధికారులుకేటాయించినట్లు తెలిపారు. నూతన భవనంతో పాటు విద్యా ర్థులకు క్రీడా మైదానం కూడా ఏర్పాటు చేయడాని కి ఎమ్మెల్యే కృషి చేస్తున్నా రని తెలిపారు. అదేవిధంగా కోటకొండ జడ్పీ హైస్కూల్ నిర్మాణం కోసం కోటి అరవై ఐదు లక్షలు, ధామరిద్ద మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, 13.55 లక్షలు, ధామరిద్ద తండా జడ్పీ హైస్కూల్ నిర్మాణం కోసం 13.55 లక్షలు, ధన్వాడ హైస్కూల్ అభివృద్ధికి కూడా రూ. 67.75 లక్షలను ఎమ్మెల్యే పర్ణికరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంద ని నాయకులు అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పా టు, ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్‌లు, మరుగు దొడ్లు, అదనపు తరగతి గదులు, ఇతర మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపా రు. తెలంగాణ ప్రభుత్వం 2026లో ప్రభుత్వ పాఠశా లల్లో మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన పలు పరిపాలనా అనుమ తులు కూడా జారీ చేసింద న్నారు. ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి చొరవతో నారాయణపేట నియోజకవర్గానికి విద్య, వైద్యం, సాగునీరు, మౌలిక వసతుల రంగాల్లో నిధులు మంజూరవుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి నియోజకవ ర్గాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలనిఆకాంక్షించారు. నారాయణపేట అభి వృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మె ల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డికి ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు స్వేత వెంకటేష్ గౌడ్, బండి. రాజేశ్వరి, అరుణ మనోహర్ గౌడ్, భాగ్యవతి మల్లేష్, రాజేష్ ఘూట్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ ఖురేషి, మాజీ కౌన్సిలర్ అమిరుద్దీన్, బోయ శరణప్ప, సరాఫ్ నాగరాజ్, లిఖి రఘు, బోయ రమేష్, పోషల్ రాజేష్, కుర్వ మనోజ్, డాక్టర్ సాయిబాబు, పళ్ళ అనిల్, ఎరుకలి వెంకటయ్య, సూర్యకాంత్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజనగరాన్ని అభివృద్ధికి ఆదర్శవంతగా తీర్చిదిద్దుతా..

**కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..**

**మహాత్మ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే..**

**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి అక్టోబర్ 2:** రానున్నా రోజుల్లో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్య త ఇస్తూ రాజనగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చెప్పారు. శుక్ర వారం రాజనగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆవిష్కరించి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజనగర గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ వంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం గ్రామంలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు .అనంతరం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో ఆర్చి నిర్మాణానికి భూమిపూజ, సిసి డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామంలో పల్లె దవాఖానాను ఆయన ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుని గృహప్రవేశం చేసిన లబ్ధిదారుల ఇళ్లకు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి వారిని శాలువాలతో సన్మానించి నూతన వస్త్రాలను అందజేశారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని ఆయన చెప్పారు.



కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ...

వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 నెలల్లో దాదాపు రూ. 100 కోట్ల సీ ఎం,ఆర్ ఎఫ్, ఎల్ ఓసీ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేశామని ఆయన తెలిపారు. భజ్యాతి రాష్ట్ర సమితి దీ=నా బీ ఆర్ ఎస్ హయాం లో సంక్షోభం నెలకొందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమం కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. నేను చేసే ప్రతి పని వారికి సహాయం కాదని ఎమ్మెల్యేగా తన బాధ్యత అన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీ ఆర్ ఎస్ నాయకులు ఈ క్యాంపు కార్యాలయంలోకి ఏ ఒక్కరిని అనుమతించేవారు కాదని, నేడు ప్రజా ప్రభుత్వంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా అందరూ సమానంగా క్యాంపు కార్యాలయంకు రావచ్చు అన్నారు. ఎల్ ని నో తో ప్రపంచమంతా ఇబ్బందులు ఎదుర్కొంటుందని, దాని ప్రభావంతో ఉన్న ఇబ్బందులను అధిగమించేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రత్యేక కమిటీ ద్వారా చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా వనపర్తి పట్టణంలో గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్ని నివాళులర్పించారు. ఈకార్యక్ర మంలో వనపర్తి ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, అన్ని మండ లాల ఎమ్మార్వోలు, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ ఛైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, ఘణపురం పెద్దమందడి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు, నవనీత క్యామ రాజు వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, గోపాల్పేట ఉమ్మడి మండల మార్కెట్ యార్డ్ అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు సత్యశీలారెడ్డి, పండి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి

టీయూడబ్ల్యూజే ఐజేయూ ఆధ్వర్యంలో

గాంధీ విగ్రహానికి వినతి

**లోకల్ గైడ్ అక్టోబర్ 2కామారెడ్డి ప్రతినిధి :** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకై దశాబ్దాలుగా పోరాటం సాగుతోందని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు చేపట్టాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ుఖఔజీ -×జీఖ) జిల్లా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి. రజనీకాంత్, టి. రాజేష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పి. శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. ుఖఔజీ (×జీఖ) పిలుపు మేరకు 'దేశవ్యాప్త డిమాండ్ల దినోత్సవం' పురస్కరించుకుని శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గాంధీగంజ్‌లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ?ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్, ప్రధాన కార్యదర్శి రాజేష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ మీడియా రంగంలో పనిచేస్తున్న విలేకరుల రక్షణకు ప్రత్యేక చట్టాలు లేకపోవడం విచారకరమన్నారు. భారత రాష్ట్రపతితో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. 1982 తర్వాత వస్తున్న మార్పులకు అనుగుణంగా ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాను పొందుపరిచి ?నూతన మీడియా కమిషన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై శారీరకంగా




దాడులు, బెదిరింపులు, అక్రమ కేసులు ఘటనలు జరుగుతున్న తరుణంలో జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక జాతీయ రక్షణ చట్టాన్ని తీసుకురావాలన్నారు. గతంలో రద్దు చేసిన వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా ద్రవ్యోలభాన్ని దృష్టిలో పెట్టుకొని ?ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులకు నూతన 'వేజ్ బోర్డు'ను ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ?అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఉచిత, నాణ్యమైన వైద్యం కోసం జర్నలిస్టులందరికీ క్యాష్‌లెస్ 'హెల్త్ కార్డులు' అందజేయాలన్నారు. మీడియా స్వేచ్ఛను పరిరక్షించడంలో, జర్నలిస్టుల ఐక్యతను చాటడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి వెంకటేష్, ఉపాధ్యక్షులు అబిద్, శంకర్, నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ గంజ్‌లో గాంధీ జయంతి వేడుకలు



**లోకల్ గైడ్ అక్టోబర్ 2కామారెడ్డి ప్రతినిధి :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ గంజ్‌లో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, స్వచ్ఛత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం వైపు అడుగులు వేస్తే విజయం తథ్యం

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా

జాతీయ స్థాయిలో 'మిస్ ఎర్త్ వాటర్

ఇండియా 2026' విజేత ప్రీతి ముండేకు ఘన సన్మానం




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 2 :** జిల్లాలోని మారుమూల ప్రాంతంలోని ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చి, జాతీయ స్థాయిలో 'మిస్ ఎర్త్ వాటర్ ఇండియా 2026' కిరీటాన్ని కైవసం చేసుకున్న ప్రీతి ముండే విజయం జిల్లాకే గర్వకారణమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనుషా లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మిస్ ఎర్త్ వాటర్ ఇండియా 2026' ప్రీతి ముండేతో పాటు ఆమె తల్లిదండ్రులు ఉమ- ప్రహ్లాద్ లను అతిథులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా యువతులు ప్రీతిని రోల్ మోడల్‌గా తీసుకుని వారు ఎంచుకున్న రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అందంతో పాటు ఆరోగ్యం సైతం చాలా ముఖ్యమని, తమ ప్రస్తుత స్థితి గురించి ఆలోచించకుండా లక్ష్యం వైపు ముందుకు సాగితే విజయం ఖచ్చితంగా సాధ్యమవుతుందని సూచించారు. కుటుంబం నుంచే గొప్ప విజయగాథలు బయలుదేరుతాయని ఆయన తెలిపారు. ఎంపీ గోడం నగేశ్ మాట్లాడుతూ, ఇంద్రవెల్లి మండలం హీరాపూర్ గ్రామానికి చెందిన ప్రీతి ముండే జాతీయ స్థాయి వేదికపై జిల్లా పేరును నిలబెట్టారని కొనియాడారు. చదువుతో పాటు సంస్కృతి, పురాణాలు, ఇతిహాసాలపై ఆమెకు ఉన్న విస్తృత అవగాహనే విజయాలకు బాటలు వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, హీరాపూర్ గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గీతం హైదరాబాదులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

-సత్యం, అహింస, స్వదేశీ ఆదర్శాలకు ఘన నివాళి..గీతం



**పఠాన్ చేరు, అక్టోబర్ 2 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మహాత్మా గాంధీ 157వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శాశ్వత ఆదర్శాలైన సత్యం, అహింస, నిరాడంబరత, స్వదేశీలకు ఘన నివాళులర్పించారు. భారత స్వాతంత్ర్య పోరాటానికి గాంధీజీ చేసిన విశేష కృషిని, ఆయన విశ్వవ్యాప్త శాంతి, అహింసా సందేశాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన కాలాతీత సూత్రాలు సత్యం, కరుణ, సామాజిక బాధ్యత, శాంతియుత సహజీవనాన్ని నిలబెట్టడానికి వ్యక్తులను, సమాజాలను ప్రేరేపిస్తూనే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాద్ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ డాక్టర్ బందన్ కుమార్ మిశ్రా, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డైరెక్టర్ ఇన్ చార్జ్ డాక్టర్ శామ్యూల్ థరు, బాబా అణు పరిశోధనా సంస్థ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ.రామారావు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని మహాత్మాకు నివాళులర్పించారు. నేటి ప్రపంచంలో ఆయన ఆదర్శాల ఔచిత్యాన్ని స్మరించుకున్నారు. గీతం హైదరాబాద్ తన విద్యార్థులలో ఈ విలువలను పెంపొందించడానికి, సత్యం, అహింస, సామాజిక బాధ్యత, సేవ అనే సంస్కృతిని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందని నిర్వాహకులు తెలిపారు. ప్రపంచం సవాళ్లు, సంఘర్షణలను ఎదుర్కొంటున్న ఈ తరుణంలో గాంధీజీ శాంతి, సామరస్య సందేశం నేటికీ ప్రగాఢంగా, స్ఫూర్తిదాయకంగా నిలిచిందని పేర్కొన్నారు.

## మిడ్జిల్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

అహింస, సత్యాగ్రహం, స్వచ్ఛత మార్గాలు నేటి తరానికి ఆదర్శం: ఎన్నం సత్యనారాయణ గుప్తా





**మిడ్జిల్ అక్టోబర్ 2(లోకల్ గైడ్ ) :** మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఎన్నం సత్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్నం సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహం వంటి మహాత్మా గాంధీ ఆశయాలు దేశ ప్రజలకు ఎప్పటికీ మార్గదర్శకమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చూపిన అహింసా మార్గం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం, స్వచ్ఛమైన సమాజం, సామాజిక సమానత్వం సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని, కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింసా సిద్ధాంతాలను ఆచరణలో పెట్టినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొంచెం కృష్ణమూర్తి, జూలూరి యాదగిరి గుప్తా, మిడిదొడ్డి విజయకుమార్, మిడిదొడ్డి శ్రీనివాసు గుప్తా, మిడిదొడ్డి పురుషోత్తమ గుప్తా, బండార్ నవీన్ గుప్తా, ఎల్కుర్తి రవీందర్ గుప్తా, ఎర్రం భద్రయ్య గుప్తా, ఆర్. రాఘవేందర్ గుప్తా, ఎర్రం అఖిల్ గుప్తా, ఎన్నం మహేష్ కుమార్ గుప్తా, బూర్గుల రమేష్ గుప్తా,కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎండీ గౌస్, ఉపసర్పంచ్ మమత, మిడ్జిల్ మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య, వ్యాపారసంఘం అధ్యక్షులు గంజి కృష్ణ, భాస్కర్ రెడ్డి, కృష్ణ, నరేందర్ రెడ్డి, ఆదం, పల్లె తిరుపతి, రాజేష్, గడ్డం విజయ్, మల్లికార్జున్ రెడ్డి ఎండి జహీర, కోట్ల పర్వతాలు, లక్ష్మారెడ్డి, గడ్డాల విజయ్ కుమార్, రమేష్, నాను నాయక్, గోదా కృష్ణ యాదవ్, సంపత్, రాములు, శివ ప్రసాద్, తదితరులతో పాటు మిడ్జిల్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పార్టీల మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు



**గండిపేట్, అక్టోబర్ 2 లోకల్ గైడ్ :** స్వాతంత్ర సమరయోధుడు జాతిపిత మహాత్మా గాంధీకి ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘన నివాళులు అర్పించారు. నార్సింగి సర్కిల్ పరిధిలోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లి పెద్ది శంకర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్ పుప్పాలగూడ శాఖ అధ్యక్షుడు దారం వేణు మాధవ్ కలసి గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మల్లి పెద్ది శంకర్ మాట్లాడుతూ.... గాంధీజీ ఆశయ సాధనాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. గాంధీజీ మా వైశ్యుడు అవ్వడం గర్వంగా భావిస్తున్నామని ఆయన తెలిపారు, గాంధీ ఆశయాలను సమాజంలో వ్యాప్తింప చేయడంలో ఆర్యవైశ్యులు ముందున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుప్పాలగూడ శాఖ ప్రధాన కార్యదర్శి దారం భానుచందర్, కోశాధికారి అప్పని యుగంధర్, పబ్బ మల్లేశం, అనుములపల్లి భాస్కర్, బురుగు సాయిబాబా, తదితరులు నివాళులర్పించారు.

## శేరిలింగంపల్లిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.. తెలంగాణ రక్షణ సేన

-పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ చేసిన..

తెరాస ఇంచార్జ్ వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** గాంధీ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రక్షణ సేన (తెరాస) పార్టీ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెరాస పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్, ఉమ్మడి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. "మదీనగూడ డివిజన్" మదీనగూడలోని తెరాస పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు నేటికీ ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. "మక్త మహబూబ్ పేట్ డివిజన్" మక్త మహబూబ్ పేట్ డివిజన్ ప్రెసిడెంట్ గుండె దయానంద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. "పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ" గాంధీ జయంతిని పురస్కరించుకుని సేవా కార్యక్రమంలో భాగంగా మియాపూర్ పరిధిలో పలువురు పారిశుద్ధ్య కార్మికులకు వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛ భారత్ నిర్మాణంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో గొప్పదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమాలలో తెరాస పార్టీ ముఖ్య నాయకులు గుండె దయానంద్ ముదిరాజ్, కుమార్ కురుమ, విష్ణు చారి, ప్రవీణ్, రాంభూపాల్ రెడ్డి, చంటి, నవీన్, స్వామి గౌడ్, సూర్య ప్రకాష్, లక్ష్మి, మాధవి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఆచరణీయం

ప్రజాసేవలో నిజాయితీ, బాధ్యత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి
-- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):** జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ మార్గాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, సత్యం, అహింస, సత్యాగ్రహం వంటి సిద్ధాంతాల ఆధారంగా స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని పేర్కొన్నారు. ఎటువంటి హింసకు తావులేకుండా నైతిక విలువలు, శాంతియుత పోరాటం ద్వారా లక్ష్యాన్ని సాధించవచ్చని గాంధీజీ ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. గాంధీజీ జీవితమే ఒక సందేశమని కలెక్టర్ అన్నారు. సత్యనిష్ఠ, అహింస, నిరాడంబర జీవనం, క్రమశిక్షణ, దేశభక్తి, సేవా భావం వంటి విలువలను ఆయన తన జీవితంలో ఆచరించి చూపారని తెలిపారు. ఈ విలువలు కేవలం స్వాతంత్ర్య ఉద్యమ కాలానికే పరిమితం కాకుండా, నేటి సమాజంలోనూ ప్రతి ఒక్కరి వ్యక్తిగత మరియు సామాజిక జీవితంలో మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. ప్రజాసేవలో ఉన్న ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని, నిబంధనల మేరకు వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని మరింత పెంపొందించవచ్చని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, పరస్పర గౌరవం, సోదరభావం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. పరస్పర సహకారం, మానవతా విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించుకోవడం ద్వారా బలమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో ప్రజలు చురుకుగా భాగస్వామ్యం కావాలని అన్నారు. స్వచ్ఛతను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా రోజువారీ జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. మహాత్మా గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ నిజాయితీ, కర్తవ్యనిబద్ధత, సేవా భావం, సామాజిక బాధ్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గాంధీజీ ఆశయాలను భావితరాలకు అందించేందుకు విద్యార్థులు, యువత ప్రత్యేకంగా ముందుకు రావాలని అన్నారు. దేశ అభివృద్ధి, సమాజ సంక్షేమం కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించినప్పుడే గాంధీజీ కలలు కన్న సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవా స్ఫూర్తికి లయన్స్ క్లబ్ పెద్దపీట

మున్సిపల్ కార్మికులకు దుప్పట్ల పంపిణీ..
లయన్ జూలూరి రమేష్ జన్మదినం
సందర్భంగా అన్న ప్రసాద వితరణ





**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 2 :** సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీతో పాటు, క్లబ్ చార్టర్డ్ సభ్యులు లయన్ జూలూరి రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు కార్యక్రమాల్లోనూ మానవతా దృక్పథం, సేవా స్ఫూర్తి ప్రతిబింబించింది. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ అధ్యక్షులు లయన్ ఎంగలి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించి ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన 70 మంది పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా కార్మికుల సేవలను ఎమ్మెల్యే, లయన్స్ క్లబ్ ప్రతినిధులు అభినందించారు. పట్టణ పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ వంటి కీలక బాధ్యతలను ప్రతిరోజూ నిర్వర్తిస్తున్న మున్సిపల్ కార్మికుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఎండ, వర్షం, చలి వంటి పరిస్థితులను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రమైన వాతావరణం కోసం పనిచేస్తున్న వారి సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో విలువైనదని తెలిపారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ చార్టర్డ్ సభ్యులు లయన్ జూలూరి రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆమనగల్లు బస్టాండ్‌లో ప్రయాణికులు, ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. జన్మదిన వేడుకలను ఆడంబరాలకు దూరంగా ఉంచి, ఆకలితో ఉన్నవారికి అన్నం అందించడం ద్వారా సేవా కార్యక్రమంగా నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సమాజ సేవే ప్రధాన లక్ష్యంగా లయన్స్ క్లబ్ సభ్యులు నిరంతరం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగానే ఈ రెండు సేవా కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. అవసరమైన వారికి అండగా నిలవడం, కార్మికులను గౌరవించడం, ఆకలితో ఉన్నవారికి అన్నం అందించడం ద్వారా సేవా భావాన్ని చాటారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ లయన్ పత్య నాయక్, వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి, లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి లయన్ గంప శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ చైర్మన్లు లయన్ జూలూరి రమేష్, లయన్ చంద్రశేఖర్, లయన్ కండె సత్యం, లయన్ జూలూరి లింగయ్య, లయన్ రాంరెడ్డి, లయన్ పాపిశెట్టి రాము, లయన్ పాండురంగ రెడ్డి, లయన్ అల్లాజీ, లయన్ చేగురి వెంకటేష్, లయన్ వీరబొమ్మ రామ్మోహన్, లయన్ డా. శ్రీనివాస్, లయన్ వీరబొమ్మ భిక్షపతి, లయన్ సుధీర్ రెడ్డి, లయన్ పాండు రెడ్డి, లయన్ మధుసూదన్ రెడ్డి, లయన్ రాజు, లయన్ పిప్పళ్ల వెంకటేష్, గుజ్జరి నర్సింహ, బిచ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి,మున్సిపల్. అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొనగా లయన్ పి.ఆర్.ఓ. పాషా కార్యక్రమ వివరాలను తెలిపారు.

# ఆలయ చోరీ కేసు 24 గంటల్లో ఛేదన

తాళాలు పగులగొట్టి దేవాలయాల్లో చోరీలు.. పాత నేరస్థుడి అరెస్టు

రూ.1.65 లక్షల విలువైన బంగారం, వెండి, ఇత్తడి, రాగి వస్తువులు స్వాధీనం





**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 2 :** ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని విట్టాయిపల్లి గ్రామ శివారులో, పెంటతండా గేట్ సమీపంలోని హనుమాన్ దేవాలయంలో జరిగిన చోరీ కేసును పోలీసులు కేవలం 24 గంటల్లో ఛేదించారు. సాంకేతిక ఆధారాలు, క్లూస్ టీమ్, వేలిముద్రల విభాగం సహకారంతో నిందితుడిని గుర్తించి అరెస్టు చేయడంతో పాటు అతడి వద్ద నుంచి సుమారు రూ.1.65 లక్షల విలువైన బంగారం, వెండి, ఇత్తడి, రాగి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. విట్టాయిపల్లి గ్రామ శివారులోని హనుమాన్ దేవాలయంలో పూజారిగా పనిచేస్తున్న సభావత్ లక్ష్మణ స్వామి ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. సెప్టెంబర్ 29న సాయంత్రం 7.30 గంటలకు దేవాలయంలో విధులు ముగించుకుని ఇంటికి వెళ్లిన పూజారి, మరుసటి రోజు ఉదయం ఆలయానికి వచ్చి చూడగా తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. ఆలయంలోని హనుమంతుడి విగ్రహానికి సంబంధించిన బంగారు పూత వస్తువు, రాగి చెంబు, రాగి సరువు, ఇత్తడి గంటతో పాటు పక్కనే ఉన్న పెద్దమ్మ దేవాలయంలోని రెండు రాగి బిందెలు, గంటను దుండగులు అపహరించినట్లు గుర్తించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఆమనగల్లు పోలీస్ బృందం, క్లూస్ టీమ్, వేలిముద్రల విభాగం, సాంకేతిక సిబ్బంది ఆధారాలను విశ్లేషించారు. దర్యాప్తులో లభించిన ఆధారాల మేరకు పెద్దముక్కల ఈశ్వర్ (38)ను అదుపులోకి తీసుకుని విచారించగా, విట్టాయిపల్లి పరిధిలోని హనుమాన్, పెద్దమ్మ దేవాలయాల్లో తాళాలు పగులగొట్టి చోరీ చేసినట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా పెద్దకొత్తపల్లి, పానగల్లు, గంటరావుపల్లి, కందుకూరు ప్రాంతాల్లోని దేవాలయాల్లో కూడా వెండి, ఇత్తడి తదితర పూజా సామగ్రిని చోరీ చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఆయా ఘటనలకు సంబంధించి సంబంధిత పోలీస్ స్టేషన్లలో గతంలో కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు.

రూ.1.65 లక్షల సొత్తు స్వాధీనం

నిందితుడి వద్ద నుంచి వెండి మీసాలు, వెండి నోరు, వెండి కళ్లు, రెండు ఇత్తడి దీపాలు, ఆరు ఇత్తడి గంటలు, రెండు ఇత్తడి మంగళహారతులు, ఇత్తడి శఠగోపం, బంగారు పూత వస్తువు, రాగి చెంబు, రాగి సరువు, రాగి బిందెలు తదితర వస్తువులతో పాటు చోరీకి ఉపయోగించినట్లు భావిస్తున్న ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ.1,65,000గా పోలీసులు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి న్యాయ రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. దేవాలయాల భద్రత దృష్ట్యా ఆలయ నిర్వాహకులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, విలువైన పూజా సామగ్రి భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. ఈ కేసు ఛేదన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో, మహేశ్వరం డీసీపీ కె. నారాయణరెడ్డి, ఏసీపీ ఎస్. జానకిరెడ్డి మార్గదర్శకత్వంలో ఆమనగల్లు పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది. ఏఎస్ఐ రాంరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, కానిస్టేబుళ్లు శివకుమార్, మల్లయ్య, జగన్, శ్రీనివాసులు, ప్రవీణ్ కుమార్ తదితరులు దర్యాప్తులో పాల్గొన్నారు. కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## గాంధీ, శాస్త్రి ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి

ఆమనగల్లు లో ఘనంగా జయంతి వేడుకలు..

మహనీయులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఘన నివాళి



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 2:** జాతిపిత మహాత్మా గాంధీ, భారతరత్న మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మహనీయులకు ఘనంగా నివాళులర్పించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. సత్యం, అహింస, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం భారతరత్న, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే ఘన నివాళులర్పించారు. దేశం కోసం నిస్వార్థంగా సేవలందించిన మహోన్నత నాయకుడిగా శాస్త్రి సేవలను స్మరించుకున్నారు. 'జై జవాన్--జై కిసాన్' నినాదంతో సైనికుడి ధైర్యాన్ని, రైతు శ్రమను దేశ ప్రగతికి కీలకమైన శక్తులుగా చాటిచెప్పిన దార్శనికుడని కొనియాడారు. నిజాయితీ, నిరాడంబరత, కర్తవ్యనిష్ఠ, దేశభక్తికి శాస్త్రి జీవితం ప్రతీకగా నిలిచిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలు, ఆదర్శాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి, కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, గాంధీ విగ్రహ దాత వీరబ్రహ్మం రామ్మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహులు, మార్కెట్ కమిటీ సభ్యులు కండె లింగయ్య, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, ముక్కాల వెంకటయ్య, ఎర్రవోలు మహేష్, పుల్లారెడ్డి అనూష, శ్రీశైలం, అనిత శ్రీనివాస్ రెడ్డి, నాగిళ్ల జగన్, ఆకుతోటపల్లి సర్పంచ్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, కృష్ణా నాయక్, రాజు, కండె భాస్కర్, ఎంగిలి ప్రసాద్, మల్లేష్, గుర్రం కేశవులు, శ్రీకాంత్, పాషా, నటరాజ్, యాదయ్య, జూలూరి రమేష్, కండె సత్యం, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని మహనీయులకు ఘన నివాళులర్పించారు.

## బి. నర్సింగ్‌రావుకు గౌరవ డాక్టరేట్

తెలంగాణ కళా, సాంస్కృతిక రంగానికి విశిష్ట సేవలకు గుర్తింపు





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 2 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** తెలంగాణకు చెందిన ప్రముఖ సినీ దర్శకుడు, రచయిత, చిత్రకారుడు, ఛాయాగ్రాహకుడు, రంగస్థల కళాకారుడు, సంగీతకారుడు, సాంస్కృతిక దస్తావేజీకర్త బి. నర్సింగ్‌రావుకు డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయనుంది. తెలంగాణ కళా, సాంస్కృతిక రంగానికి ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని అందించ నున్నట్లువిశ్వవిద్యాలయంపేర్కొంది. తెలంగాణ భాష, యాస, జానపద కళలు, సంప్రదాయాలు, సామాజిక జీవన విధానాలను తన సృజనాత్మక రచనలు, సినిమాలు, చిత్రకళ ద్వారా బి. నర్సింగ్‌రావు విస్తృతంగా ప్రజలకు పరిచయం చేశారు. 'మా భూమి', 'మా ఊరు', 'దాసి', 'మట్టి మనుషులు' వంటి చిత్రాల ద్వారా తెలంగాణ భూదృశ్యాలు, మాండలికాలు, జానపద సంస్కృతి, సామాజిక వాస్తవాలు, సామాన్య ప్రజల జీవనాన్ని తెరపై ఆవిష్కరించారు. ఆయన చిత్రాలు జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ సాంస్కృతిక వేదికలపైనా తెలంగాణ జీవనశైలికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయి. సినిమా, చిత్రకళ, సంగీతం, ఫొటోగ్రఫీ, రంగస్థలం వంటి విభిన్న కళారూపాలను సమన్వయం చేస్తూ సాగించిన ఆయన సృజనాత్మక ప్రయాణం తెలంగాణ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ లోకీలకపా త్రపోషించింది. తెలంగాణకు సంబంధించిన అనేక విలువైన సాంస్కృతిక జ్ఞాపకాలను తన రచనలు, చిత్రాలు, దస్తావేజుల ద్వారా భద్రపరిచిన నర్సింగ్‌రావు, భారతీయ కళా, సినీ రంగంలో తెలంగాణకు ప్రత్యేకమైన కళాత్మక గుర్తింపును తీసుకురావడంలో విశేష కృషి చేశారు. ఈ నేపథ్యంలో ఆయనను 'తెలంగాణ పునరుజ్జీవన ప్రతిభామూర్తి' గా పలువురు సాంస్కృతిక రంగ ప్రముఖులు అభివర్ణిస్తున్నారు. బి. నర్సింగ్‌రావుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం ద్వారా తెలంగాణ కళా, సాంస్కృతిక రంగానికి ఆయన చేసిన సేవలకు విశ్వవిద్యాలయం తగిన గుర్తింపును అందించనుంది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

## యాచారం రెవెన్యూ అధికారులపై కేసు నమోదు

**రూ.20 కోట్ల విలువైన భూమి రికార్డుల తారుమారు ఆరోపణలు**

**తహసీల్దార్ సహా ముగ్గురిపై ఇబ్రహీంపట్నం పీఎస్‌లో కేసు**





**ఇబ్రహీంపట్నం అక్టోబర్2 ( లోకల్ గైడ్ )** : రూ. 20 కోట్లకు పైగా విలువైన వ్యవసాయ భూమి రికార్డులను అక్రమంగా తారుమారు చేశారన్న ఆరోపణలతో యాచారం రెవెన్యూ అధికారులపై ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... యాచారం మండలం నందివనపర్తి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 361లో గల 8.29 ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించి రికార్డుల్లో అక్రమ మార్పులు చోటుచేసుకున్నాయి. తహసీల్దార్ అయ్యప్ప, డిప్యూటీ తహసీల్దార్ కిరణ్‌కుమార్, భూభారతి సిస్టమ్ ఆపరేటర్ నరసింహాచారి మరికొందరితో కుమ్మక్కై నకిలీ పత్రాలు సృష్టించారని బాధితుడు ఎండీ నజీర్ ఆరోపించారు. అంతేకాకుండా, ఇబ్రహీంపట్నం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో తప్పుడు సాక్ష్యాలు, తప్పుడు రికార్డులు సమర్పించి తమకు తీవ్ర అన్యాయం చేసేందుకు కుట్ర పన్నారని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు తహసీల్దార్ అయ్యప్ప, డిప్యూటీ తహసీల్దార్ కిరణ్‌కుమార్, సిస్టమ్ ఆపరేటర్ నరసింహాచారిలపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు.

## శేరిలింగంపల్లి పాపిరెడ్డి నగర్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**-గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ**

**-పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు..బద్దం కొండల్ రెడ్డి**





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** జాతిపిత మహాత్మా గాంధీజీ 157వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్‌లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాపిరెడ్డి నగర్‌లోని గాంధీ విగ్రహం వద్ద పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బద్దం కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీతో పాటు ఎంతో మంది నాయకులు ఎన్నో పోరాటాలు చేసి మనకు స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటికీ ఆదర్శప్రాయమని, ఆయన ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలను కొనసాగించడానికి ప్రతిజ్ఞ చేస్తున్నామని తెలిపారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఎం. రమేష్, పి.రాంబాబు, బస్తీ వాసులు కే. లింగారెడ్డి, ఎస్పీ రెడ్డి, సీహెచ్. వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్ చారి, టీ. నరసింహ, నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కొందుర్గులో ఘనంగా మహాత్మా గాంధీ జీ జయంతి వేడుకలు...

157వ, గాంధీ జీ జన్మదిన సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు....

జాతి పితా ఆశయాలు యావత్ దేశం తప్పక ఆచరణీయం..

కొందుర్గ్ గ్రామ కమిటీ అధ్యక్షులు మహేంద్రనాథ్.. కాంగ్రెస్ శ్రేణులు..

ఏయంసి చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి....




**లోకల్ గైడ్ న్యూస్ 02 కొందుర్గ్ :** కొందుర్గు మండల కేంద్రంలో నీ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని చాలా ఘనంగా నిర్వహించారు పార్టీ గ్రామ అధ్యక్షుడి కడిగాళ్ల మహేందర్ సమక్షంలో మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం గాంధీజీ చూపిన సత్యం,అహింస, శాంతి మార్గాలను స్మరించుకున్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు."సత్యం, అహింస, స్వచ్ఛత , సామాజిక ఐక్యతే గాంధీజీకి మనం అందించే నిజమైన నివాళి"అని మహేందర్ అన్నారు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిదులు గా షాద్ నగర్,మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి, మరియు పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ దామోదర్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్య నాయకులు కావాలి యాద య్య యం.డి ఫాయుమ్ బండ మీద పెంటయ్య రాములు గౌడ్ బీమరం మనయ్య బోరిగే నరేందర్ బోరిగే యాదయ్య కడిగాళ్ల పద్మయ్య రామకృష్ణ గౌడ్ అజీమ్ వార్డు సభ్యులు దుర్గని శ్రీను బోజీగారి నర్సింహా కావాలి ప్రవీణ్. జోసెఫ్ రెడ్డి. మాజీ వార్డు సభ్యులు జిల్లెల్ల ప్రవీణ్ బంధమిడి నిరంజన్ మరియు మచ్చ అమృతయ్య మొదలగు వారు పాల్గొన్నారు

## గాంధీజీ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం.. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్

-సైబరాబాద్ కమిషనరేట్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 2 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ కమిషనరేట్‌లో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, క్రమశిక్షణ మార్గాలు నేటికీ ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు, పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు న్యాయం చేయడం, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడం, సమాజ సేవకు అంకితభావంతో పనిచేయడం పోలీసుల ప్రధాన కర్తవ్యమని తెలిపారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, శాంతియుతమైన, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సీపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, హెడ్ క్వార్టర్స్ అడిషనల్ డీసీపీ షమీర్, హన్మంత్ రావుతో పాటు ఇతర పోలీసు, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఆచరణీయం.

ప్రజాసేవలో నిజాయితీ, బాధ్యత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి --

జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):** జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ మార్గాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, సత్యం, అహింస, సత్యాగ్రహం వంటి సిద్ధాంతాల ఆధారంగా స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని పేర్కొన్నారు. ఎటువంటి హింసకు తావులేకుండా నైతిక విలువలు, శాంతియుత పోరాటం ద్వారా లక్ష్యాన్ని సాధించవచ్చని గాంధీజీ ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. గాంధీజీ జీవితమే ఒక సందేశమని కలెక్టర్ అన్నారు. సత్యనిష్ఠ, అహింస, నిరాడంబర జీవనం, క్రమశిక్షణ, దేశభక్తి, సేవా భావం వంటి విలువలను ఆయన తన జీవితంలో ఆచరించి చూపారని తెలిపారు. ఈ విలువలు కేవలం స్వాతంత్ర్య ఉద్యమ కాలానికే పరిమితం కాకుండా, నేటి సమాజంలోనూ ప్రతి ఒక్కరి వ్యక్తిగత మరియు సామాజిక జీవితంలో మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. ప్రజాసేవలో ఉన్న ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని, నిబంధనల మేరకు వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని మరింత పెంపొందించవచ్చని పేర్కొన్నారు.సమాజంలో శాంతి, సామరస్యం, పరస్పర గౌరవం, సోదరభావం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. పరస్పర సహకారం, మానవతా విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించుకోవడం ద్వారా బలమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో ప్రజలు చురుకుగా భాగస్వామ్యం కావాలని అన్నారు. స్వచ్ఛతను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా రోజువారీ జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు.మహాత్మా గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ నిజాయితీ, కర్తవ్యనిబద్ధత, సేవా భావం, సామాజిక బాధ్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గాంధీజీ ఆశయాలను భావితరాలకు అందించేందుకు విద్యార్థులు, యువత ప్రత్యేకంగా ముందుకు రావాలని అన్నారు. దేశ అభివృద్ధి, సమాజ సంక్షేమం కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించినప్పుడే గాంధీజీ కలలు కన్న సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు

**చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు**

**దేశ పురోగతికి మహనీయుల ఆశయాలే మార్గదర్శకం**

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కట్కం అశోక్**

**ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు**

**చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు**



**భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ మరియు భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కం అశోక్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కట్కం అశోక్ మాట్లాడుతూ, అహింస, సత్యం, సేవా మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు నేటి సమాజానికి మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.అలాగే, "జై జవాన్ -- జై కిసాన్" అనే మహోన్నత నినాదంతో సైనికులు, రైతుల ప్రాముఖ్యతను దేశానికి చాటిచెప్పిన గొప్ప నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి అని స్మరించుకున్నారు. ఆయన నిరాడంబర జీవనం, నిజాయితీ, దేశభక్తి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ప్రజాసేవ, సామాజిక న్యాయం కోసం ఈ ఇద్దరు మహనీయులు చూపిన బాటలో నడవడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఈ వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మహాదేవపూర్ సర్పంచ్ హసీనా భాను, అంబటిపల్లి మాజీ సర్పంచ్ విలాసరావు, కాళేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ గుడాల శ్రీనివాస్, దేవస్థానం డైరెక్టర్ కుంభం పద్మ, దొడ్ల అశోక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అక్బర్ ఖాన్, వెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రామ్ మోహన్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఏజాద్, నాయకులు శ్రీనివాస్, కోట సమ్మయ్య, తిరుపతి రెడ్డి, బుర్రి శివరాజు, చెకూర్తి శంకరయ్య, వరప్రసాద్, దుర్గాప్రసాద్, తన్నీరు రాఘవేంద్ర, తడకల జగదీష్, దగం సంతోష్, అశ్రర్ కురేషి, తలారి గట్టయ్య, సంశీర్, పోచన్న, మండల అధ్యక్షుడు పిప్పల రంజిత్ రెడ్డి, వార్డు మెంబర్ మహ్మద్, రామన్నలతో పాటు కాంగ్రెస్ పార్టీ, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపిన చందానగర్ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొండవీటి ప్రభాకర్ రెడ్డి

-గాంధీజీ ఆశయాలే మనకు స్ఫూర్తి..సునీత ప్రభాకర్ రెడ్డి




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) :** గాంధీ జయంతి సందర్భంగా చందానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొండవీటి ప్రభాకర్ రెడ్డి, శేరిలింగంపల్లి మహిళా మండల అధ్యక్షురాలు సునీత ప్రభాకర్ రెడ్డి దంపతులు ప్రజలకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటికీ యావత్ ప్రపంచానికి ఆదర్శప్రాయమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు, అలుపెరగని పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో ప్రేమ, సోదరభావం, మత సామరస్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గాంధీజీ బాటలో నడుస్తూ పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. ప్రజలందరూ గాంధీజీ అడుగుజాడల్లో నడిచి దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. గాంధీజీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించినప్పుడే నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని సునీత ప్రభాకర్ రెడ్డి అన్నారు.

## కామారెడ్డిలో నయా కిసాన్ షాపింగ్ మాల్ ప్రారంభం




**లోకల్ గైడ్ అక్టోబర్2 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా కేంద్రంలో కిసాన్ షాపింగ్ మాల్ ను శుక్రవారం నిజాంబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన కామారెడ్డి వాసులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు గతంలో వేరువేరు చోట్లలో ఉన్న షాపింగ్మాల్ ను ఒకచోటకు చేర్చినట్లు నిర్వాహకులు తెలిపారు కాగా నయా కిసాన్ షాపింగ్ మాల్ పేరిట ప్రారంభించిన షాపింగ్ మాల్ కు ఎక్కువ సంఖ్యలో కొనుగోలు కోసం తరలివచ్చారు ప్రత్యేకంగా ప్రత్యేకంగా మహిళలు పురుషులు చిన్నపిల్లల బట్టలకు ఆఫర్లు ఉంచడంతో ఆసక్తిగా తరలివచ్చారు కిసాన్ షాపింగ్ మాల్ ఓపెనింగ్ రోజు కొనుగోలుదారులతో నయా కిసాన్ షాపింగ్ మాల్ కిక్కిరిసిపోయింది కాదా ఈ నూతన షాపింగ్ మాల్ ను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి శ్రీనివాస్ బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన రాజులు బిజెపి రాష్ట్ర నాయకులు బాణాల లక్ష్మారెడ్డి స్థానిక కౌన్సిలర్లు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు





**పెద్దపల్లి జిల్లా అక్టోబర్02 (లోకల్ గైడ్ ) :** సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని గాంధీనగర్ లో గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన తదుపరి గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ , వైస్ చైర్మన్ అంతటి పుష్పలత,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినపల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్లు శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఊట్లవరప్రసాద్, చింతల రాజు, అమీర్ శెట్టి రాకేష్, కుమార్, అమ్మిడి శెట్టి తిరుపతి, పల్ల మురళి, తరికొండ ప్రభాకర్, ధన నాయక్ దామోదర్ రావు, మింగని శీను, రఫిక్, కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేట జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

జిల్లా అధ్యక్షులు గవి నోళ్ల శ్రీనివాస్



**నారాయణపేట అక్టోబర్ 2:** నారాయణపేట్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నారాయణపేట్ జిల్లా దామర్‌గిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామంలో శుక్రవారం వర్షాలు లేక ఎండిపోయిన పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యల ను అడిగి తెలుసుకు న్నారు. మాట్లాడుతు వర్షాలు లేకపోవడంతో బోర్లు, చెరువులు, కుంటలు ఎండిపోయి పంటలు పూర్తిగా ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల సాగు కోసం రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారని, ఇప్పుడు పంటలు నష్టపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. నారా యణపేట్ జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించ డంతో పాటు దామర్‌గిద్ద మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతు లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో కరువు పరిస్థితులపై వెంటనే సమగ్ర సర్వే నిర్వహించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకునష్టపరిహారం అందించాలని కోరారు. రైతుల పంట రుణాలను రీసెడ్యూల్ చేసి, కొత్త పంట రుణాలు మంజూరు చేయా లని డిమాండ్ చేశారు. ప్రత్యేక కరువు రైతు భరోసా కింద ఎకరానికి రూ.6,000 చొప్పున అదనపు సహా యం అందించాలని కోరారు.పశువులకు మేత కొరత ఏర్పడకుండా ప్రభు త్వం వెంటనే పశుగ్రాసాన్ని సరఫరా చేయడంతో పాటు తాగునీటి సౌకర్యం, పంట నష్టపరిహారం తదితర అన్ని రకాల కరువు సహా యక చర్యలను చేపట్టాలని కోరారు. ప్రభుత్వం వెంటనే గ్రామంలో పంట నష్టంపై సర్వే నిర్వహించి, బాపన్ పల్లి గ్రామాన్ని, దామర్‌గిద్ద మండలాన్ని కరువు ప్రభా విత ప్రాంతంగా ప్రకటించ డంతో పాటు నారాయ ణపేట్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గవి నోళ్ల జనార్దన్, దొబ్బలి రాములు, దొబ్బలి అంజి, కావలి అంజి, దూల్లకడి చెన్నప్ప, బసపోలా వెంకటేష్, ఉదయ్ కుమార్ తదితరులు, రైతులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించినందుకు జిల్లా ఎస్పీకి గణేష్ ఉత్సవ సమితి



**నారాయణపేట అక్టోబర్ 2:** నారాయణపేట జిల్లాలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జ న కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా నిర్వహించ డంపై జిల్లా గణేష్ ఉత్సవ కమిటీ, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ ను శుక్రవారం ఎస్పీ కార్యాల యంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ సమర్థవం తంగా చేపట్టిన బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జన మార్గాల్లో చేసిన ముందస్తు ఏర్పాట్లు, వివిధ ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది అందించి న సహకారాన్ని నాయకు లు అభినందించారు.జిల్లాలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తి కావడానికి పోలీస్ శాఖ తీసుకున్న చర్యలను ప్రశంసిస్తూ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కు శాలువా కప్పి సత్కరించి, మెమెంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ గణేష్ ఉత్స వాలు, నిమజ్జన కార్యక్రమా లు ప్రశాంతంగా నిర్వహించ డంలో గణేష్ ఉత్సవ కమి టీ, మండపాల నిర్వాహకు లు, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు, ప్రజాప్రతినిధులు, హిందూ--ముస్లిం శాంతి కమిటీ సభ్యులు, మత పెద్దలుజిల్లా ప్రజలు అందించిన సహకారం ఎంతో కీలకమని తెలిపారు.ఉత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను పాటిస్తూ, పోలీసులకు పూర్తి సహ కారం అందించిన మండ పాల నిర్వాహకులకు ఎస్పీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో వ్యవహా రించడం వల్లే పెద్ద ఎత్తున జరిగిన గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని పేర్కొన్నారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ అవసరమని, ఇదే విధమైన సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగించాలని ఎస్పీ కోరారు.జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవం, సహనం, సోదర భావంతో పండుగలను జరుపుకోవడం అభినం దనీయమని అన్నారు. నారాయణపేట జిల్లా శాంతి, సామరస్యానికి ప్రతీకగా నిలవాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో డీఎస్పీ లు మహేష్, నల్లపు లింగయ్య, జిల్లా గణేష్ ఉత్సవ కమిటీ, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## మహాదేవపూర్‌లో తీవ్రమైన కోతుల బెడద.. భయాందోళనలో ప్రజలు!

చిన్నపిల్లలు, వృద్ధులపై దాడులు.. గాయపడుతున్న స్థానికులు

ఎన్నికల హామీలు విస్మరించిన నాయకులు.. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్



**భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గత కొంతకాలంగా కోతుల బెడద తీవ్ర రూపం దాల్చింది. వీధుల్లో, ఇళ్లపై కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలకు నిద్రలేకుండా చేస్తున్నాయి. ఇళ్లలోకి ప్రవేశించి ఆహార పదార్థాలు, వస్తువులను ఎత్తుకెళ్లడమే కాకుండా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కోతుల దాడుల వల్ల పలువురు తీవ్రంగా గాయపడటం, కాళ్లు విరగడం వంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. హామీలు మరిచిన నాయకులు ఎన్నికల సమయంలో "నెల రోజుల్లోనే వీధుల్లో కోతుల సమస్య లేకుండా చేస్తాం" అని నాయకులు పెద్ద ఎత్తున వాగ్దానాలు చేశారని, కానీ గెలిచిన తర్వాత ఆ హామీలను పూర్తిగా విస్మరించారని ప్రజాసంఘాలు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని హితవు పలికారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కోతులను సురక్షితంగా బోన్లలో బంధించి అటవీ ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని, మహాదేవపూర్ ప్రజలకు కోతుల బెడద నుంచి రక్షణ కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా ప్రత్యేక గ్రామసభ..

# పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం

పరిశుభ్ర గ్రామమే గాంధీజీకి నిజమైన నివాళి సర్పంచ్ హసినా బాను అక్బర్ ఖాన్






**భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి) :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ హసినా బాను అక్బర్ ఖాన్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ మరియు "స్వచ్ఛ భారత్ – స్వచ్ఛంద సేవ" కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అహర్నిశలు శ్రమిస్తున్న పారిశుధ్య/పరిశుభ్ర కార్మికులను అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హసినా బాను అక్బర్ ఖాన్ మాట్లాడుతూ.. గాంధీజీ కన్న కలల్లో పరిసరాల పరిశుభ్రత, గ్రామ స్వరాజ్యం అత్యంత ప్రధానమైనవని పేర్కొన్నారు. మన గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడమే గాంధీజీకి మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణకు ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తామని, గ్రామస్తులందరూ తడి చెత్త, పొడి చెత్తను వేరుచేసి అందిస్తూ పంచాయతీకి సహకరించాలని కోరారు. డివిజనల్ పంచాయతీ అధికారి (డి ఎల్ పి ఓ) మాట్లాడుతూ.. ప్రత్యేక గ్రామసభల ద్వారా గ్రామాభివృద్ధికి, పారిశుధ్యానికి సరైన ప్రణాళికలు రూపకల్పన చేయవచ్చని తెలిపారు. గ్రామాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించి, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పరిశుభ్రతా భాగస్వాములు కావాలని, పారిశుధ్య కార్మికుల శ్రమను గుర్తించి గౌరవించడం అభినందనీయమని పేర్కొన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతగా పారిశుధ్య కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం సంతోషకరమని, పరిశుభ్రమైన వాతావరణం ఉన్న చోట ఆరోగ్యంతో పాటు ప్రశాంతత నెలకొంటుందని తెలిపారు. యువత ఇటువంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ముందుండి పాల్గొనాలని పిలుపునిచ్చారు. సభ అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్తులు స్వచ్ఛందంగా శ్రమదానం చేసి గ్రామంలోని వీధులను శుభ్రపరిచారు. ఈ ప్రత్యేక గ్రామసభ మరియు సన్మాన కార్యక్రమంలో డిఎల్పీఓ, ఎస్ఐ, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు వార్డు మెంబర్లు పంచాయతీ సెక్రటరీ, గ్రామ సచివాలయ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 365 ఉపాధి హామీ పనులకు గాదెపాడు సిద్ధం..

# సర్పంచ్ రంజిత్ కుమార్

గాంధీ జయంతి వేడుకల అనంతరం ఉపాధి పనులపై గ్రామసభ




**కారేపల్లి , అక్టోబర్ 2 (లోకల్ గైడ్ న్యూస్):** గాదెపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వీబీజీ రాంజీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులపై గ్రామసభ నిర్వహించి ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 365 రకాల పనులను చేపట్టేందుకు అవకాశం కల్పించారని తెలిపారు. గ్రామ రైతులు, ప్రజలు ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, పంట కాలువలు, వ్యవసాయ భూముల చదును తదితర పనుల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఉపాధి హామీ జాబ్‌కార్డు లేని అర్హులైన గ్రామస్థులు కొత్తగా జాబ్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే నిబంధనల ప్రకారం మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పథకం ద్వారా గ్రామానికి అందుబాటులో ఉన్న పనులను సద్వినియోగం చేసుకుని ప్రజలు లబ్ధి పొందాలని సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కుమార్, ఏఎన్ఎం కల్పన, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ల ఆదేశాల మేరకు గాంధీ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్కు వద్ద పలువురు కాంగ్రెస్ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు,కార్పొరేటర్ తూముల నరేష్ లు మాట్లాడుతు సత్యం,అహింస,శాంతి మార్గాలతో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు మహాత్మా గాంధీ చేసిన త్యాగం,పోరాటం మనందరికీ స్ఫూర్తిదాయకం అని అన్నారు.గాంధీజీ దేశానికి చేసిన సేవలను,అహింసా మార్గంలో స్వాతంత్ర్య సాధన కోసం ఆయన చేసిన కృషిని చిరస్మరణీయం అని అన్నారు.గాంధీ చూపిన సత్యం,అహింస,శాంతి మార్గాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు పూదరి తిరుపతి,జిల్లా మైనారిటీ అధ్యక్షులు,కార్పొరేటర్ ఖలీద్,పలువురు కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు,యువజన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మహిళా రైతులకు ఉచిత వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.



**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి అక్టోబర్ 2 :** మహిళా రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తోందని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం వనపర్తి మండలంలోని మహిళా రైతులకు ఎఫ్ పీ ఓ ద్వారా 103 మందికి 206 క్వింటాళ్ల ఉచిత వేరుశనగ విత్తనాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మహిళా రైతులు వ్యవసా య రంగంలో మరింత అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. నాణ్యమైన విత్తనాలను ఉచితంగా అందించడం ద్వారా మహిళా రైతులపై పెట్టుబడి భారం తగ్గడంతో పాటు వ్యవసాయంలో మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం కలుగుతుంద న్నారు. మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల ఏర్పాటు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ బస్సుల నిర్వహణలో మహిళా సంఘాల భాగస్వామ్యం, వివిధ రంగాల్లో స్వయం ఉపాధి అవకాశాల కల్పన వంటి కార్యక్రమాలను చేపడుతోందన్నారు . అదేవిధంగా పాఠశాల యాజమాన్య కమిటీలకు మహిళా చైర్‌పర్సన్ లుగా అవకాశం కల్పించడం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయడం, విద్యార్థులకు పాఠశాల దుస్తుల కుట్టు పనిని మహిళా సంఘాలకు అప్పగించడం వంటి కార్యక్రమాలతో మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. మహిళలు కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా ఉపాధి, వ్యాపారం, వ్యవసాయం, స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంద న్నారు. మహిళా సంఘాలకు రుణాలు, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించడం ద్వారా వారు సొంతంగా ఆదాయం సమకూర్చుకునే స్థాయికి ఎదగడానికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవికిరణ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరా, ఏవో కురుమయ్య, మహిళా రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అవసరాలకు అనుగుణంగా పనుల నిర్వహణ

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులు గుర్తించి చేపట్టేలా చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.శుక్రవారం జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో స్వచ్ఛత హి సేవలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ సభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు,అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామ సభలలో గ్రామాభివృద్ధి,ఉపాధి హామీ పనుల ప్రణాళిక,గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చించి కార్యాచరణ రూపొందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.వీబీ జీ రామ్ జీ పథకానికి సంబంధించిన నూతన మార్గదర్శకాలు,ఉపాధి హామీ పనుల ప్రణాళిక,గ్రామ అవసరాలకు అనుగుణంగా పనుల ఎంపిక జరుగుతుందని తెలిపారు.గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రతి జాబ్‌కార్డు కలిగిన కుటుంబానికి ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడే పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని అధికారులకు సూచించారు.గతంలో ఉపాధి హామీ పథకంగా అమలైన కార్యక్రమం ప్రస్తుతం వీబీ జీ రామ్‌జీ పథకం కింద అమలవుతోందని తెలిపారు.గ్రామసభలో స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి పనుల నిర్వహణకు అవసరమైన తీర్మానం చేయాలని తెలిపారు.వర్షాభావ పరిస్థితులు,నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని వాటర్ హార్వెస్టింగ్,చెక్‌డ్యామ్‌లు,ఫీడర్ ఛానల్ల శుభ్రత,ఇంకుడు గుంతలు,బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు,రూఫ్‌టాప్ వాటర్ హార్వెస్టింగ్ వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ప్రతి ప్రభుత్వ భవనం వద్ద వర్షపు నీటిని సంరక్షించే నిర్మాణాలు ఏర్పాటు చేయాలని సూచించారు.గ్రామాలలోని ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి,ఇంటి నుంచి వెలువడే వాడుక నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.గ్రామాల పారిశుధ్యంతో పాటు భూగర్భ జలాల పెంపునకు దోహదపడుతుందని వివరించారు.జాబ్‌కార్డు కలిగిన కూలీలకు నిరంతరం ఉపాధి కల్పించడం ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఆదాయం లభించడంతో పాటు గ్రామ పంచాయతీలకు మెటీరియల్ కాంపోనెంట్ నిధులు సమకూరుతాయని,నిధులను గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు.గ్రామీణ ఉపాధి,నీటి సంరక్షణ,పారిశుద్ధ్యం,జీవనోపాధి మౌలిక వసతుల అభివృద్ధికి గ్రామసభల ద్వారా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు.అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లల శారీరక,మానసిక ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని,పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు.అనంతరం వేలాల గ్రామ సమీపంలోని గోదావరి నది తీరంలో పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు.గోదావరి పుష్కరాలు 2027ఏర్పాట్లకు సంబంధించి క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.సుమారు14.30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న గోదావరి పుష్కర ఘాట్,సుమారు 3ఎకరాల విస్తీర్ణంలో చేపట్టే అభివృద్ధి పనులు,సిసి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదించిన ప్రాంతాలను పరిశీలించారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు అవసరమైన మౌలిక వసతులు , రహదారులు, పారి శుద్ధ్యం, త్రాగునీరు తదితర సౌకర్యాల కల్పనకు సంబం ధించి అధికా రులకు అవసరమైన సూచనలు చేశారు.విబి జి రామ్ జి పథకంలో గుర్తించిన 375 రకాల పనులలో గ్రామానికి అవసరమైన పనులను గ్రామసభ ద్వారా గుర్తించి ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు.గ్రామంలో శాశ్వత సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ప్రస్తుత వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జల సంరక్షణ,నీటి నిల్వలు,నీటి వనరుల అభివృద్ధికి సంబంధించిన పనులను గుర్తించి చేపట్టాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్లు,ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.గ్రామంలోని గట్టు మల్లన్న స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామిని దర్శించుకున్నారు.పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని,ఇందుకుగాను అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టేకుమట్ల,వేలాల సర్పంచ్ లు బల్ల వెంకటేష్,దేగ స్వప్న,గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయంలో ప్రవేశాల దరఖాస్తు గడువు పొడిగింపు

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాగజ్ నగర్ లోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2027,28 విద్యా సంవత్సరానికి 9వ తరగతి,11వ తరగతులలో ప్రవేశాల కోసం నిర్వహించనున్న లేటరల్ ఎంట్రీ సెలెక్షన్ టెస్ట్ 2027కు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ గడువును ఈనెల 15వరకు పొడిగించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థులు ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని,9వ తరగతి ప్రవేశాలకు https://cbseitms.nic.in/2026/nvsix_9,11వ తరగతి ప్రవేశాలకు https://cbseitms.nic.in/2026/nvsxi_11 వెబ్ సైట్ల ద్వారా ఈ నెల15లోగా దరఖాస్తు చేసుకోవాలని,ఏప్రిల్ 10న ఉదయం11గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని,అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జర్నలిస్టులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డుల కోసం

## పోస్ట్ కార్డ్ ఉద్యమం ప్రారంభించిన.. టీయూడబ్ల్యూజే

–అక్టోబర్ 2 నుంచి 8 వరకు సీఎంకు పోస్ట్ కార్డుల ద్వారా నిరసన..శేరిలింగంపల్లి జర్నలిస్టులు





**శేరిలింగంపల్లి అక్టోబర్ 02 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** జర్నలిస్టుల ఆరోగ్య భద్రత విషయంలో ప్రభు త్వం అవలంబిస్తున్న ఉదాసీన వైఖరిపై ఒత్తిడి తెచ్చేందుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర కమిటీ దశలవారీ ఉద్యమానికి పిలు పునిచ్చింది. అందులో భాగంగా గాంధీ జయంతి అక్టోబర్ 2న అన్ని జిల్లా కేంద్రాలలో పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ప్రారంభించి, అక్టోబర్ 8 వరకు వారం రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డుల ద్వారా వినతి పంపనున్నారు. పోస్ట్ కార్డులో "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా క్యాష్ లెస్ హెల్త్ కార్డులు జారీ చేయాలి. ఈహెచ్ఎస్ కాకుండా ఈజెహెచ్ఎస్ స్కీమ్ ను పునరుద్ధరించి మెరుగైన సేవలు అందించాలి" అని పేర్కొంటూ పేరు, సంస్థ పేరు, జిల్లా పేరు రాసి, ముఖ్యమంత్రి కార్యాలయం, 6వ అంతస్తు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం, హైదరాబాద్ – 500022 చిరునామాకు పంపాలని టియుడబ్ల్యూజే సూచించింది. టియుడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శుక్రవారం నుండి శేరిలింగంపల్లి జర్నలిస్టులు కూడా ఈ నిరసనలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్ సగర్ శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ సగర్, ప్రధాన కార్యదర్శి జగన్ రెడ్డి, జి.రాజీ రెడ్డి, విఠల్ రెడ్డి, బి.కృష్ణ, కిషోర్, దేవేందర్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# తల్లి తో పాటు ముగ్గురు పిల్లలు అదృశ్యం



**మహేశ్వరం, ( లోకల్ గైడ్ ) :** శ్రీరామ్ కాలనీలో తల్లితో పాటు ముగ్గురు పిల్లలు అదృశ్య సంఘటన తీవ్ర కలకలం సృష్టించింది. వివరాల్లోకి వెళితే గురువారం రాత్రి 9:30 గంటలకు బాబులాల్ గుర్జన్ పహాడీ షరీఫ్ పోలీస్ లకు తన భార్య పిల్లలు కన్పించడం లేదని పిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసుల కథనం ప్రకారం శ్రీరామ్ కాలనీ, జల్‌పల్లి గ్రామం, బాలాపూర్ మండలం, కి చెందిన బాబులాల్ గుర్జన్ కు ముగ్గురు పిల్లలు ఉన్నారని, 01-10-2026 ఉదయం సుమారు 10:30 గంటలకు ఫిర్యాదు దారు తన పెద్ద కుమార్తెను పాఠశాల వద్ద తీసుకుని పోయి అక్కడ దింపి ఆ తర్వాత తన పనికి వెళ్ళాడు. రాత్రి సుమారు 9 గంటలకు ఇంటికి తిరిగి వచ్చినప్పుడు తన భార్య సుజాత (30 ఏళ్లు) మరియు వారి ముగ్గురు పిల్లలు అంటే 1) మనీషా(14 ఏళ్లు) 2) సంధ్య (10 ఏళ్లు) మరియు 3) రోహిత్ గుర్జన్ ( 8ఏళ్లు), ఇంట్లో లేకపోవడంతో ఫిర్యాదు దారు తన భార్య పిల్లలు కోసం సమీప బంధువులు, చుట్టు పక్కల ప్రాంతాలలో వెతికాడు. తనకు తెలిసిన వారిని, స్నేహితులను అడిగి తెలుసుకున్నాడు. కాని వారి ఆచూకీకి సంబంధించిన ఎటువంటి సమాచారం లభించలేదు. తన భార్య మొబైల్ నెంబర్ (8619224112, 9491515076) కు కాల్ చేయాగ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసినట్టు తెలిసింది. అదృశ్య మైన మహిళ యొక్క భౌతిక వివరాలు; ముఖం గుండ్రంగా ఉంటుంది, రంగు తెల్లగా (ఫెయిర్) ఉంటుంది. ఎత్తు 5 అడుగులు,తెలిసిన భాషలు: మరాఠీ, హిందీ, మార్వాడీ మరియు కన్నడ మాత్రమే. కావున తగిన చర్యలు తీసుకోవాలని కోరిన ఫిర్యాదు దారు. ఫిర్యాదు దారు ఫోన్ నంబర్ (7989605407)వారి వివరాలు తేలినవారు వెంటనే పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందచేయాలని పోలీసులు సూచించారు.

## ఆర్‌టిఐ కమిటీల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** సమాచార హక్కు చట్టం 2005ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం,సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించి జిల్లా స్థాయిలో సమన్వయం,పర్యవేక్షణ,అమలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కమిటీలో ఇద్దరు ఆర్‌టిఐ కార్యకర్తలను నామినేషన్ రోటేషన్ పద్ధతిలో సభ్యులుగా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.జిల్లాకు చెందిన ఆసక్తి,అర్హత కలిగిన ఆర్‌టిఐ కార్యకర్తలు జిల్లా స్థాయి సమన్వయ కమిటీలో సభ్యులుగా సేవలందించేందుకు తమ దరఖాస్తులను ప్రజా సమాచార అధికారి,జిల్లా రెవెన్యూ అధికారి,జిల్లా కలెక్టర్ కార్యాలయం,మంచిర్యాలలో ఈనెల 6లోగా వ్యక్తిగతంగా సమర్పించాలని తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాలు,సూచనలకు అనుగుణంగా ఇద్దరు ఆర్‌టిఐ కార్యకర్తలను కమిటీ సభ్యులుగా నామినేట్ చేయడం జరుగుతుందని,జిల్లాలోని ఆర్‌టిఐ కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.


Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\